సమావేశము - VIII
వాల్యూము - V
నెం. 6

వెల : రూ. 29-00
3 నవంబర్, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీకం - 12)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | సభా కార్యక్రమము :<br>వాయిదా తీర్మానం అనుమతి గురించి | ... | 19 |
| 3. | అర్జీల సమర్పణ | ... | 19 |
| 4. | ప్రకటన :<br>ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి | ... | 21 |
| 5. | లఘు చర్చ :<br>కె.సి.ఆర్.కిట్ల గురించి | ... | 21 |

# తెలంగాణ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ |
| | | శ్రీ పి. బాబు మోహన్ |
| | | శ్రీమతి కొండ సురేఖ |
| | | డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - ఆరవ రోజు)

## శుక్రవారం, నవంబర్ 03, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:-Now, Question hour. Question No.2969 is postponed.

### తండాలు మరియు ఆదివాసి గూడెములను గ్రామ పంచాయతీలుగా మార్పు

ప్రశ్న నెం. 52 (3026)

సర్వశ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక), రాథోడ్ బాపురావు (బోథ్), రవీంద్రకుమార్ రమావత్ (దేవరకద్ర):- గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 500 మంది కంటే అధిక జనాభా కలిగివున్నట్టి తాండాలు, గిరిజన ఆదివాసి గూడెంలను గ్రామ పంచాయతీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇప్పటి వరకు గుర్తించిన అట్టి తాండాల సంఖ్య ఎంత;

ఇ) సదరు ప్రక్రియను పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలు ఏమిటి;

ఈ) ఎప్పటిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడమవుతుంది?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణా రావు)**:- అ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

ఆ) 1757.

ఇ) గ్రామ పంచాయతీల కాల పరిమితి ఇంకా పూర్తి కాలేదు. ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

ఈ) ఈ విషయం పరిశీలనలో ఉంది.

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు**:- అధ్యక్షా, తాండాలు, ఆదివాసి గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయాలనే దానిలో భాగంగా, గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసే దిశగా 500 మంది జనాభా ఉన్నటువంటి ప్రతి లంబాడి తాండాను, ఆదివాసి తాండాలను, గోండు గూడేలను, చెంచు గ్రామాలకు పంచాయతీలుగా హోదా కల్పిస్తూ, గత మాసం 23వ తేదీన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం అనేది చాలా సంతోషం. ఈ విధంగా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారికి గిరిజనుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండు కిలో మీటర్ల పరిధి వరకు 500 మంది జనాభా ఉంటే గ్రామ పంచాయతీగా చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల్లో గాని, గిరిజన గ్రామాల్లో గాని భౌగోళికంగా చూసినప్పుడు రెండు కిలో మీటర్లు దాటి మూడు నుండి ఎనిమిది కిలో మీటర్లు ఉన్నటువంటి గ్రామాలు కూడా ఉన్నాయి. రెండు కిలో మీటర్ల కంటే ఎక్కువ ఉండి 500 మంది జనాభా లేని ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో 500 మంది జనాభా కాకుండా ఇంకా ఎక్కువ మంది జనాభా ఉండే అవకాశం ఉంది. కాబట్టి, ఏ విధమైన ప్రామాణికతతో గ్రామ పంచాయతీలుగా చేయబోతున్నారు? ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు లేనటువంటి గూడేలు, గ్రామాల విషయంలో కూడా తప్పనిసరిగా సరళింపు ఇచ్చి వాటిని కూడా పంచాయతీలుగా చేయబోతున్నారు. కాబట్టి, వాటి విషయంలో ఏ రకమైన ఆలోచన చేయబోతున్నారో చెప్పాలని అడుగుతున్నాను. అదే విధంగా కొత్త పంచాయతీల ఏర్పాటు విషయంలో ప్రజలకు ఒక కొత్త ఆలోచన వస్తోంది. 500 మంది కలిగిన దానిని పంచాయతీగా ఏర్పాటు చేయడం వలన, అది చిన్న పంచాయతీ అవుతున్నందున, వీటికి నిధులు ఎక్కడి నుండి వస్తాయి, అభివృద్ధి ఏ విధంగా జరపబోతున్నారు, ఏ రకమైన ఆలోచనలు చేస్తున్నారనే విషయం చెప్పాల్సి ఉంది. మంచి మనసు ఉన్న ముఖ్యమంత్రి గారు, తెలంగాణ

రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకే పోవాలనే ఆలోచనలో భాగంగా కొత్త జిల్లాలు, కొత్త డివిజన్‌లు, మండలాలు ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వ పాలన ప్రజల వద్దకు వెళ్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు, గ్రామ పంచాయతీలు ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా ప్రజల వద్దకు వెళ్లాలి, ప్రభుత్వ లక్ష్యాలు ప్రజల ముందుకు తీసుకు వెళ్లాలి అనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకోవడం అనేది చాలా సంతోషకరమైన విషయం. ఈ రాష్ట్రంలో 8,685 మంది సర్పంచ్‌లు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను కొన్ని పంచాయతీల్లోని సర్పంచ్‌లు బాగా అమలు చేస్తున్నారు కొన్ని, కొన్ని పంచాయతీల్లోని సర్పంచ్‌లు తెలిసీ తెలియక చేయడం వలన అక్కడి గ్రామాలు వెనుకబడి ఉన్నాయనే మాట గుర్తు చేస్తున్నాను. కాబట్టి, పంచాయతీ రాజ్ చట్టం మీద అవగాహన ఉన్నటువంటి వారిని సర్పంచ్‌లుగా నియమిస్తే గ్రామాల్లోని పనులు మెరుగు పడే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్పంచ్ గానీ, కార్యదర్శి గానీ , ఇ.ఓ.ఆర్.డి. గానీ, డి.ఎల్.పి.ఓ. గానీ, డి.ఎల్.ఓ. గాని వీరందరూ ఏమి చేస్తున్నారు? 14వ ఆర్థిక సంఘం నిధులు మురిగిపోతున్నాయి. కాబట్టి, వీటన్నింటి విషయంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ రాథోడ్ బాపురావు:–** అధ్యక్షా, 500 మంది జనాభా కలిగిన గిరిజన తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయాలనే నిర్ణయం తీసుకున్నందుకు మా ఆదివాసీల తరఫున ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలుపుతున్నాను. తండాలు గ్రామ పంచాయతీలుగా మారడం వలన గ్రామాలు అభివృద్ధి చెందడంతోబాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు, తండాల్లోని సమస్యల పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. వార్డు మెంబర్లు అందుబాటులో ఉండి ప్రజలకు మేలు కలిగించే అవకాశాలు ఉంటాయి కాబట్టి, 500 మంది జనం కలిగిన తండాలను, గిరిజన ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలుగా చేస్తున్న మాట వాస్తవమేనా? ఇప్పటి వరకు ఉన్న తండాలు ఎన్ని, ప్రక్రియను పూర్తి చేయడంలో కలిగిన జాప్యాలకు గల కారణాలేమనే, విషయాలు చెప్పాల్సిందిగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ రవీంద్ర కుమార్ రమావత్:–** అధ్యక్షా, తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నందుకు ప్రభుత్వానికి తమరి ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇందులో రెండు, మూడు విషయాలు ఉన్నాయి. 500 మంది జనాభా కలిగిన ప్రతి గిరిజన తండాను, గూడెన్ని గ్రామ పంచాయతీగా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ, కొన్ని తండాలు గ్రామ పంచాయతీకి దూరంగా ఉంటాయి. 3 నుండి 4 వందల మంది జనాభా కలిగిన తండా గాని, గూడెం గాని ఉన్న పరిస్థితుల్లో ఆ ప్రక్కనే ఉన్న తండాను గాని, గూడేన్ని గాని కలుపుకుని దానిని గ్రామ పంచాయతీగా గుర్తిస్తారా లేదా? రెండవది జిల్లా కలెక్టర్లు ప్రతిపాదన తయారు చేసిన సందర్భంలో గ్రామ పంచాయతీ హెడ్‌క్వార్టర్ నుండి రెండు కిలో మీటర్లు అంటున్నారు. అంటే 500 మంది జనాభా కలిగిన దానిని గ్రామ పంచాయతీ అంటున్నారు. కాబట్టి, రెండు కిలో మీటర్ల దూరం చూస్తారా లేక 500 మంది జనాభాను చూస్తారా అనే విషయాన్ని క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. మూడవది రెండు నుండి మూడు తండాలను కలిపి గ్రామ పంచాయతీ చేసినప్పుడు హెడ్ క్వార్టర్‌గా గ్రామ పంచాయతీ ఎక్కువ మంది జనాభా కలిగిన తండాను గ్రామ పంచాయతీగా చేస్తారా, లేక సెంటర్ పాయింట్ ఉన్న వాటిని చూసి చేస్తారా అనే విషయాన్ని కూడా క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది.

**10.10 ఉ.** హెడ్‌క్వార్టర్ నుంచి రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో వున్న పల్లెల్లో, జనాభా 500కంటే తక్కువగా వుంటే, అనగా జనాభా 300 నుంచి 400మంది నివసిస్తున్న హామ్లెట్లను, ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తారా, లేదా? వాటితోపాటు పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి, గిరిజన ప్రాంతాల్లో ఎన్నికలు పెట్టి ఒక నాయకుణ్ణి ఎన్నుకున్న తరువాత నిధులు లేకుంటే బాగుండదు, కనుక గౌరవ మంత్రి గారు ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. ఎంత చిన్న గ్రామపంచాయతీకైనా ప్రతి సంవత్సరం కనీసం రూ.10లక్షలు నిధులు ఇచ్చి ఆర్థిక పరిపుష్టిని కల్పిస్తే బాగుంటుంది తప్ప, నామమాత్రానికి గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకపోతే బాగుండదని తెలియజేస్తున్నాను. పరిపాలన అధికారం వున్నంత మాత్రాన అభివృద్ధి జరగదు, కనుక ఆ విషయాలను ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుది. కొన్ని గూడేలు, తండాలు వాగులు కలిగి వంతెనలు లేనందున ఆ గ్రామాలకు పోలేని పరిస్థితులు వున్నాయి, కనుక వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని, అక్కడ వున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కోరుకుంటే గ్రామ పంచాయతీలను కొంత లిబరల్‌గా ఏర్పాటు చేసుకుని, వాటికి నిధులను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, తండాలను మరియు ఏజెన్సీ ఏరియాల్లో వున్న గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయడం సంతోషకరమైన విషయం. వీటిపై చాలా రోజులుగా గిరిజన సంఘాలు, గిరిజన ప్రజలు పోరాటాలు చేస్తున్నాయి. కాని ఒక విషయంలో భయమేస్తున్నది, ఎందుకంటే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలైంది. కానీ, ఇప్పటికే వున్న గ్రామ పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వం నుంచి ఏ రకమైన సహాయం

అందడం లేదు. 14th ఫైనాన్స్ కమీషన్ ద్వారా కానీ, జాతీయ ఉపాధి హామీ పథకాల ద్వారా వచ్చేటటువంటి సి.సి రోడ్లు కానీ, ఈ రెండు దారుల్లో మాత్రమే నిధులు గ్రామ పంచాయతీలకు వస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు ప్రజలు చాలా నిరాశ, నిస్పృహలతో వున్నారు. ఏజెన్సీల్లోని తండాలను గ్రామ పంచాయతీలుగా చేసినప్పుడు, ప్రత్యేకంగా వారి వారి గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలకు ఏ రకంగా నిధులు ఇస్తారనే విషయాలపై సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేయకపోతే మిగిలిన గ్రామ పంచాయతీలలాగే, వీటిని చేశామనే పేరు చెప్పుకుని, ఎన్నికలు నిర్వహిస్తే తండాలు నిర్లక్ష్యానికి గురవుతాయనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రభుత్వం సమాధానంలో 1,557 తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తున్నామన్నారు, జిల్లాల వారిగా వాటి లిస్ట్‌ను సభ్యులకు ఇచ్చినట్లైతే, వాటిని చూడడానికి అవకాశం వుంటుందని, అదేవిధంగా ప్రభుత్వం గుర్తించిన తండాల లిస్ట్‌ను సభకు సమర్పించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వున్న తండాలు, గూడేలకు ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయకుంటే, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తే లాభం వుండదు, వాటి బాగోగులు చూడడం కోసం, వాటికి ఆర్థిక సహకారం అందించడం కోసం తండాలకు, గూడేలకు ప్రత్యేక ఫైనాన్స్ ఇచ్చే విధంగా, ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి):–** అధ్యక్షా, తండాలను, గూడేలను గ్రామ పంచాయతీలుగా మారుస్తున్న అంశాన్ని స్వాగతిస్తూ, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రెవెన్యూ గ్రామాల పరిధిలో వున్న వాటినే తీసుకుంటారా, లేక రెవెన్యూ గ్రామాలు కాని వాటిని కూడా తీసుకుంటారా? రెండు గ్రామ పంచాయతీలు, రెండు తండాలు కలిపి వున్న వాటిని ఒక గ్రామ పంచాయతీ క్రింద తీసుకుంటారా? కొన్ని తండాలు కలిసి ఒక మండలం, లేక రెండు మండలాలుగా ఏర్పడి గ్రామపంచాయతీలుగా వున్న వాటిని, ఆ మండలం నుంచి ఈ మండలాన్ని కలిపే అవకాశం వుందా? గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసే గ్రామాల్లో జనాభా 500మంది వుండాలనే నిబంధన పెట్టారు, కానీ కొన్ని గ్రామాల్లో జనాభా 450 మంది వుండి, మూడు నుంచి నాలుగు కిలోమీటర్లు దూరం వున్న వాటిని తీసుకుంటారా? వీటితోపాటు గిరిజనులు మాత్రమే కాకుండా ఇతర కులాల వారు నివసిస్తున్న వాటిని కలిపి గ్రామ పంచాయతీలుగా చేస్తారా? అదేవిధంగా ఈ తండాలకు ఏ విధంగా అధికారాలను ఇస్తారనే విషయాలను తెలియజేయాలని, మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి క్రిష్ణారావు:–** అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల సందర్భంగా, ప్రణాళికలో తెలిపిన విధంగా ఈనాడు పరిపాలనా సౌలభ్యం కోసం పూర్తి పారదర్శకత వుండడం కోసం, కొత్త జిల్లాలను, కొత్త మండలాలను ఏవిధంగా ఏర్పాటు చేశారో, అదేవిధంగా గ్రామాల్లో వున్న ఇబ్బందులను తొలగించడం కోసం గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయబోతున్నాము. అదేవిధంగా పెద్ద గ్రామపంచాయతీల్లో, జనాభా ఎక్కువ వుండి, ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల పరిధిలో వున్నాయి. ప్రజలకు గ్రామీణ పరిపాలనా అంశాలకు సంబంధించి ఇబ్బందులు పడుతున్న వాటిని పోగొట్టాలన్న ఉద్దేశంతో, ప్రజల సౌకర్యం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు కొత్త గ్రామపంచాయతీలను తీసుకువచ్చే ఆలోచనలో భాగంగా జిల్లాల నుంచి కలెక్టర్ల సహకారంతో సమాచారం తెప్పిస్తున్నాము. ఇంకా ఫైనల్ విధివిధానాలు అంటే, ఏ విధంగా గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది, ఎంత దూరాన్ని తీసుకోవాలి, ఎంత జనాభాను తీసుకోవాలనే విషయాలపై సమగ్రంగా పరిశీలన చేస్తాము. ఇంకా ఫైనల్ నిర్ణయం తీసుకోలేదు. జనాభా 500మంది వున్న తండాలు, వాటితోపాటు అదనంగా మూడు, నాలుగు చిన్న చిన్న తండాలు అంటే, జనాభా 100మంది వున్న వాటిని కలిపి తీసుకోవచ్చునే, వివిధ రకాల ఆప్షన్స్ వున్నాయి. తండాలు, గిరిజన ఆదివాసులకు వున్న ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని కొత్తగా వీటిని ఏర్పాటు చేస్తున్నాము. సభ్యులు మాట్లాడుతూ ఎందుకు ఇప్పటి వరకు వీటిని ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామ పంచాయతీల కాలపరిమితి ఆగస్టు 1, 2018 వరకు వుంది, కనుక వచ్చేటటువంటి గ్రామ పంచాయతీ ఎన్నికలు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడిన తరువాత నిర్వహిస్తాము. తండాలు, గూడేలతోపాటు ఇతర గ్రామాల్లో జనాభా 500మంది కంటే ఎక్కువ జనాభా అంటే 800 నుంచి 900మంది వుండి, రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో వున్న వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని, సంఖ్యతో నిమిత్తం లేకుండా ఎన్ని ఎక్కువ వీలైతే అన్నిటిని ప్రజల సౌకర్యాల కోసం ఓపెన్ మైండ్‌తో ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్రంలో 8,684 గ్రామ పంచాయతీల్లో మొత్తం హాబిటేషన్స్ 23,917 (నివాస గ్రామాలు), ఇందులో ఎస్.టి నివాస గ్రామాలు 5,040 వున్నాయి. గిరిజనుల యొక్క సంస్కృతులను కాపాడే విధంగా, వారికున్న ఇబ్బందుల్ని, బాధల్ని తొలగించేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాము. గతంలో వున్న జీ.ఓ.542 ప్రకారం, వెయ్యి మంది జనాభా వుండి, సొంత నిధులు, ఆ గ్రామ పంచాయతీల ట్యాక్స్‌లు, నాన్ ట్యాక్స్‌లు కలిపి రూ.1500 వున్న వాటిని గ్రామ పంచాయతీలను చేసే విధంగా వుంది. కనుక దూరంతో సంబంధం లేకుండా, ఆ జనాభాను మరియు వారికున్న ఇబ్బందుల్ని పరిగణనలోకి తీసుకుని చేస్తున్నాము. కలెక్టర్ల నుంచి సమాచారం మాత్రమే తెప్పించడం జరిగింది. ఫైనల్‌గా నివేదిక ఇంకా రూపొందించలేదు.

గౌరవ సభ్యులు సూచించిన అంశాలన్నిటినీ ఫైనల్ చేసే సందర్భంలో పరిగణనలోకి తీసుకుంటాము. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా, వారి సమస్యల్ని పరిష్కరించే ఆలోచన చేస్తున్నాము. గౌరవ సభ్యులు వెంకటేశ్వర్లు గారు, బాపూరావు గారు, రవీంద్ర కుమార్ గారు, కిషన్‌రెడ్డి గారు, దయాకర్‌రావు గారు కొత్త వాటిని ఏర్పాటు చేస్తే లాభమేమిటని అడిగారు. రాబోయే బడ్జెట్‌లో గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారు తెలిపారు. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇప్పటి వరకు వున్న గ్రామపంచాయతీలకు నిధులు రావడం లేదన్నారు, ఆ మాట వాస్తవం కాదు. గతంలో వచ్చిన నిధులకంటే, ఇప్పుడు అదనంగా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. ఈ నిధులతోపాటు గ్రామాల్లో గల మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య వంటి ప్రధానమైన సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని తెలియజేస్తున్నాను.

10.20 ఉ. రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో గ్రామం ఉండి, అక్కడ జనాభా తక్కువ ఉంటే ఆ గ్రామాన్ని గ్రామ పంచాయితి క్రిందకు తీసుకోరా అని సభ్యులు రవీంద్ర కుమార్ గారు అడిగారు. అలాగే హెడ్ క్వాటర్ల గురించి కూడా అడిగారు. హెడ్ క్వాటర్లను పాపులేషన్ ప్రకారం తీసుకుంటే కొన్ని గ్రామాలు దగ్గరగా ఉండి, ఏదో ఒక గ్రామం చివర్లో ఉంటే ఇబ్బందౌతుంది. కాబట్టి వాటన్నింటి గురించి ఆలోచిస్తున్నాము. సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకొని ఏలాంటి ఇబ్బంది జరగకుండా వీలైనన్నీ ఎక్కువ గ్రామ పంచాయితీలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారు కొత్త చట్టం తీసుకొని రాబోతున్నారు. కొన్ని అవకతవకలు ఏ గ్రామాల్లో అయితే జరుగుతున్నాయో, ప్రభుత్వం యొక్క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగడం లేదో, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని నిధులు, విధులు, అలాగే పారదర్శకత ఉండే విధంగా సమగ్రంగా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చి కొత్త గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

## ఎస్.సి. మరియు ఎస్.టి. కమీషన్లు

ప్రశ్న నెం.53 ( 3030)

సర్వశ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి), అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్):– గౌరవనీయులైన ఇందన, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి కమీషన్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు ?

**ఇందన, షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి.జగదీష్ రెడ్డి):–** అ) అవునండీ.

ఆ) ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల కోసం వేరు వేరుగా రెండు కమీషన్లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుని భారత రాజ్యాంగంలోని 338(9) వ పరిచ్ఛేదం ప్రకారం సలహాలు / రిమార్కుల కోసం భారత ప్రభుత్వానికి ఈ విషయాన్ని పంపడమయింది. భారత ప్రభుత్వం నుండి సలహాలు/రిమార్కులు అందిన తరువాత ఈ విషయంలో తదుపరి చర్యను తీసుకోవడమవుతుంది.

**శ్రీ సండ్ర వెంకటవీరయ్య:–** అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్.సి జనాభా 15శాతం, ఎస్.టి జనాభా సుమారు 10శాతం ఉన్నది. మొత్తం 25శాతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి బాధితులకు ఎక్కడైన అన్యాయం జరిగితే కమీషన్‌కు చెప్పుకునే అవకాశం లేక చాలా ఇబ్బందిపడుతున్నారు. ఎస్.సి, ఎస్.టి కమీషన్ ఏర్పాటు చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎస్.సి, ఎస్.టి బాధితులకు అన్యాయం జరిగినప్పుడు ఒక భరోసా కల్పించడం కోసం, అధికారులు వద్ద ఎమైనా తప్పు జరిగినా వాళ్లు నేరుగా చెప్పుకునే అవకాశం కమీషన్ ద్వారా ఉంటుంది. గౌరవ మంత్రిగారు ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. అది ఎన్ని రోజుల లోపు వస్తుంది? ఎప్పటిలోగా మనం ఈ కమీషన్‌ను వేయడానికి వీలవుతుందో చెప్పాలి. ఎస్.సి. /ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కమీషన్ ఉన్నట్లయితే 6నెలలకు ఒకసారి వీటన్నింటి గురించి చర్చించి తగు సూచనలు ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం ఉండేది. కలెక్టర్లు / ఆర్.డి.ఓలు మండల లెవల్‌లో మూడు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశాలు జరిపి ఆ నివేదికను రాష్ట్రస్థాయికి పంపాలన్న ఒక నిబంధన ఉన్నది. కానీ, చాలా చోట్ల దీన్ని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఎప్పుడైనా ఒక సమీక్ష చేసి, ఏ జిల్లాల్లోనైనా సమావేశాలు ఏర్పాటు చేశారా అని అంటే, హడావిడిగా వాళ్లకు తోచినప్పుడు మీటింగ్స్ పెట్టి, ఆ యొక్క మినిట్స్‌ను కూడా పంపకుండా జిల్లా స్థాయిలో ఎస్.సి., ఎస్.టి సమస్యలను చర్చించడం కోసం వీలు లేని పరిస్థితి ఉన్నది. మండల స్థాయిలో, రెవెన్యూ డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో తప్పని సరిగా ఈ సమీక్ష సమావేశాలు జరిగే విధంగా అందులో కమిటీలను కూడా అధికారికంగా ఏర్పాటు చేసే విధంగా చూడాలి. కమీషన్ ఏర్పాటు చేసినట్లయితే ఆ జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను వర్తింపజేయవచ్చును. ఎస్.సి., ఎస్.టిలకు ఎంత శాతం కేటాయించాలనీ మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్నప్పటికి అవి డీవియేట్ అవుతున్నాయి. అవి చర్చకు కూడా రావడం లేదు. ఎస్.సి, ఎస్.టిలకు మనోధైర్యాన్ని కల్పించాలి. ఎస్.సి, ఎస్.టి. అట్రాసిటీ కేసులను కూడా రాజకీయ పనుల కోసం

కాకుండా నిజంగా ఎవరైతే బాధితులు ఉన్నారో వాళ్లకు న్యాయం జరిగే విధంగా చూడాలి. ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి 25శాతం పైన ఉన్న ఎస్.సి, ఎస్.టి సమస్యలను చర్చించడం కోసం వెంటనే ఎస్.సి. కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ః–** అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి. కమీషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని గౌరవ మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. అందుకు నిర్దిష్టమైన సమయం తెలియజేయాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. టి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నర సంవత్సరాలు అయిపోయింది. ఇంత వరకు కమీషన్‌ను ఏర్పాటు చేయలేదు. రాష్ట్ర జనాభాలో దాదాపు కోటి మంది ఎస్.సి, ఎస్.టిలు ఉంటారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏ విషయంలోనైనా న్యాయం జరగకపోతే, ఎస్.సి., ఎస్.టి కమీషన్ తలుపు తట్టే అవకాశం ఉంటుంది. అటువంటి అత్యున్నతమైన వేదిక లేకపోవడం వల్ల చాలా ఇబ్బందవుతున్న మాట వాస్తవం. ఇప్పటికి మూడున్నర సంవత్సరాల కాలం అయిపోయింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం ఎస్.సి, ఎస్.టి. వారి తరపున చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నాను. సుమారు 25 సంవత్సరాల నుంచి ఆ వర్గాలకు కమీషన్ దిక్కుగా ఉంటుందని నమ్మకం ఉండేది. ఈ కమీషన్‌ను ఏర్పాటు చేస్తే వివిధ సంస్థల్లో, వివిధ వ్యవస్థల్లో, వివిధ డిపార్ట్‌మెంట్లలో ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధి గురించి, ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమం గురించి జరగుతున్న పరిణామాలు ఫీడ్ బ్యాక్ కూడా అవుతుంది. అన్ని డిపార్ట్‌మెంట్లలో అధికారుల యొక్క నిబద్ధత పెరుగుతుంది. ఈ వర్గాలకు అన్యాయం జరిగితే, తప్పకుండా వీరు ఎస్.సి, ఎస్.టి కమీషన్‌కు పోతారేమో, ఆ కమీషన్ వల్ల మాకు చివాట్లు వస్తాయేమో, లేకపోతే నోటీసులు వస్తాయేమో వంటి నిబద్ధత కూడా అధికారుల్లో పెరిగి క్వాలిటీ అడ్మినిస్ట్రేషన్ నెలకొల్పవచ్చును. ఇప్పటికే కాలం చాలా అయిపోయింది. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ కొరకు మనమందరం ప్రయత్నం చేస్తున్నాము. కమీషన్ ఇంప్లిమెంటేషన్ కొరకు వేల కోట్ల రూపాయలు పెచ్చిస్తాము. కానీ, ఆ వేల కోట్ల రూపాయలు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో ఆయా వర్గాలకు చేరుతున్నాయా, లేదా లేకపోతే ఏమైనా లోపాలున్నాయా, లోపాలు ఏమైనా ఉంటే వాళ్లు ఎస్.సి, ఎస్.టి. కమీషన్ ద్వారా నివేదిస్తారు. నివేదికను బట్టి మనం కూడా సరి చేసుకొని ప్రభుత్వానికి ఉపకరించే సాధనంగా, ప్లాట్‌ఫాంగా వేదికగా ఉపయోగపడుతుంది. కనుక ఇప్పటికే ఆలస్యం చేసినందుకు ప్రభుత్వం మీద అనేక రకాల దళిత పక్షపాత నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల ఏదైతే వ్యతిరేకత వస్తుందో దీని వల్ల ఇంకా వ్యతిరేకత పెరగకుండా వీలైనంత త్వరగా కమీషన్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇది చట్ట నిబద్ధతకు నిదర్శనం.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః–** అధ్యక్షా, ఎస్.సి.,ఎస్.టి. కమీషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. గ్రామాల్లో అస్పృశ్యత, అంటరానితనం ఉన్నది. స్వతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయినా అనేక చోట్ల వీరికి చాలా ఇబ్బందులు జరుగుతున్నాయి. వాళ్ల కష్టాలను, ఇబ్బందులను చెప్పుకోవడానికి ఒక కమీషన్ ఉండాలి. ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు అయింది. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఎక్కడ కూడా వాళ్ల సమస్యలను చెప్పుకోవడానికి వేదిక లేదు. గతంలో జస్టిస్ పున్నయ్యగారి కమీషన్ ఉన్నప్పుడు గ్రామాల్లో ఏదైనా సమస్య వస్తే 15రోజులకు, నెల రోజులకు ఆర్.డి.ఓ, ఎమ్.ఆర్.ఓ., ఎమ్.డి.ఓ., పోలీసులు వీళ్లందరూ వెళ్లి ఆ సమస్యలను అప్పటికప్పుడు సార్టౌట్ చేసి పరిష్కారం చేసేవారు.

10.30 ఉ.

ఇప్పుడు అది లేదు. మన మొత్తం జనాభాలో సుమారు 10 శాతం గిరిజనులు ఉన్నారు. గిరిజనులకు వర్తించే రిజర్వేషన్‌లు, ఉద్యోగ నియామకాలు వంటివి అమలుచేయడం లేదు. స్పెషల్ టిఎస్‌పి లేదు. అట్లాగే గిరిజనుల తరువాత ఎస్.సిలు కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వీరి అభ్యున్నతి, సంక్షేమం పర్యవేక్షణ గురించి వెంటనే ఎస్.సి, ఎస్.టి కమిషన్ ఏర్పాటు చేయాలి. జనవరి మాసంలో బడ్జెట్ సమావేశాల ముందు ఎస్.సి, ఎస్.టిలకు చెందిన ఎమ్మెల్యేల అభిప్రాయాలు ఈ ప్రభుత్వం తీసుకున్నప్పటికీ ఎస్.సి, ఎస్.టిలకు ఎన్ని నిధులు కేటాయించారు, ఎంత ఖర్చు చేశారు, వాళ్ల ఉద్యోగ ఉపాధి అవకాశాల సంగతేంటి అనేది సమీక్షించే పరిస్థితి లేదు. కాబట్టి వెంటనే ఎస్.సి, ఎస్.టి కమిషన్‌ను ఏర్పాటు చేసి వారికి భరోసా కల్పించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు, సంపత్ కుమార్ గారు, సున్నం రాజయ్య గారు ఎస్.సి, ఎస్.టి కమిషన్ ఆవశ్యకత గురించి మరొక్కసారి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు. ఇది రాజ్యాంగంలో కాంకరెంట్ లిస్టులో ఉన్నది కాబట్టి తప్పనిసరిగా వేరు చేయాలన్నప్పుడు భారత ప్రభుత్వం యొక్క అనుమతి అవసరమైంది. గతంలో కలిసి ఉండేది. దీనిని వేరు చేయాలనే డిమాండ్ బలంగా ఉండటం వలన మనం వేరు చేసిన తరువాతనే కమీషన్ వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కేబినెట్‌లో కూడా తీర్మానం చేసి ఆ తరువాత ఇక్కడున్న మన ట్రైబల్ కౌన్సిల్ యొక్క తీర్మానం కూడా చేసి పంపించడం జరిగింది.

అయితే, గౌరవ సభ్యులు దృష్టికి తీసుకొచ్చినట్లుగా అట్రాసిటీకి, ఇతర అంశాలకు సంబంధించి ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. ఎక్కడికక్కడ దానికి తగిన చర్యలు తీసుకుంటున్నది. అలాగే

మానిటరింగ్ కమిటీలను ఇప్పటికే జిల్లా స్థాయిలో, డివిజనల్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లుగా కమీషన్ ఏర్పాటు చేయాల్సిందే. ఆయా వర్గాల మీద జరిగే దాడుల పట్ల ఇంకా నిఘా పెంచాల్సిందే. ప్రభుత్వం కూడా ఈ విషయంలో చాలా చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నది. నేను కూడా సమావేశాలు పూర్తయిన వెంటనే ఢిల్లీకి వెళ్లి సంబంధిత మంత్రిగారితో మాట్లాడి తొందరగా అనుమతి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తాను. బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి కూడా ప్రభుత్వం తేది.30.06.2018 లోపల మొత్తం పూర్తిచేయాలని ఇప్పటికే ఆదేశాలిచ్చింది. ఎస్.సి, ఎస్.టిలపై జరుగుతున్న దాడులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రత్యేకంగా ఆస్పత్రులలో సెల్ ఏర్పాటు చేయడం గానీ, నిఘా పెంచడం వంటి అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటున్నది. దీనికి అదనంగా కమీషన్ ఏర్పాటు చేయడం వలన ఆయా వర్గాలకు ఊరటనిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సభ్యుల అభిప్రాయాలను కూడా తీసుకొని కమీషన్ ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

(సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారి నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** క్వశ్చన్ అవర్‌లో ప్రొటెస్ట్ ఉండదండీ.

**శ్రీ కె. జానారెడ్డి (నాగార్జున సాగర్):-** అధ్యక్షా, ఈ అంశంపైన సభ్యులకున్న అభిప్రాయాన్ని తెలియజేశారు. ఆ తరువాత వారి నిరసన తెలియజేయడానికి సభాపతిగా మీరు అనుమతించడం ధర్మం. అందుకని సబ్జెక్టు మీద ప్రసంగం కొనసాగిస్తే మీరు అవకాశమివ్వకండి. కానీ ప్రొటెస్టుకు మాత్రం అవకాశమివ్వండి.

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, నేను డీవియేట్ కావడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి రెండు లేఖలు విడివిడిగా రాయడానికి పర్మీషన్ అడిగారు. కానీ అక్కడి నుంచి రిప్లై వచ్చేవరకు కమీషన్ ఏర్పాటు చేస్తే సరిపోతుంది. 15 శాతం ఎస్.సిలు, 12 శాతం ఎస్.టిలు ఉన్నారు. కాబట్టి వాళ్లకు సంబంధించి విడివిడిగా కమీషన్ వేయనందుకు నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య సభ నుంచి వాకౌట్ చేశారు)

(సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** కిషన్ రెడ్డి గారూ వారు సిగ్నేటరీ, వారు క్వశ్చన్ అడిగారు కాబట్టే వారికి అవకాశమిచ్చాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట):-** అధ్యక్షా, ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత మూడున్నర సంవత్సరాలుగా ఎస్.సి కమీషన్ వేయకుండా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని ప్రభుత్వం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. ఎస్.సి కమీషన్ ఏర్పాటు చేయకుండా ఆయా వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా మా పార్టీ తరపున మేం ప్రొటెస్ట్ తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో బి.జె.పి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, ఎస్.సి కమీషన్ ఏర్పాటు చేయమని అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రానందున మా పార్టీ తరపున మేం కూడా ప్రొటెస్ట్ తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:-** అధ్యక్షా, సభ్యులు అడిగిన ప్రశ్నకు చాలా స్పష్టమైన సమాధానం చెప్పాను. సిగ్నేటరీస్ కాని వారు కూడా ప్రొటెస్ట్ చేస్తున్నామని చెప్పి సభ నుంచి వెళ్లిపోయారు. 2010 సంవత్సరం నుంచి ఎస్.సి, ఎస్.టి కమీషన్ ఏర్పాటు చేయలేదనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. ఇందాక ప్రొటెస్ట్ చేసినవారే అప్పటి మంత్రులు. 2010 సంవత్సరం నుంచి వారు ఆనాటి మంత్రివర్గంలో ఉన్నారు. ఎస్.సి, ఎస్.టి గురించి కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడటమంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్లుగా ఉంటుంది. ఇక బి.జె.పి సభ్యులకు సంబంధించి గత మూడున్నర సంవత్సరాల క్రితం మేం కమీషన్ ఏర్పాటు విషయమై కేంద్రానికి లేఖ రాస్తే అక్కడి నుంచి ఇప్పటివరకు ఎలాంటి రిప్లై రాలేదు. అయినప్పటికీ కేంద్రప్రభుత్వాన్ని నేను విమర్శించడం లేదు. నేను ఢిల్లీలో పర్యాటన చేస్తానని చాలా స్పష్టంగా చెప్పాను. కేంద్రం నుంచి ఏ రకమైన అనుమతి రావాలన్నా సంవత్సరాల తరబడి ఎదురు చూడాల్సి వస్తున్నది. నేను రాజకీయ విమర్శలకు పోకుండా కేవలం జరిగిన విషయాన్ని మాత్రమే చెప్పాను. నేను ఇంత క్లారిటీగా చెప్పిన తరువాత కూడా వారు ప్రొటెస్ట్ చెప్పి సభ నుంచి వాకౌట్ చేస్తే ఎస్.సి, ఎస్.టిల గురించి వీరు కార్చే మొసలి కన్నీరు సంగతి తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మొత్తం ప్రపంచానికి తెలుసు. ఆ ప్రజల్లో నుంచి వీరికి ఎలాంటి ఆదరణ ఉన్నదనేది కూడా తెలుసు. వీరి ప్రొటెస్ట్ కేవలం మీడియా కొరకు, పత్రికల కొరకు తప్ప నిజంగా ఆయా వర్గాల పట్ల వారికి చిత్తశుద్ధి లేదు. ఆ వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉన్నది కేవలం మా ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రి గారికే ఉన్నదనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:-Question No.2981 Minister for Roads & Buildings.

## ఏకీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయాలు

ప్రశ్న నెం.54(2981)

శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్), శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్), శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు):- గౌరవనీయులైన రోడ్లు,భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సమీకృత జిల్లా కార్యాలయ కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

ఆ) గుర్తించిన ప్రదేశాలు, అట్టి స్థలాలలో ప్రారంభించిన పనుల వివరాలేమిటి;

ఇ) మంజూరు చేసిన నిధుల పరిమాణం, దాని నిమిత్తం ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత;

ఈ) సదరు భవన నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయి?

**రోడ్లు,భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు):-** అ) సమీకృత జిల్లా కార్యాలయ కాంప్లెక్స్‌లన్నింటి కోసం టెండర్లను పరిష్కరించి, ఒప్పందాలను పూర్తి చేయడమయింది. 18 ఒడిఓసిల కోసం 2017 అక్టోబరు,11,12 తేదీలలో పునాది రాళ్లు వేయడమయింది. మిగిలిన 8 ఐడిఓసిల కోసం స్థలాలను 2017 నవంబరు 3వ వారానికి అంతిమంగా పరిష్కరించడమవుతుంది.

ఆ) 26 సమీకృత జిల్లా కార్యాలయ కాంప్లెక్స్‌ల కోసం పని ప్రదేశాలు, అవి ఏ దశలో ఉన్నాయి వంటి వివరాలు అనుబంధం –I లో ఉంచడమయింది.

ఇ) ప్రభుత్వం 26 జిల్లాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్‌ల నిర్మాణం కోసం రూ.843.50 కోట్లను మంజూరు చేసింది. ప్రస్తుతం పునాది నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులు ప్రారంభదశలో ఉన్నందున, ఎటువంటి వ్యయాన్ని ఇప్పటివరకు మదింపు చేయలేదు.

ఈ) సమీకృత జిల్లా కార్యాలయ కాంప్లెక్స్‌లను 12 నెలలలోపు పూర్తి చేయడమవుతుంది. వీటిని 2018, అక్టోబరు చివరినాటికి పూర్తి చేయాలని ఆదేశించడమయింది.

### అనుబంధం-I

ప్రశ్న నెం.2981 (బి) ప్రశ్నకు సమాధానంగా సభా సమక్షంలో ఉంచిన వివరణ

| వరుస సంఖ్య | గుర్తించిన గుర్తించిన స్థలం యొక్క జిల్లా / ప్రదేశం | పని ఏ దశలో ఉన్నది |
|---|---|---|
| 1. | నిర్మల్ | స్థలాన్ని గుర్తించడమయింది.స్థలం తుది ఎంపిక కోసం ప్రతిపాదన పరిశీలనలోవుంది. |
| 2. | మంచిర్యాల | స్థలాన్ని గుర్తించడమయింది.స్థలం తుది ఎంపిక కోసం ప్రతిపాదన పరిశీలనలోవుంది. |
| 3. | కొమరంభీం-ఆసిఫాబాదు<br>ఆసిఫాబాదు (గ్రామం, మండలం)<br>ఆర్&బి అతిథి గృహం దగ్గర | పని పురోగతిలో ఉన్నది. |
| 4. | ఖమ్మం<br>వివి పాలెం గ్రామం<br>రఘునాధపాలెం మండలం | స్థలాన్ని గుర్తించడమయింది. |
| 5. | భద్రాద్రి-కొత్తగూడెం | రెండు స్థలాలను గుర్తించడమయింది. స్థలం తుది ఎంపిక కోసం ప్రతిపాదన పరిశీలనలోవుంది. |
| 6. | పెద్దపల్లి<br>రామాపల్లి గ్రామం<br>పెద్దపల్లి మండలం | పని పురోగతిలో ఉన్నది. |
| 7. | రాజన్న-సిరిసిల్ల<br>సిరిసిల్ల గ్రామం, మండలం | స్థలాన్ని కేటాయించడమయింది. కట్టడపు డిజైన్లు పురోగతిలో వున్నాయి. |

| | | |
|---|---|---|
| 8. | జగిత్యాల<br>జగిత్యాల పట్టణం, టిఎస్ఆర్టిసి బస్స్టాప్ వెనుక | పని పురోగతిలో ఉన్నది. |
| 9. | జనగాం<br>జనగాం గ్రామం, మండలం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పనిని ప్రారంభించవలసివున్నది. |
| 10. | జయశంకర్-భూపాలపల్లి<br>కొంపల్లి గ్రామం<br>భూపాలపల్లి మండలం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పనిని ప్రారంభించవలసివున్నది. |
| 11. | వరంగల్ (పట్టణ)<br>ప్రస్తుతంవున్న కలెక్టరేటు ఆవరణలో మాత్రమే | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పనిని ప్రారంభించవలసివున్నది. |
| 12. | వరంగల్ (గ్రామీణ) | 3 ప్రత్యామ్నాయ స్థలాలను ప్రతిపాదించడమయింది. స్థలం తుది ఎంపిక కోసం ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. |
| 13. | మహబూబాబాదు,<br>మహబూబాబాదు గ్రామం, మండలం. | స్థలాన్ని గుర్తించడమయింది. అయితే, అప్పగించవలసివుంది. |
| 14. | గద్వాల-జోగులాంబ,<br>గద్వాల పట్టణం<br>పాత కలెక్టరేటు కార్యాలయం | స్థలాన్ని అప్పగించడమయింది.<br>పని ప్రారంభమయింది |
| 15. | నాగర్కర్నూలు,<br>దేశిటికల గ్రామం,<br>నాగర్కర్నూలు, మండలం | స్థలాన్ని అప్పగించడమయింది.<br>పనిని ప్రారంభించవలసివున్నది. |
| 16. | వనపర్తి<br>నాగవరం గ్రామం,<br>వనపర్తి మండలం | స్థలాన్ని అప్పగించడమయింది. |
| 17. | మహబూబానగర్<br>ప్రస్తుత కలెక్టరేటు ఆవరణలో | స్థలాన్ని గుర్తించడమయింది.<br>ఇంకా అప్పగించవలసివుంది. |
| 18. | నిజామాబాదు<br>ఖనాపూర్ గ్రామ శివారు<br>బైపాస్ రోడ్డు దగ్గర | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 19. | కామారెడ్డి<br>అట్లూరు గ్రామం,<br>కామారెడ్డి (మండలం) శివారు | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 20. | మెదక్ | 3 ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించడమయింది. స్థలం తుది ఎంపిక కోసం ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. |
| 21. | సిద్ధిపేట<br>బైపాస్ రోడ్డు వెంబడి | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 22. | మేడ్చల్ మల్కాజ్‌గిరి<br>అంతాయ్‌పల్లి గ్రామం<br>షామీర్‌పేట మండలం. | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |

...4..

| | | |
|---|---|---|
| 23. | రంగారెడ్డి-శంషాబాద్<br>కొంగవార్ గ్రామం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 24. | వికారాబాద్<br>యెన్నేపల్లి గ్రామం<br>వికారాబాదు మండలం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 25. | భువనగిరి-యాదాద్రి<br>రాయగిరి గ్రామం,<br>భువనగిరి మండలం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభమయింది. |
| 26. | సూర్యాపేట<br>కుడుకల గ్రామం<br>చివ్వెంల గ్రామం | స్థలాన్ని కేటాయించడమయింది.<br>పని ప్రారంభించవలసియున్నది. |

**శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి:-** అధ్యక్షా, పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటుచేసి ప్రజలకు పాలన మరింత చేరువ కావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఒక కలెక్టర్‌ను కలవాలన్నా, ఎస్పీని కలవాలన్నా నెలల తరబడి వందల కిలోమీటర్ల దూరం వెళ్లినప్పటికీ తీరా అక్కడికి వెళ్లేసరికి ఆ కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ అందుబాటులో ఉండకపోవడం వలన ప్రజలు నిరాశతో వెనుదిరిగితే అప్పుడు వారికి ప్రభుత్వంపైన, అధికారులపైన ఒక రకమైన భావన ఉండేది. కానీ ఇప్పుడు కలెక్టర్‌ను గానీ, ఎస్పీని గానీ కలవాలంటే ఒక మండలంలో ఎమ్మార్వోను ఎంత సులభంగా కలుస్తున్నారో అంతే సులభంగా కలెక్టర్‌ను కలువగల్గుతున్నందున ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. కాబట్టి మీద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న చిన్న జిల్లాల ఏర్పాటు కల సాకారమైంది. కానీ ప్రధానంగా ప్రజలకు చేరువవ్వాలంటే ఆ భవన సముదాయాలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇప్పటివరకు భవనాల శంకుస్థాపన జరిగింది. వాటికి కేటాయించిన నిధులు ఎన్ని? ఈ భవనాలను ఎంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందిస్తే ప్రజలతోబాటు ముఖ్యమంత్రి గారి చిరకాల వాంఛ కూడా నెరవేరుతుంది కాబట్టి ఈ భవనాలను 12 నెలలు కాకుండా, వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది. అంతేకాకుండా ఫలానా కలెక్టరేట్ కాంపౌండ్‌లో ఏయే శాఖలు కొలువుదీరబోతున్నాయనేది తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీమతి కోవా లక్ష్మి:-** అధ్యక్షా, ఈరోజు జిల్లాల కార్యాలయాల నిర్మాణాల గురించి మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదివాసీలను గుర్తించి కొత్తగా కొమరంభీం జిల్లాను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి మా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొత్త జిల్లాలలో ఈ మధ్యనే పర్మినెంట్ భవనాల నిర్మాణాలకు మా జిల్లా మంత్రి గారు శంకుస్థాపన చేశారు. వీటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది తెలియజేయాలని కోరుతున్నాను. కొత్తగా ఏర్పాటైన జిల్లాలలో పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడం వలన అక్కడి ప్రజలకు పూర్తి న్యాయం చేయలేకపోతున్నారు. కాబట్టి జిల్లా ఆఫీసులలో పూర్తిస్థాయి అధికారులను నియమించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీమతి గొంగిడి సునీత:-** అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసు కాంప్లెక్స్‌లో ఎన్ని శాఖలు ఉండబోతున్నాయి? కలెక్టరేట్ అన్నప్పుడు అప్పుడప్పుడు మంత్రులు, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే మంత్రులు గానీ లేదంటే ఇతరులు గానీ వచ్చినప్పుడు అదే కలెక్టరేట్ కాంపౌండ్ లోపల హెలిప్యాడ్ వసతి ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా? అదే విధంగా ప్రతి జిల్లాలో కలెక్టర్లకు క్యాంప్ ఆఫీసులు కూడా ఉంటాయి. కాబట్టి అదే ప్రాంగణంలో క్యాంప్ ఆఫీసులు కూడా నిర్మాణం చేయబోతున్నారా అని మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):-** అధ్యక్షా, సమీకృత జిల్లా కలెక్టరేట్‌ల గురించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. ప్రధానంగా కొత్త జిల్లాలు ఏర్పాటు కావడం వలన కొత్త జిల్లాలలో కలెక్టరేట్ సముదాయాలు ఉండవు కాబట్టి అండర్ వన్ రూఫ్ గవర్నెన్స్ రావడమనేది మంచి సదుద్దేశమే. పాత జిల్లాలలో కూడా కొన్ని చోట్ల ఆఫీసులు స్కాటర్డ్‌గా ఉన్నందున వాటిని కూడా అండర్ వన్ రూఫ్ కిందకు తీసుకురావడం కూడా సదుద్దేశమే. ఉదాహరణకు మా ఖమ్మం జిల్లాలో కలెక్టరేట్ ఆఫీసు ఉన్నది. అయితే ఆ కలెక్టరేట్ ప్రాంగణంలో మిగతా శాఖలకు భవనాలు లేవు. కాబట్టి కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి మా మంత్రివర్యులు అందరికన్నా ముందుచూపుతో రెండున్నర సంవత్సరాల క్రితమే NSP క్యాంపులో ఒక మంచి స్థలాన్ని సేకరించి భవిష్యత్ అవసరాల దృష్ట్యా కలెక్టరేట్ సముదాయం కోసమని దాదాపు 18 ఎకరాల భూమిని సేకరించడం జరిగింది. మొత్తం 29 జిల్లాల కలెక్టరేట్‌లకు ఒక యూనిఫాం డిజైన్‌ను నిర్ణయించడం ద్వారా మేం సేకరించిన స్థలంలో ఈ డిజైన్‌లు కూర్చోవడం లేదు కాబట్టి అందులో కొత్త కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని చేపట్టలేని పరిస్థితి ఉన్నది. దాని కోసం కొత్తగా స్థలం చూసుకోవాలంటే ప్రత్యేకంగా నిధులు కేటాయించాల్సి వస్తున్నది. మా ఖమ్మం జిల్లా చుట్టుపక్కల భూముల రేట్లు విపరీతంగా ఉన్నందున దాదాపు రూ.కోటి నుంచి రూ.2 కోట్లు ఒక్క ఎకరానికి ఖర్చు అవుతుంది.

అందుకని ప్రజాప్రతినిధులుగా మేం గానీ ప్రజలు గానీ, భావించేది ఏమిటంటే ఇప్పటికే NSP లో సేకరించిన 18 ఎకరాల స్థలంలో కొత్త కలెక్టరేట్ డిజైన్‌ను మార్పుచేసి భవన నిర్మాణాన్ని చేపడితే బాగుంటుందని ప్రజల అభిప్రాయం ఉన్నందున మంత్రివర్యులు దీని గురించి పరిశీలించాలని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు:-** అధ్యక్షా, ఒక రాష్ట్రంలో పది జిల్లాలు ఉంటే ఏకంగా వాటిని 31 జిల్లాలుగా మార్చడం భారతదేశంలోనే ఒక పెద్ద పరిపాలనా సంస్కరణ. అది స్మూత్‌గా టేకాఫ్ అయి ఈనాడు పరిపాలన ప్రజల దగ్గరికి వెళ్లిందనే సంతృప్తి ఉన్నది. ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కలవాలన్నా లేదంటే ఆ జిల్లా కలెక్టర్ జిల్లా యొక్క మారుమూల ప్రాంతాలను సందర్శించాలన్నా ఈ యొక్క కొత్త సంస్కరణల వలన ప్రజలు సుఖసంతోషాలతో ఉండటమే కాకుండా వారి సమస్యలు సత్వర పరిష్కారమవుతున్నాయనే సంతృప్తి ప్రజలలో ఉన్నందున అక్కడ ఉండే అధికారులకు సక్రమమైన ఆఫీసు కాంప్లెక్సులు గానీ వారికి వసతి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రప్రభుత్వం సుమారు రూ.1030 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించుకున్నాము. దానికి అనుగుణంగానే 26 కొత్త జిల్లాలలో కలెక్టరేట్ కాంప్లెక్సులకు ప్లాన్ చేసుకున్నాము. జనార్ధన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానాన్ని నేను టేబుల్ మీద ఉంచాను. ఇంకా ఏడెనిమిది జిల్లాల స్థలం సేకరించాల్సి ఉన్నది. అందులో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలు కూడా ఉన్నాయి. గౌరవ సభ్యులు అజయ్ కుమార్ గారు చెప్పిన అంశం గురించి కూడా ప్రభుత్వం పరిశీలన చేస్తున్నది. మిగిలిన జిల్లాలలో ప్రాంతాలలో భూసేకరణ జరిగిన తరువాత మొన్న 11, 12వ తేదీలలో ఆయా జిల్లాల మంత్రులు శంకుస్థాపన చేశారు. సభాపతిగారు కూడా వారి జిల్లాలో శంకుస్థాపన చేశారు. పనులన్నీ ప్రారంభమవుతున్నాయి. ఒక సంవత్సరం కాలంలోనే వీటిని పూర్తిచేసి వినియోగంలోకి తీసుకరావాలన్నదే ప్రభుత్వం కోరిక. అదే విధంగా ఒక్కొక్క కలెక్టరేట్ 1 లక్షా 50వేల Sft. ఏరియాతో ఉంటుంది. సుమారు 40 శాఖలు ఆ జిల్లా కేంద్రంలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నాము. సునీత గారు హెలీప్యాడ్‌ల ఏర్పాటు గురించి అడిగారు. ప్రతి జిల్లా కేంద్రంలో హెలీప్యాడ్ నిర్మాణం ఉంటుందని తెలియజేస్తున్నాను.

అజయ్ కుమార్ గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి వారి విజ్ఞప్తి మేరకు మళ్లీ పరిశీలన కోసం కమిటీని పంపించాం. ఆ కమిటీ రిపోర్టు కూడా ప్రభుత్వానికి వచ్చింది. జిల్లా కార్యాలయాలు జిల్లా ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా ఉండాలనేది ప్రభుత్వం ఆకాంక్ష. గౌరవ సభ్యులందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఒక జిల్లాలో నాలుగు నియోజక వర్గాలున్నా, అయిదు నియోజకవర్గాలున్నా అందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలి తప్ప ప్రభుత్వానికి ఇక్కడ కట్టాలి, అక్కడ కట్టాలి అనే ఆలోచన లేదు. ఎక్స్‌పర్ట్ కమిటీ నిర్ణయించిన ప్రకారం జిల్లా కేంద్రాల నిర్మాణాలు జరుగుతున్నాయని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

## 10.50 ఉ. | ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల నమోదు

L.A.Q. No. 55(3014)

Sarvasri Goverdhan Baji Reddy (Nizamabad), Gadari Kishore Kumar (Thungaturthi), and Malipeddi Sudheer Reddy (Medchal):- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

a) the quantum of budget allocated and sanctioned to Intermediate Education for development of infrastructure after formation of the State;

b) whether there is any increase in the enrollment of students in Government Junior Colleges during the last three years; if so, the details;

c) the steps being taken in this regard?

**DEPUTY CHIEF MINISTER(EDUCATION) (SRI KADIYAM SRIHARI):-** a) After formation of Telangana State, Government have allocated and sanctioned the following funds to the Intermediate Education for development of infrastructure:-

| Financial Year | Allocated (Rs. in Crores) | Sanctioned (Rs. in Crores) |
|---|---|---|
| 2014-15 | 31.14 | 22.46 |
| 2015-16 | 69.41 | 51.05 |
| 2016-17 | 115.67 | 53.01 |

b) Yes, sir. The enrollment of the students in Government Junior Colleges in the State has increased during the last three years, as follows:-

| Academic Year | No. of Students enrolled in the 1st year in 404 Govt. Jr. Colleges In the State | Increase in Percentage |
|---|---|---|
| 2014-15 | 77,763 | — |
| 2015-16 | 82,581 | 6.195% |
| 2016-17 | 90,716 | 9.85% |

c) Government of Telangana have taken the following steps to increase the enrollment in Government Junior Colleges in the State:-

1. Providing Free Education from the Academic Year 2015-16 onwards.

2. Providing Free Text Books from the Academic Year 2015-16 onwards

3. Conducting Special Enrolment drive for the enhancement of admissions.

4. Upgrading Information and Communication Technology (ICT) by providing computers for Digital Class Rooms.

5. Upgrading Lab Equipment.

6. Providing games and sports equipment from the academic year 2016-17 onwards.

**శ్రీ బాజిరెడ్డి గోవర్థన్:–** అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు తెలియజేసిన విషయాలు నూటికి నూరు శాతం కరెక్ట్‌గానే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉండేవారు మరియు ప్రైవేట్ కళాశాలల్లోనే విద్యార్థులు అధికంగా జాయిన్ అయ్యేవారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉండగా, ఈ మూడున్నర సంవత్సరాల్లో ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవ వల్ల ప్రస్తుతం 1,02,000 మంది విద్యార్థులు ఉన్నారు. సాధారణంగా నేను కాలేజీలను విజిట్ చేస్తుంటాను. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలల్లో పరిస్థితులు చాలా వరకు మెరుగయ్యాయి.

పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేసినందున నూతనంగా ఏర్పడిన ఆయా మండలాల్లో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి. మా నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువగా పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థినీ, విద్యార్థులు చదువుకుంటారు. ఉదయాన్నే కాలేజీకి వచ్చి భోజనానికై మధ్యాహ్నం ఇంటికి వెళ్లి రావడం వారికి కష్టంగా ఉంటోంది. కావున, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? ఈ కళాశాలల్లో కో–ఎడ్యుకేషన్ విధానం అమలులో ఉన్నది. కొన్ని కళాశాలల్లో టాయిలెట్స్ లేవు. కావున, విద్యార్థినులకు టాయిలెట్ వసతులను కల్పించాలని కోరుతున్నాను. ఈ కళాశాలల్లో మంచినీటికై కొత్తగా ఆర్.ఒ. ప్లాంట్లను ఏమైనా మంజూరు చేస్తున్నారా? ఈ విధమైన సౌకర్యాలు కల్పించినట్లైతే ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే అవకాశం ఉన్నది. కావున, ఈ విషయాలపై గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు పాజిటీవ్‌గా స్పందిస్తారని కోరుకుంటున్నాను.

**శ్రీ గాదరి కిషోర్ కుమార్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని రకాల సొసైటీలచే ఏర్పడిన కళాశాలపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతున్నటువంటి తరుణంలో ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. రూరల్ బ్యాక్‌గ్రౌండ్‌లో అనగా మండల్ మరియు తాలూకా హెడ్ క్వార్టర్లలో జూనియర్ కళాశాలలు అధిక శాతం నడుస్తున్నాయి. చాలా మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే కాలేజీకి వచ్చి మధ్యాహ్నం భోజనం సమయానికి ఇంటికి వెళ్లి వచ్చే అవకాశం లేనందున మధ్యలోనే చాలా మంది విద్యార్థులు ఇంటికి వెళ్లిపోతున్నందున హాజరు శాతం తగ్గిపోతుంది మరియు కొంత మంది డ్రాపౌట్స్‌గా మిగిలిపోతున్నారు. కావున, దానిని అధిగమించేలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకైనా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే బాగుంటుందని, అలాంటి ఆలోచన ఏమైనా ఉన్నదా అని విషయాన్ని ఆలోచించాలని మీ ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. తుంగతుర్తిలో ఉన్న జూనియర్ కళాశాలలో నవంబర్ 1వ తేదీ నుంచి మార్చి 31వరకు మేమే దాతల సహాయంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాము. కావున, వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసే విషయాన్ని పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో 9 మండలాలకు గాను 2 మండలాల్లోనే జూనియర్ కళాశాలలు ఉన్నాయి. తిరుమలగిరి హెడ్ క్వార్టర్స్ గురించి ఉప ముఖ్యమంత్రి గారికి పూర్తి అవగాహన ఉన్నది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు అక్కడ 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలోనే 5 ఎకరాల భూమిని కేటాయించడంతోబాటుగా కార్పస్ ఫండ్ చెల్లిస్తామని చెప్పినప్పటికీ కూడా పెండింగ్‌లో ఉంది. ప్రత్యేక దృష్టితో తిరుమలగిరి హెడ్ క్వార్టర్‌కి 2018–19వ సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇంతకు క్రితమే అక్కడ స్కూల్ బిల్డింగ్ కూడా ఉన్నందున అక్కడ ఇబ్బంది ఉండదని మనవి చేస్తున్నాను. సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్‌గారు ప్రతిపాదించినట్లుగా చాలా జూనియర్ కళాశాలల్లో ఆర్.ఒ ప్లాంట్స్ మరియు టాయిలెట్స్‌కి సంబధించిన సమస్య ఉన్నది. కావున, సానుకూల దృక్పథంతో ఆలోచించి సమస్యలను పరిష్కారం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ మలిపెద్ది సుధీర్ రెడ్డిః–** అధ్యక్షా, రాష్ట్రంలో 404 జూనియర్ కళాశాలు ఉన్నాయని మంత్రి గారు తెలియజేశారు. ప్రభుత్వం మండలానికి ఒక్క జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉంది. ప్రస్తుతం 584 మండలాలు ఉన్నాయి. పూర్వపు మండలాలు కూడా తీసుకున్నట్లైతే మా నియోజకవర్గంలో 5 మండలాలకు గాను కేవలం మేడ్చల్‌లో మాత్రమే జూనియర్ కాలేజీ ఉన్నది.

గురుకుల జూనియర్ కళాశాల ఘట్‌కేసర్‌లో ఉంది. 1938వ సంవత్సరంలో వ్యాస్ గారు దీనిని స్థాపించడం జరిగింది. విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి 1972లో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. 1978 నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా జూనియర్ కళాశాలగా అది కొనసాగుతోంది. కానీ, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం వల్ల, అక్కడ పని చేసే బోధన సిబ్బంది రిటైర్ అయిన తరువాత కొత్త వారిని అపాయింట్‌మెంట్ చేయకపోవడం వల్ల నిర్జీవం అవుతోంది. ఆ కాలేజీ కూడా శిథిలావస్థకు చేరింది. కావున, ఆ కళాశాలను ఎయిడెడ్‌గా కాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలగా మార్చాలని మంత్రి గారిని కోరుతున్నాను. అక్కడ మంచి నీటి వసతి, టాయిలెట్స్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆ కళాశాలకు ఉన్న 27 ఎకరాల భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతున్నాను. ఆ కళాశాలకు సంబంధించిన జూబ్లీహిల్స్ మాదారంలో ఉన్న ల్యాండ్ మరియు కళాశాలకు సంబంధించిన ఫండ్స్ కోర్టు వ్యవహారాల్లో ఉన్నందున ఆ డబ్బులు ఖర్చు పెట్టలేకపోతున్నాము. ఈ సమస్యను గతంలో కూడా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము. కావున, తక్షణమే ఈ జూనియర్ కళాశాలను ప్రభుత్వపరంగా కొనసాగించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్ (ఉప్పల్)ః–** అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత గల అంశం. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్న మాట వాస్తవమే. విద్యార్థులను చేర్పించుకునే విషయంలో మనం ఇంకా ప్రొఫెషనల్‌గా ఉంటే మంచిదనేది నా అభిప్రాయం. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నటువంటి ఆధునిక ల్యాబ్స్, ప్లే గ్రౌండ్స్, లెక్చరర్ల గురించి మరియు అందిస్తున్న కోర్సుల వివరాలను తెలియజేస్తు ప్రత్యేకంగా ఒక బ్రోచర్‌ను ముద్రించి విస్తృతంగా ప్రచారం చేసినట్లైతే, విద్యార్థులు పెద్ద ఎత్తున చేరే అవకాశం ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యకై లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. గత్యంతరం లేక ఆ కళాశాలకు వెళ్తున్న విషయాన్ని చూస్తున్నాము. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే లెక్చరర్లు అనుభవజ్ఞులు మరియు క్వాలిఫైడ్ అనే విషయాన్ని బ్రోచర్ల ద్వారా ప్రచారం చేయాలని కోరుతున్నాను. ఉప్పల్ నియోజకవర్గం చాలా పెద్దది. అనేక మార్లు అక్కడ ఉన్నటువంటి ప్రజలు మరియు నేను కూడా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కావున, వచ్చే విద్యా సంవత్సరానికి ఉప్పల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతించాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను. మాదగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రౌండ్, వంటివి అన్ని రకాలు నార్మ్స్ ప్రకారం ఉన్నాయని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

11.00 ఉ. **శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, రాష్ట్రంలో ప్రస్తుతం 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014–15 సంవత్సరం నుండి 2017–18 సంవత్సరం వరకు దాదాపు 275 కోట్ల 39 లక్షల రూపాయల ఎస్టిమేట్స్‌తో 562 పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. అందులో 48 జూనియర్ కళాశాలలకు కొత్త భవనాల నిర్మాణం, 117 కళాశాలల్లో అదనపు తరగతి గదులు, 20 జూనియర్ కళాశాలలకు కాంపౌండ్ వాల్స్, 267 కళాశాలల్లో అదనపు మరుగు దొడ్లు, 110 జూనియర్ కళాశాలల్లో ఆర్.ఓ. ప్లాంట్స్ కొరకు ఈ విధంగా మొత్తంగా 562 పనులకు పరిపాలనా అనుమతులను ఇచ్చాము. అందులో 359 పనులు పూర్తి అయ్యాయి, ఇంకా 203 పనులు చేయవలసి ఉంది. ఇప్పటి వరకు 135 కోట్ల 99 లక్షల రూపాయల విలువైన పని జరిగింది. ఒక కోటి 26 లక్షల 52 వేల రూపాయల చెల్లింపులు కూడా చేయడం జరిగింది. అంతేకాకుండా ఎన్‌రోల్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని జూనియర్ కళాశాలల్లో మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో ఫ్రీ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ చేశాము. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ప్రత్యేకించి డిజిటల్ తరగతి గదుల కోసం ఎక్కువ ప్రోత్సాహాన్నిస్తూ, నిధులు ఇస్తున్నాము. చాలా జూనియర్ కళాశాల్లో గతంలో ఫర్నీచర్ ఉండేది కాదు. ఇప్పుడు కొత్తగా చేపడుతున్న ప్రతీ జూనియర్ కళాశాలకు, భవనాన్ని శాంక్షన్ చేస్తున్నప్పుడే ఫర్నీచర్‌ను కూడా ఎస్టిమేట్స్‌లో కాంపొనెంట్‌గా పెట్టి, ఆర్.ఓ.ప్లాంట్లు, లాబ్ ఎక్విప్‌మెంట్ కూడా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను.

అనేక మండలాల్లోను, నూతనంగా ఏర్పడ్డ జిల్లాల్లో కూడా జూనియర్ కళాశాలలు లేవని, అక్కడ కొత్త జూనియర్ కళాశాలను మంజూరు చేయాలనే ప్రస్తావనను గౌరవ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారు, గాదరి కిశోర్ గారు, సుధీర్ రెడ్డి గారు, ప్రభాకర్ రెడ్డి గారు తీసుకువచ్చారు. రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి, వీటికి అనుబంధంగా ఫీడింగ్ ఇచ్చే పాఠశాలలు ఎన్ని ఉన్నాయి, వాటిని మ్యాపింగ్ చేయమని, 2018–19 విద్యా సంవత్సరంలో కొత్త జూనియర్ కళాశాలను మంజూరు చేద్దామని ఇటీవలే గౌరవ ముఖ్యమంత్రి గారు

చెప్పడం జరిగింది. మీరందరు చేసిన సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. సోదరుడు గాదరి కిశోర్ గారు ప్రత్యేకంగా అదే ప్రశ్న అడిగారు. తుంగతుర్తి నియోజక వర్గంలో తిరుమల గిరి హెడ్ క్వార్టర్లో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు విషయమై గతంలోనే వారు ఒక ప్రతిపాదన ఇచ్చారు. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒక గ్రాంట్–ఇన్–ఎయిడ్ కాలేజీలో రిటైర్మెంట్ అయిన తరువాత కొత్తగా రిక్రూట్మెంట్ జరగడం లేదని సుధీర్ రెడ్డి గారు చెప్పారు. ఆ విషయమై ప్రభుత్వపరంగా ఒక పాలసీ డెసిషన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

2004 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మొత్తం ఎయిడెడ్ ఇన్స్టిట్యూషన్స్లో ఒక జీ.ఓ. ద్వారా ఫర్థర్ రిక్రూట్మెంట్స్ చేయొద్దనే ఒక నిబంధన పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేను, ఈటల రాజేందర్ గారు ఎయిడెడ్ ఇన్స్టిట్యూషన్స్ అన్నింటినీ ఏ రకంగా రివైవ్ చేయాలి అనే ఆలోచన చేసి ప్రతిపాదనలు తయారు చేశాము. గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతితో ఆ విషయమై ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 404 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను, 401 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పక్కా భవనాలు ఉన్నాయి. 3 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మాత్రమే పక్కా భవనాలు లేవు. భూమి లేని ప్రదేశాల్లో మాత్రమే పక్కా భవనాలు నిర్మించలేకపోయాము.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు గ్రామాల నుండి వచ్చి చదువుకుంటారు. మండలానికి ఒక జూనియర్ కళాశాల మాత్రమే ఉండడం వలన, పేద విద్యార్థులు ఎక్కువ మంది ఉంటారు, కాబట్టి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేస్తే బాగుంటుందని సభ్యులు గాదరి కిశోర్ గారు, బాజిరెడ్డి గోవర్ధన్ గారు అన్నారు. ఈ విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పాలసీ డెసిషన్ తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అన్నింటికన్నా ముఖ్యంగా మొట్టమొదటిసారిగా, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏ ఏడుకాఏడు ఎన్రోల్మెంట్ గణనీయంగా పెరుగుతున్నది. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు తీసుకున్న ప్రత్యేక కారణాల వల్ల ఎన్రోల్మెంట్ పెరుగుతున్నది, ఫలితాలు కూడా పెరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. ఒకప్పుడు ఇంటర్మీడియెట్ బోర్డులో హ్యూమన్ ఇంటర్ఫేస్ ఉండడం ద్వారా కరప్షన్ జరుగుతున్నది అనే అపవాదు బోర్డుపై ఉండేది. ఆ అపవాదును తొలగించుకునే విధంగా, మెరుగైన సేవలు అందించే విధంగా తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అందిస్తున్న 22 సర్వీసుల్లో ఎక్కడా హ్యూమన్ ఇంటర్ఫేస్కు అవకాశం లేకుండా ఆన్లైన్ విధానం ఏర్పాటు చేశాము. ఈ ఆన్లైన్ విధానాన్ని ఏర్పాటు చేయడాన్ని ఎమ్.హెచ్.ఆర్.డి. అప్రిషియేట్ చేసి, దేశంలోనే బెస్ట్ బోర్డ్ "తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్" అని అవార్డు కూడా ఇవ్వడం జరిగింది.

## మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి ఆర్ & బి నిధులు

ప్రశ్న నెం . 56 (2960)

శ్రీ వి. శ్రీనివాస్గౌడ్ (మహబూబ్నగర్):– గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రోడ్లు మరియు భవనాల శాఖకు గత సంవత్సరంలో కేటాయించిన నిధుల పరిమాణం ఎంత; ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత; వాటి జిల్లా వారి వివరాలేమిటి;

ఆ) 2014 నుండి ఇప్పటివరకు మహబూబ్నగర్ ప్రధాన కార్యస్థాన కార్యాలయ నిమిత్తం రోడ్లు మరియు భవనాల నిధుల నుండి ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఏమిటి;

ఇ) మహబూబ్నగర్ పట్టణంలో రోడ్లను చేపట్టడానికి, రోడ్డు జంక్షన్ను మెరుగుపరచడానికి, ప్రతిపాదనలను పంపిన విషయం వాస్తవమేనా; అయితే, ఇప్పటివరకు సదరు పనులను చేపట్టకపోవడానికి గల కారణాలేమిటి;

ఈ) సదరు పనులను ఎప్పటిలోగా చేపట్టి, పూర్తి చేయడమవుతుంది?

**రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):–** అ) 1. <u>రాష్ట్ర రోడ్లు</u>: 2016–17 ఆర్థిక సంవత్సరంలో రోడ్లు & భవనాల శాఖకు రూ.2097.15 కోట్ల బడ్జెటును కేటాయించడమయింది . రూ.2097.15 కోట్లు మొత్తం నిధులను ఖర్చుచేయడమయింది .

2. <u>జాతీయ రహదారులు</u> : గత సంవత్సరం 2016–17 లో ఆర్ & బి శాఖలో ఎన్హెచ్ విభాగానికి రూ.380.00 కోట్ల మొత్తం నిధులను కేటాయించడమయింది. అందులో రాష్ట్రం మొత్తానికి రూ.358.41 కోట్ల నిధుల పరిమాణాన్ని ఖర్చు చేయడమయింది.

3. 2016–17 సంవత్సరంలో రాష్ట్ర రోడ్లు, జాతీయ రహదారులపై ఖర్చు చేసిన మొత్తం వివరాలు అనుబంధం–1 రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) పనుల వివరాలు, 2014 నుండి ఇప్పటి వరకు మహబూబ్నగర్లో రాష్ట్ర రోడ్లు, జాతీయ రహదారులపై రోడ్లు &

భవనాల నిధుల నుండి ఖర్చు చేసిన మొత్తం జిల్లా వారీ వివరాలు అనుబంధం–II రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) 1. అవునండి.

2. మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ఎన్‌హెచ్ 167 పై రోడ్ల మెరుగుదల కోసం రూ.2466.70 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. అందులో, జంక్షన్ మెరుగుదల నిమిత్తం రూ.89.51 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది. పని నిమిత్తం మూడు సార్లు టెండర్లను ఆహ్వానించడమయింది. 3వ సారి ఒకే ఒక అధిక టెండరు ఉండడం వల్ల రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఆ టెండరును ఆమోదించలేదు. అందువల్ల, పనిని చేపట్టలేదు. పైన తెలిపిన పనికి సవరించిన అంచనాను రూపొందించడమవుతుంది.

ఈ) కేంద్ర ప్రభుత్వ రోడ్లు, రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ నుండి సాంకేతిక ఆమోదం, ఆర్థిక మంజూరు పొందిన తరువాత ఒక సంవత్సరం లోపే పనిని పూర్తి చేయడమవుతుంది.

**Answer to Clause (a) of the L.A.Q. No. 2960 (St)**

**ANNEXURE-I**

**STATE ROADS**

District wise details of amount spent during the year 2016-17

| Sl.No. | District | Amount Spent during 2016-17 Rs in Crores (*) |
|---|---|---|
| 1 | Medak | 132.00 |
| 2 | Sangareddy | 48.21 |
| 3 | Siddipet | 99.44 |
| 4 | Karimnagar | 146.18 |
| 5 | Jagitial | 28.02 |
| 6 | Peddapally | 37.11 |
| 7 | Rajanna Siricilla | 13.39 |
| 8 | Khammam | 164.32 |
| 9 | Badradri Kothagudem | 25.97 |
| 10 | Warangal (U) | 69.53 |
| 11 | Warangal (R) | 2.81 |
| 12 | Jayashankar Bhupalapally | 44.40 |
| 13 | Jangaon | 4.54 |
| 14 | Mahabubabad | 45.98 |
| 15 | Hyderabad | 145.78 |
| 16 | Rangareddy | 172.54 |
| 17 | Medchal-Malkajigirir | 19.88 |
| 18 | Vikarabad | 34.12 |
| 19 | Nizamabad | 95.22 |
| 20 | Kamareddy | 37.33 |
| 21 | Adilabad | 44.02 |
| 22 | Mancherial | 30.30 |
| 23 | Nirmal | 110.88 |
| 24 | Komurambheem Asifabad | 0.17 |
| 25 | Mahaboobnagar | 98.99 |
| 26 | Wanaparthy | 40.71 |
| 27 | Nagarkurnool (kalwakurthy) | 30.58 |
| 28 | Jogulamba Gadwal | 13.68 |
| 29 | Nalgonda | 159.91 |
| 30 | Suryapet | 159.52 |
| 31 | Yadadri Bhuvanagiri | 41.62 |
| | **Grand Total amount in Crores** | **2097.15** |

** The expenditure indicate against the new District is from Nov. 2016 to March, 2017*

NATIONAL HIGHWAYS

The funds allocated to NH Wing of (R&B) Dept during the last year 2016-17 and the quantum of funds spent therein for the entire State are as follows:

| | Grant (Cr) | Expenditure (Cr) |
|---|---|---|
| NH (O) | 215 | 201.55 |
| NHDP-IV | 165 | 156.86 |
| Total Amount. | 380 | 358.41 |

**Answer to Clause (b) of L.A.Q No. 2960 (St)**

**ANNEXURE-II**

The details of works and amount spent from Roads and Building funds and on National Highways works from 2014 to till now

| SlNo. | Name of work | Amount Spent |
|---|---|---|
| **State Roads** | | |
| 1 | Formation of Bye Pass Road to the Mahabubnagar town starting from km 6/8 of Mahabubnagar -Nalgonda Road (R/s) and ends at km 3/4-6 of Mahabubnagar-Raichur Road in Mahabubnagar District. | 194.75 Lakhs |
| 2 | Periodical Renewals to Mahabubnagar-Nawabpet road from Km.0/0 to 2/0 in Mahabubnagar District | 47.35 Lakhs |
| 3 | Widening and Strengthening of the Road Mahabubnagar-PillalaMarri Road from Km. 0/0 to 2/850 in Mahabubnagar District Under NABARD RIDF-XXI.. | 248.89 Lakhs |
| | **Total Amount in Lakhs** | **490.99** |

**National Highways**

| | | |
|---|---|---|
| 4 | ER from km 262/6 to 283/0 in appropriate reaches on Haggeri-Raichur-Jadcherla section of NH 167 | 60.00 Lakhs |
| 5 | FDR from km 270/655 to 2883/05 in appropriate reaches on Haggeri-Raichur-Jadcherla section of NH 167 | 50.00 Lakhs |
| 6 | Widening of Slab culvert in km 267/6-8 in Mahabubnagar on Haggeri-Raichur-Jadcherla section of NH 167 | 13.20 Lakhs |
| 7 | Reconstruction of Double Cell RCC Box Culvert (2X2) at Km 268/600 on Haggari-Raichur-Jadcherla section of NH 167. | 39.50 Lakhs |
| 8 | Forming approaches to the RCC Box culvert in km 268/6 on Haggeri-Raichur-Jadcherla section of NH 167 in Mahabubnagar Town limits. | 32.00 Lakhs |
| | **Total Amount in Lakhs** | **194.70** |

**శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:–** అధ్యక్షా, గతంలో మహబూబ్ నగర్ జిల్లా నుండి దాదాపు 14 లక్షల మంది వలసలు పోయేవారు. గత ముఖ్యమంత్రులు మా జిల్లాను చూపించి ప్రపంచ బ్యాంకు నుండి ఋణాలు తీసుకుని వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారే తప్ప మా జిల్లాను పట్టించుకోలేదు. గతంలో కే.సి.ఆర్. గారు ఎమ్.పి.గా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మా బీదరికాన్ని మరియు మోసపోయిన పరిస్థితులను గుర్తించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, మెడికల్ కళాశాల మరియు బైపాస్ రహదారులను ఇవ్వడం జరిగింది. అన్ని జిల్లాల కన్నా కొంత ఎక్కువ నిధులను మా జిల్లాకి కేటాయించి అభివృద్ధి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**11.10 ఉ.** నేషనల్ హైవే రోడ్లు రెండు వున్నప్పటికీ, రోడ్లలో దాదాపు వందల సంఖ్యలో గుంతలు వున్నాయి. ఆర్ అండ్ బి రోడ్లు మిగిలిన జిల్లాల్లో బాగున్నాయి, మేము ఏమి పాపం చేశామో తెలియదు. మా వద్ద రోడ్లు బాగాలేవు. మంత్రి గారు అధికారులతో కూడా సమావేశాలు పెట్టడం జరిగింది. అదేవిధంగా కొన్ని పనులకు టెండర్లైనప్పటికీ, పనులు పూర్తి కాలేదు, కొత్త ప్రపోజల్స్ ఇంత వరకు మొదలు కాలేదు. కొంతమంది అధికారులు ఫోన్ చేస్తే సమాధానం కూడా చెప్పడం లేదు.

భూత్‌పూర్ నుంచి మహబూబ్‌నగర్ రోడ్డు కోసం టెండర్లు వేసి మూడు సంవత్సరాలైంది, ఇంత వరకు పనులు పూర్తి కాలేదు, ఎప్పటిలోపు ఆ పనుల్ని పూర్తి చేస్తారు? భగీరథ కాలువ వద్ద, క్రిస్టియన్‌పల్లి వద్ద, అమృత్‌సర్‌పూర్ వద్ద మూడు వంతెనలు వున్నాయి, ఆ మూడింటికి ప్రత్యేకంగా టెండర్లు జరిగాయి. నెలకొకసారి ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, ఆ పనులు మాత్రం పూర్తి కాలేదు. ఆ వంతెనల నిర్మాణాలు ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? జడ్చెర్ల నుంచి మహబూబ్‌నగర్‌కి డబుల్‌లైన్ రోడ్డు కావాలి. ఉన్న రోడ్డులో సగం పనులు పూర్తి చేశారు, సగం పనులు పూర్తి చేయలేదు. నాలుగు నెలల నుంచి రోడ్డును త్రవ్వారు, కానీ నేషనల్ హైవేకు అనుసంధానంగా రోడ్లు లేవు, కనీసం గుంతల్ని కూడా పూడ్చలేదు. ఒక నెల క్రితం రోడ్డు బాగలేనందున ఒక వ్యక్తి ప్రమాదానికి గురై చనిపోయాడు. ఒక వ్యక్తి చనిపోయాడని చెప్పినా కూడా అధికారులు స్పందించలేదు. దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? చింగ్‌చాయ్ హైవేకు మహబూబ్‌నగర్ నుంచి కలెక్టరేట్ వుంది. కలెక్టర్ బంగ్లా దగ్గర ఒక వంతెన వేశారు, కానీ హైవే రోడ్డుకి లింక్ చేయకుండా, మరో రోడ్డుకు లింక్ చేసినందున, పిడిగుట్ట వద్ద రైల్వే గేటు పడినప్పుడు, అరగంటసేపు వాహనాలు ఆగిపోతున్నాయి. కనుక చింగ్‌చాయ్ రోడ్డుకు పై జంక్షన్‌ను కలపాలని రెండు సంవత్సరాల క్రితం రూ.17కోట్లకు ప్రపోజల్ వచ్చింది. కానీ ఇంత వరకు టెండర్లు పిలవలేదు, అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ రాలేదు. ఎప్పటిలోపు దీనిని పూర్తి చేస్తారని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

బోయపల్లి గేటు నుంచి దామర్‌పేట టౌన్‌కి లింక్‌గా వున్న రోడ్డు చాలా అస్తవ్యస్తంగా వుంది. ఆ రోడ్డు మీదుగా కొంతమంది ఆటోలో తిరుపతి వెళ్లి వస్తుంటే, గుంతను తప్పించబోయి ఆటోలో నుంచి పడి చనిపోయారు. ఈ విషయాలను సంబంధిత అధికారులకి చెప్పి కనీసం మరమ్మత్తులైనా చేయమని చెప్పాము. ఆ రోడ్డు డబుల్‌లైన్ చేయాలనే ప్రతిపాదన వుంది, దానిని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు?

పిల్లలమర్రి రోడ్డు, బోయపల్లి గేటు రోడ్డుని ఒక పక్క త్రవ్వారు, వాటి పనుల్ని ఎప్పటిలోపు పూర్తి చేస్తారు. మెయిన్ రోడ్డు మొత్తం తొమ్మిది కిలోమీటర్లు ఒకటే రోడ్డు వుంది. రోడ్డును మలపడానికి మెట్టుగూడ నుంచి క్రిస్టియన్‌పల్లి వరకు రోడ్డు ప్రతిపాదనలో వుంది, ఆ రోడ్డును అధికారులు సర్వే కూడా చేశారు. ఆ రోడ్డును ఎప్పటిలోపు పూర్తి చేస్తారు? నేషనల్ హైవేపై మన్యంకొండ దేవస్థానం వద్ద ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ని కట్టాలని మంత్రి గారికి ప్రపోజల్ ఇచ్చాము, దానిని కట్టించేందుకు ఎస్టిమేట్స్ తయారు చేయమని మంత్రి గారు అధికారులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా మన్యంకొండ రోడ్డును ఎప్పటిలోపు పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఈ పనుల్ని చేపడుతున్న కాంట్రాక్టర్లు అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన వారున్నారు. మూడు, నాలుగు సంవత్సరాల నుంచి పనుల్ని కాంట్రాక్ట్ తీసుకున్నారు, కానీ పనుల్లో ప్రోగ్రెస్ లేదు. మరొకరిని రానివ్వరు, వారు చేయరు, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? వారిని ఎందుకు బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడం లేదు? వారి మూలాన మా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. నిధులు ఉన్నప్పటికీ కూడా

పనులు చేయనటువంటి పరిస్థితి అక్కడ వుంది. కనుక ఈ విషయాలను వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి, వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, మరొకరితో పనుల్ని పూర్తి చేయించాలని కోరుతున్నాను.

మక్తల్ నుంచి మహబూబ్‌నగర్ హైవేరోడ్డు టెండర్లై మూడు సంవత్సరాలు పూర్తైంది, ఇప్పటి వరకు సంవత్సరానికి ఒకసారి రోడ్డును త్రవ్వి బిల్లు తీసుకుని, మరల సంవత్సరానికి త్రవ్వుతాడు. మూడున్నర సంవత్సరాలుగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ధర్మాపురంవైపు, రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి అప్పన్నపల్లి వరకు పనులు పూర్తి చేయమని అడిగాము. మూడు సంవత్సరాలు పూర్తౌతున్నా పనులు పూర్తి కాలేదు. వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారు? ఆ టెండరును క్యాన్సిల్ చేసి వేరే టెండరును పిలుస్తారా? లేక ఆ కాంట్రాక్టరుపై ఫైన్ వేసి పనుల్ని పూర్తి చేయిస్తారా? అన్ని విషయాలను సమీక్షించడానికి మంత్రి గారు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మల్లెపల్లి, దేవరకొండ, కల్వకుర్తి, జడ్చర్ల, మహబూబ్‌నగర్, రాయచూర్ రహదారుల కోసం రూ.800కోట్లు మంజూర్లై, టెండర్లు కూడా పూర్తై పనులు ప్రారంభమయ్యాయి. సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారిపై వున్న అభిమానంతో, ఆయన చెప్పిన కారణాల దృష్ట్యా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ జిల్లాకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చారు. గత మూడు సంవత్సరాల్లో, ఆ జిల్లాకు బడ్జెట్‌లో ఇచ్చిన నిధులు తెలంగాణలో ఏ ఒక్క జిల్లాకు ఇవ్వలేదని గౌరవ సభ్యుడికి మనవి చేస్తున్నాను. సి.ఆర్.ఎఫ్ క్రింద రూ.160కోట్లు ఆ ఒక్క జిల్లాకే ఇచ్చాము. కేంద్రం వెయ్యి కోట్ల రూపాయల్ని మంజూరు చేస్తే, మహబూబ్ నగర్ జిల్లాకు రూ.160కోట్లు ఇచ్చాము. అన్ని జిల్లాల కంటే అత్యధిక మండల వైడెనింగ్‌ల కోసం రూ.445కోట్లు ఆ జిల్లాకు ఇచ్చాము.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సింగిల్‌లైన్ టు డబుల్‌లైన్ రోడ్లకోసం రూ.525కోట్లు ఉన్నాయి. వంతెనల కోసం రూ.319కోట్లు, ప్లాన్‌వర్క్స్ కోసం రూ.310కోట్లు, నాన్ ప్లాన్‌వర్క్స్ కోసం రూ.115కోట్లు, ఆర్.డి.ఎఫ్ క్రింద రూ.90 కోట్లు ఉన్నాయి. అదేవిధంగా ఆ జిల్లా అత్యధిక భాగం వెనుక బడిన జిల్లా, వైశాల్యంలో పెద్ద జిల్లా, అనేక మండలాలకు సౌకర్యం లేని జిల్లా అని మనందరికీ తెలుసు. నేషనల్ హైవేకోసం ఇచ్చిన రూ.800కోట్లు కాకుండా, ఆర్‌అండ్‌బి బడ్జెట్‌లో రూ.19వందల,14కోట్లు ఇచ్చి అగ్రభాగాన నిలిచిన జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా అని తెలియజేస్తున్నాను.

మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిలో సమస్యలు వున్నాయి. ప్రభుత్వం రాక మునుపు ప్రపోజల్స్‌ను సక్రమంగా ఇవ్వలేదు, కేవలం డబుల్‌లైన్ ఇచ్చారు, డ్రెయిన్స్ ఇవ్వలేదు, స్ట్రెంగ్తెనింగ్‌కి ఇవ్వలేదు. ఈ రహదారి విషయాన్ని నేను, ఎమ్.ఎల్.ఏగారు, ముఖ్యమంత్రి గారి సమక్షంలో గడ్కరీ గారిని కోరగా రూ.30కోట్లు ఇచ్చారు. వీటికోసం ఇప్పటికి మూడుసార్లు టెండర్లు పిలిచాము. ఎవరి నుంచి రెస్పాన్స్ రాలేదు. మొన్న ఒకే వ్యక్తి హైయ్యస్ట్ పర్సంటేజ్‌తో టెండరు వేశాడు, దానిని కూడా కేంద్ర ప్రభుత్వం నిరాకరించిందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఆ జిల్లాకు సంబంధించిన స్థానిక ఎమ్.పి జితేందర్‌రెడ్డితో ENC ని ఢిల్లీకి మంత్రి గారి వద్దకు పంపారు. ఆ రహదారిలో చాలా ట్రాఫిక్ పెరిగినందున, జడ్చర్ల నుంచి రాయచూర్ వెళ్లే డబుల్‌లైన్ రహదారిని ఫోర్‌లైన్‌గా చేయమని గత మాసంలో ప్రపోజల్‌ను ఢిల్లీకి పంపాము. కేంద్ర మంత్రి గడ్కరీ గారు పెద్ద మనసుతో డి.పి.ఆర్‌ను తీసుకుని రమ్మన్నారు. ఆ రోడ్డుకి ఫోర్‌లైన్, సెంటర్‌లైన్, డ్రైనేజీలను ఇచ్చి మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డును పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నెలలో, ఈ వారంలో డి.పి.ఆర్‌ని పంపి గడ్కరీ గారి వద్ద నుంచి మంజూరు చేయించుకుని, తప్పకుండా ఆ రహదారుల్ని పూర్తి చేసి, జిల్లా శాసనసభ్యులతో కూడా సమావేశం ఏర్పాటు చేసి, వంద కోట్ల రూపాయలు నిధులు వున్నపటికీ పనులు ఎందుకు జరగడం లేదనే విషయాలపై చర్యలు తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

## కల్తీ రసాయనిక ఎరువులు మరియు విత్తనాల విక్రయం

ప్రశ్న నెం. 58 (2722)

సర్వశ్రీ తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి), భట్టి విక్రమార్క మల్లు (మధిర), డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి), సర్వశ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి (జగిత్యాల), చల్లా వంశీచంద్ రెడ్డి (కల్వకుర్తి), ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్), శ్రీనివాస గౌడ్ వి., సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి), ఎనుముల రేవంత్‌రెడ్డి (కొడంగల్):– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బహిరంగ మార్కెట్లలో నకిలీ ఎరువులను, విత్తనాలను పెద్దఎత్తున అమ్ముతున్న కారణంగా అమాయక రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం వాస్తవమేనా;

ఆ) మార్క్‌ఫెడ్ గోదాములు పురాతనమైనందున, నిల్వలను భద్రపరచడంలో జాగ్రత్త తీసుకోవడం లేదన్న విషయం, రైతులకు పాడైన ఎరువులను సరఫరా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) సదరు ఎరువులు, విత్తనాల అమ్మకాన్ని సంబంధిత అధికారులు నియంత్రించలేకపోతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):–** అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ టి. రాంమోహన్ రెడ్డి:–** అధ్యక్షా, గత శాసనసభ సమావేశాల్లో నకిలీ విత్తనాలను నివారించడం కోసం ఒక చట్టాన్ని తెచ్చేందుకు బిల్లును సభలో పెట్టడం జరిగింది. మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఈ బిల్లును తొందరగా తీసుకురావాలని కోరుతున్నాను. చాలా మంది రైతులు పెట్టుబడి పెట్టి పంటలు వేసినప్పుడు వాడిన విత్తనాలు కానీ, రసాయనిక ఎరువుల వల్ల పంట కోతకు రానందున, రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పరిగి నియోజకవర్గంలో 25మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నిజామ్‌పేట, మేడిపల్లి, పోడూరు మండలంలో విష్ణువర్ధన్ అనే రైతు పత్తి విత్తనాలు వేయడం జరిగింది.

11.20 ఉ. పత్తి విత్తనాలు వేయడం ద్వారా పొలంలో మొలకలు రానందున అతను అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో కేసు వేయడం జరిగింది. అగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ వాళ్లు రైతుకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చినప్పటికి, వాళ్లు పై స్థాయిలో మళ్లీ పిటీషన్‌ను వేయడం జరిగింది. వీళ్లంతా మల్టీనేషనల్ కంపెనీలను పెట్టుకొని లాబియింగ్ చేసుకుంటూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. గతంలో దీనికి సంబంధించి కేంద్రంలో 1966–1968వ సంవత్సరంలో విత్తన కల్తీ నియంత్రణ చట్టం ఏర్పడింది. ఇది 1983వ సంవత్సరంలో మార్పులతో కంట్రోల్ ఆర్డర్ పేరుతో అమలులోకి వచ్చింది. దీని ప్రకారం వాళ్లు ఒక స్థాయి నుంచి మరో స్థాయికి అపీల్ చేసుకుంటూ కాలయాపన చేయడం జరిగింది. గత శాసనసభలో నేను ఈ విషయం గురించి మాట్లాడితే డిప్యూటీ సి.ఎమ్. మహ్మద్ మహమూద్ అలీ గారు దాన్ని చట్టం చేస్తామని చెప్పడం జరిగింది. దాదాపు ఒకటిన్నర సంవత్సరం అయింది. దాన్ని ఇంకా అమలు చేయలేదు. దాన్ని అమలు చేస్తే ప్రైవేట్‌గా, మైక్రో ఫైనాన్స్ ద్వారా అప్పులు తీసుకున్న రైతులు ఒక పిటీషన్‌ను పెట్టుకునే వెసులుబాటు ఉంటుంది. గౌరవ మంత్రిగారు మీరు రైతు బిడ్డ కాబట్టి దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మనం శాసనసభలో చట్టం చేసిన తర్వాత కూడా దాన్ని అమలు పరచనందు వల్ల రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి, మైక్రోఫైనాన్స్ సంస్థల నుంచి పెద్దఎత్తున అప్పులు తీసుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తాండూర్ నియోజకవర్గంలో పెద్దెమ్ముల మండలంలో వరి పంట చేతికి రాక రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇలాంటి సంఘటనలు చాలా ఉన్నాయి కాబట్టి, సత్వరమే చట్టాన్ని అమలు చేయాలి. మీరు గతంలో ఆర్డినెన్స్ తీసుకొస్తామన్నారు. కానీ, తేలేదు. ఇప్పుడు శాసనసభలో అయినా వెంటనే ఆర్డినెన్స్‌ను తీసుకొని రావాలని కోరుతున్నాను. రైతులకు గిట్టుబాటుధర లేనప్పుడు ఏ విధంగా స్టెబిలైజేషన్ ఫండ్‌ను ఇవ్వాలనుకున్నామో, అందులో నుంచి అయినా కొంత ఉపశమనం కలిగే విధంగా ఈ రైతులకు వెంటనే డబ్బులు ఇచ్చే విధంగా ఒక ప్రక్రియ ప్రారంభించాలని నేను గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. విత్తన భాండాగారం గురించి కూడా మంత్రిగారు కొంచెం వివరంగా చెప్పాలని కోరుతున్నాను. మన తెలంగాణ రాష్ట్రాన్ని మన దేశానికే విత్తన భాండాగారం చేస్తామని ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు. ఎక్కడెక్కడ విత్తన భాండాగారం క్రింద మీరు ల్యాండ్స్ అక్వైర్ చేసి రైతులకు ప్రోత్సాహకంగా ఏమి ఇస్తున్నారు, ఎప్పటి వరకు ఇస్తారో కూడా చెప్పాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస్‌రెడ్డి:–** గౌరవ సభ్యులు రామ్మోహన్‌రెడ్డి గారు ఇచ్చిన సూచన ప్రకారంగా నకిలీ విత్తనాలను అమ్మే వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవడానికి పి.డి.యాక్ట్ సవరణ ఇటీవల క్యాబినెట్‌లో ఆమోదించాము. ఆర్డినెన్స్ ఇప్పుడు అమలులో ఉన్నది. అట్టి ఆర్డినెన్స్‌ను ఈ శాసనసభలోనే చట్ట రూపంలో తీసుకొని వచ్చి నకిలీ విత్తనాలను అమ్మే వ్యక్తులను పూర్తిగా ఏరివేసి రైతుకు అండంగా ఉంటాము. ఈ మధ్య ఆర్డినెన్స్‌ను వేసిన తర్వాత ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశాము. ఇందులో వ్యవసాయశాఖ అధికారులతోపాటు పోలీసు డిపార్ట్‌మెంట్, సీడ్ కార్పొరేషన్ వ్యక్తులు, సీడ్ సర్టిఫికేట్ ఏజన్సీ అధికారులు, కలిసి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 50 టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అమ్మే వారిని పూర్తి స్థాయిలో ఏరివేసే కార్యక్రమం కొనసాగుతుంది. గౌరవ సభ్యులు రామ్మోహన్‌రెడ్డిగారు వివరించినట్లుగా 2017 సంవత్సరంలో రెండు లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల నకిలీ పత్తి విత్తనం ప్యాకెట్లను పట్టుకొని వాటిని సీజ్ చేశాము. ఇద్దరి మీద పిడియాక్ట్‌ను నమోదు చేశాము. 6ఏ క్రింద 49మంది పై కేసు బుక్ చేశాము. ఐపిసి 420క్రింద 44మంది అరెస్ట్ చేశాము. 37మంది లైసెన్స్‌లను క్యాన్సిల్ చేశాము. ఎక్కడ కూడా ఇటువంటి వ్యక్తులు ఉన్నా సహించేది లేదు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులు ఎవరైనా సరే వారి మీద చర్య తీసుకుంటాము. నష్టపోయిన రైతాంగానికి కొంత నష్టపరిహారం కల్పిస్తే బాగుంటుందని సభ్యులు అన్నారు. విత్తన చట్టం అనేది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది. వారు చెప్పినట్లుగా 1966 సంవత్సరంలో ఈ చట్టాన్ని పాస్ చేశారు. 2004వ సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినప్పటికీ, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నది. 2007లో రాష్ట్ర ప్రభుత్వం పత్తి విత్తనం పై చట్టం తీసుకొని వచ్చింది. దాని ప్రకారం ఈ మధ్యకాలంలో ఎక్కడైతే రైతులు పంటలు నష్టపోయారో ఆ కంపెనీ దగ్గర నుంచి కూడా నష్టపరిహారం రైతులకు ఇప్పించడం జరిగింది. ఆ విధంగా ఇంతవరకు 3675మంది రైతులకు రెండు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల రూపాయల నష్టపరిహారాన్ని ఇప్పించాము. ఇకముందు కూడా ఈ యొక్క నకిలీ విత్తనాలకు సంబంధించి ఈ సభలోనే చట్టం తీసుకొని వచ్చి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము.

## పంట నష్టాల నివారణ

ప్రశ్న నెం.59 (3002)

**శ్రీ వెంకటరావు జలగం (కొత్తగూడెం):–** గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) వన్య ప్రాణుల వల్ల పంట నష్టాలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి;

ఆ) రైతులకు రాబడి నష్టాన్ని తగ్గించడానికి ప్రారంభిస్తున్న చర్యలేమిటి;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి ?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి):–** అ) ఎ–అనుబంధంలో వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ) అవునండీ.

అ) క్షేత్ర, గృహసందర్శన, శిక్షణలు, ప్రదర్శనలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వంటి వివిధ మార్గాల ద్వారా క్రమం తప్పకుండా రైతులకు తగు సలహాలు ఇవ్వడమవుతున్నది.

**అనుబంధం –ఎ**

**వన్య ప్రాణుల వల్ల పంట నష్టాలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు.**

ఎస్‌డిఆర్ఎఫ్ (రాష్ట్ర విపత్తు సహాయ నిధి) క్రింద వన్య ప్రాణుల వల్ల పంట నష్టాలు వర్తింపు కాదు. కావున వన్యప్రాణుల వల్ల జరిగిన నష్టాలను వ్యవసాయశాఖ మదింపు చేయదు. అయితే, వ్యవసాయశాఖ, వివిధ యజమాన్య పద్ధతులను తెలియజేస్తున్నది. అడవి పందులు, ఇతర వన్య ప్రాణుల వల్ల పంట నష్టాలను నియంత్రించడానికి రైతులు ఈ పద్ధతులను పాటిస్తున్నారు. సదరు ప్రాణుల నియంత్రణకు సరైన అవగాహనను కల్పించడానికి రైతుల శిక్షణ కేంద్రాలు (ఎఫ్‌టిసిలు)లో నిర్వహించడమవుతుంది.

పంటలకు నష్టాలు కలిగించే అడవిపందులు, కోతులు మున్నగువంటి వన్యప్రాణుల నియంత్రణకు దేశీయ పద్ధతులను రైతులు అనుసరిస్తున్నారు.

**అనుసరించే స్థానిక పద్ధతులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

1. స్థానిక పందుల వల ద్రవ్యాన్ని పిచికారి చేయడం
2. పొలాల చుట్టు వినియోగించిన రంగు చీరల ఏర్పాటు
3. పొలాల చుట్టు వెంట్రుకలను గుత్తిగా వేయడం
4. పిడకలను కాల్చడం
5. సల్ఫర్, పందినూనె విశ్రమంలో ముంచిన కొబ్బరి త్రాళ్ల ఏర్పాటు
6. పంట చుట్టు ముళ్లపొదలు, జీరోఫైట్స్ నాటడం
7. మంట ద్వారా శబ్దాన్ని, వెలుతురును సృష్టించడం
8. అడవి పందులను భయపెట్టడానికి సంప్రదాయిక స్థానిక కుక్కల వినియోగంతోపాటుగా ప్రాణుల నియంత్రణకు రసాయన పద్ధతుల వినియోగం మరియు అటవీ శాఖకు తెలియజేయడం.

**శ్రీ జలగం వెంకట్రావు:–**అధ్యక్షా, ఈ విషయంపై అనేకసార్లు మనం శాసనసభలో మాట్లాడుకోవడం జరిగింది. రైతాంగానికి పెద్దఎత్తున ఉత్పాదకతను పెంచాలనే ఉద్దేశంతో, ప్రభుత్వంలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేయాలి. హార్టీకల్చర్‌ని ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని అనేక స్టెప్స్ తీసుకుంటున్నారు. డ్రిప్‌కు సబ్సిడీ ఇచ్చారు. ఇవన్నీ బ్రహ్మాండంగా ఉన్నాయి కానీ, ఏజన్సీ ప్రాంతాల్లో అడవి పందులు, కోతులు ఎక్కువగా ఉండడం వల్ల రైతులు పంటను నష్టపోతున్నారు. దీనికి సంబంధించి ఒక ఎస్టిమేషన్ కావాలి. ఏ ఏరియాల్లో ఎక్కువ ఉన్నాయి, ఎక్కడ డ్యామేజ్ జరుగుతున్నదీ, డ్యామేజ్ నివారణ కోసం చేపట్టాల్సిన చర్యలేమిటని స్టడీ చేయాలి. డ్యామేజ్ నివారణ కోసం గతంలో కోతులను తరమడానికి కొండెంగలను ఏర్పాటు చేశారు. అలా కాకుండా సైంటిఫిక్‌గా ఏదైనా ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఇక్రిశాట్‌లో పక్షుల బెడద ఉందని ఎయిర్‌గన్స్ పెట్టారు. ఎయిర్‌గన్‌కు అవి అలవాటైపోయి కరెక్ట్ టైమ్‌కి అవి లేచి వెళ్లిపోతున్నాయి. ఆ విధంగా అక్కడ ఆ ఇబ్బందిని దూరం చేయలేకపోతున్నారు. ఈ మధ్య క్షుణ్ణంగా రీసర్చ్ చేసి force in zona pellucida అనే కొత్త బయోలాజికల్ డ్రగ్‌ను కనుక్కోవడం జరిగింది. బయోలాజికల్ డ్రగ్ ఉపయోగించి వాటిని నివారించవచ్చును. ఈ మందును పరిశోధన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నది. హైదరాబాద్‌లో బయోజెనిటిక్స్ కోసం ప్రభుత్వంలో రీసర్చ్ ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయి, ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయ నేతృత్వంలో ఒక కమిటీని వేసి, దానికి రీసర్చ్ ఫండింగ్ ఇచ్చి అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుంచి నిధులు ఇచ్చి దానితోపాటు మన ఇండియన్ హ్యూమనాటిక్స్ వంటి సంస్థలను ఉపయోగించుకొని రీసర్చ్ చేస్తే బాగుంటుంది. ఈ మందు ప్రస్తుతం ఇంపోర్ట్ చేసుకోవాలంటే ఇంపోర్ట్ డ్యూటీస్ అవన్నీ కలిపి దాదాపు 6వేల రూపాయలు ఖర్చు అవుతుంది. చాలా మందితో నేను మాట్లాడితే మనకున్న రీసెర్చ్ ఫెసిలిటీలను వినియోగించుకొని చేస్తే దాదాపు వంద రూపాయలకు ఈ మందు వస్తుందని చెప్పారు. ఆ విధంగా చేస్తే ఆటోమెటిక్‌గా పాపులేషన్ కంట్రోల్ అవుతుంది. దాని ద్వారా వైల్డ్ లైఫ్ ఏరియాల్లో కాకుండా గ్రామాల్లో , పట్టణాల్లో ఎక్కడైతే బెడద ఉందో ఆ బెడద ఉన్న ప్రాంతాల్లో దీన్ని వినియోగించుకుంటే ఆటోమెటిక్‌గా పాపులేషన్ వచ్చే మూడు సంవత్సరాల్లో కంట్రోల్‌కి వస్తుంది. దీని ద్వారా రైతులకు ప్రొడక్టివిటీ పెరుగుతుంది, రైతులకు రావాల్సిన డబ్బులు నాశనం కావు. ప్రస్తుతం ఆ ఇబ్బందిని దూరం చేయడానికి రైతులకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను. మేము మోడల్ ఫామ్స్‌ను కెవికె కొత్తగూడంలో పెట్టడం జరిగింది. మంత్రిగారు దాని ఫౌండేషన్ స్టోన్ కార్యక్రమానికి వచ్చారు. ఇలాంటి కెవికేలను వినియోగించుకొని ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో అక్కడి ఫార్మర్స్‌కి ఇది మోడల్ బ్లాక్

క్రింద తేవాల్సిన అవసరం ఉన్నది. మోడల్ బ్లాక్స్ తేవడానికి వెయిట్ చేయకుండా ఈ సంవత్సరం వచ్చే మూడు నాలుగు నెలల్లో ట్రైయల్ ప్లాన్స్ చేయించి ఎక్స్‌పర్మెంట్ మొదలుపెడతారా? మొదలు పెట్టడానికి చేసే చర్యలేమిటి, దానికి ఇచ్చే ఫండ్స్ దానితోపాటు రీసర్చ్ కోసం ఏ విధంగా నిధులను అలకేట్ చేయబోతున్నారు? దీనికోసం ఒక స్పెషల్ మీటింగ్‌ను ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

11.30 ఉ. **శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:-** అధ్యక్షా, జలగం వెంకట్రావు గారు చాలా మంచి సూచనలిచ్చారు. అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్న గ్రామాలలో కోతుల, పందుల బెడద ఎక్కువగా ఉంది. ఇది వరకూ ఒక సామెత ఉండేది. కోతులు వచ్చి ఇళ్ల పెంకులు తీసి వేస్తే కొండెంగలను తీసుకొచ్చేవారు. అప్పుడు కోతులు వాటిని చూసి పారిపోయేవి. ఇప్పుడు అవి రెండూ ఫ్రెండ్స్ అయిపోయాయి. నా జోలికి నువ్వు రాకు, నీ జోలికి నేను రాను అని అనుకుంటున్నాయి. ఇది వరకూ అడవి పందులను చంపితే నేరం అధ్యక్షా. ఇప్పుడు అటవీ శాఖా నిబంధనల ప్రకారం అడవి పందులను షూట్ చేయవచ్చు. మెదక్ జిల్లాలో హంటర్స్ అడవి పందులను చంపేశారు. పంట నష్టం చేస్తున్న అడవి పందులను చంపిన వారిపై ఇప్పుడు ఎలాంటి కేసులు లేవు. గతంలో కేసులుండేవి, ఇప్పుడు లేవు. పంటలకు నష్టం వాటిల్లకుండా పొలాల్లో రంగుచీరలను కట్టడం, పిడకలను కాల్చడం వంటివి చేస్తుంటారు. వెంకట్రావు గారు మంచి సలహా చెప్పారు. పంటలను అడవి పందుల నుండి రక్షించడానికి సోలార్ ఫెన్సింగ్ ....

MR. SPEAKER:- Question Hour is over. The remaining questions are postponed.

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

1. ముస్లిమ్‌లకు బీసీ (ఈ) రిజర్వేషన్ క్రింద నాలుగు శాతం మతపరమైన రిజర్వేషన్‌ను రద్దు చేయాలని, బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని, బీసీ కులాలు ఫెడరేషన్‌లు, కార్పొరేషన్లు పనిచేయడానికి నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీ జి. కిషన్ రెడ్డి గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడం జరిగింది.

2. నేరెళ్ల మరియు ఇతర ప్రాంతాలలో ఎస్సీ,బీసీలపై జరిగిన దాడులను గురించి చర్చించాలని కోరుతూ శ్రీ సండ్ర వెంకటవీరయ్య గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడం జరిగింది.

3. అటవీ శాఖకు సంబంధించి వైల్డ్ లైఫ్ పరిధిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలని శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడం జరిగంది.

## అర్జీల సమర్పణ

**శ్రీ సిహెచ్. రమేష్ :-** అధ్యక్షా, నా నియోజకవర్గంలోని కతలాపూర్, మేడిపల్లి మండలాలు జగిత్యాల జిల్లాలో ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో గణనీయమైన మామిడి పంట ప్రతి సంవత్సరం పండుతోంది. ఆంధ్రా ప్రాంతంలోని నూజివీడు కంటే ఎక్కువ పంట ఈ ప్రాంతంలో పండుతోంది. అక్కడ ప్రాసెసింగ్ యూనిట్స్ లేవు. మూడు మాసాలలో పెద్దఎత్తున మామిడి పంట వస్తుంది కావున ఆ పంటకు నష్టం జరిగే ప్రమాదం ఉంది. కతలాపూర్, మేడిపల్లి చిన్న, సన్నకారు రైతుల కోసం జగిత్యాల ప్రాంతంలో ప్రాసెసింగ్ యూనిట్ కావాలి. పార్లమెంట్ సభ్యురాలు కవిత గారు...

(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది)

( పిటీషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దుబ్బాక):-** మా దుబ్బాక నియోజకవర్గంలో రామున్నపేట మండల కేంద్రంలోని పీహెచ్‌సీలలో వైద్యులు లేక ఇబ్బంది కలుగుతోంది. వాస్తవంగా అక్కడ ప్రసవాలు, ట్రీట్‌మెంట్ కూడా సరిగ్గా జరగడం లేదు. వైద్యులు తప్ప మిగతా సిబ్బంది ఉన్నారు. లక్షలాది రూపాయలు మనం వెచ్చిస్తున్నాము. డాక్టర్ లేకపోవడం దురదృష్టకరం. కేసీఆర్ కిట్స్ కూడా అక్కడ ఇవ్వలేకపోతున్నాము. దయచేసి వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నాము.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి అందచేశారు)

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):-** అధ్యక్షా, ఇది ఆనరబుల్ మినిస్టర్ ఫర్ లేబర్ అండ్ హోమ్ ఎఫైర్స్‌కి సంబంధించిన ఇష్యూ. ఖమ్మంలో దాదాపు అయిదు వేల మంది టూ వీలర్ మరియు కార్ మెకానిక్‌లకు సంబంధించిన ఇష్యూ ఇది. అసంఘటిత కార్మికులకు ఇచ్చే విధంగా అంటే, సదరు వ్యక్తి మరణిస్తే ఆరు లక్షల రూపాయలు, అంగవైకల్యం జరిగినట్లయితే అయిదు లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని జీఓ 20 మరియు జీఓ 60 లను జారీ చేయడం జరిగింది. ఆ జీఓలను మెకానిక్ కార్మికులకు కూడా వర్తింప చేయాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి :-** అధ్యక్షా, మా నియోజకవర్గంలోనే అత్యంత ముఖ్యమైన సబ్జెక్ట్. ఇది కడియం శ్రీహరి గారికి సంబంధించిన విషయం. కడియం శ్రీహరి గారు జిల్లాల వారీగా రెవ్యూ చేశారు. మా నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల కూడా లేదు. దానిపై సానుకూలంగా పరిశీలిస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది. దీనిపై అక్కడున్నటువంటి విద్యా సంఘాలు, NSUI, SFI వారు అందరూ రిప్రజెంటేషన్ ఇచ్చారు.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ జి. విఠల్ రెడ్డి (ముథోల్):-** అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌తోబాటు పిటిషన్స్ కూడా తీసుకోవడం స్టార్ట్ చేసినందుకు ధన్యవాదాలు. మా దగ్గర గడ్డెన్న సుద్దవాగు ప్రాజెక్టు ఉంది. దాన్ని డిజైన్ చేసినప్పుడు బైంసా టౌన్‌కి వాటర్, అదే విధంగా అక్కడ 14 ఎకరాలకు సాగునీరు కల్పిస్తామన్నారు. ఈ మధ్య రెండు, మూడు సంవత్సరాల నుండి 245 హ్యాబిటేషన్స్‌కు తాగునీటిని కూడా ఇస్తున్నారు. దాని వల్ల ఇరిగేషన్‌కు చాలా ఇబ్బంది కలుగుతోంది. ఇరిగేషన్‌కి వాటర్ ఉండడం లేదు కాబట్టి ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంలో కాళేశ్వరం ప్రాజెక్టు నుండి పోచంపాడు ద్వారా గడ్డెన్న సుద్దవాగు ప్రాజెక్టుకు పైప్‌లైన్ ద్వారా నీటిని అందించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆర్. రవీంద్రకుమార్:-** అధ్యక్షా, ఇది గిరిజన సంక్షేమానికి సంబంధించి అంశం. నల్గొండ జిల్లాలో ఆరు మామూలు హాస్టల్స్‌ను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయడం జరిగింది. అందులో 72 మంది గిరిజనులు పార్ట్ టైమ్ టీచర్లుగా, అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేస్తున్నారు. వారికి నెలకు కేవలం అయిదు వేల రూపాయల జీతాన్నిస్తున్నారు. వారి పరిస్థితి దారుణంగా ఉంది. ఉపాధిహామీ పథకంలో పనిచేసే వారికింటే జీతం తక్కువగా ఇస్తున్నారు. మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్నారు. వారిని సీఆర్‌టీలుగా కన్వర్ట్ చేస్తే బాగుంటుంది.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు:-** అధ్యక్షా, నేను మాట్లాడే అంశం ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించినది. మా పినపాక నియోజకవర్గంలో సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ప్రాజెక్ట్ సీతారాం ప్రాజెక్ట్ పనులు నా నియోజకవర్గం అశ్వాపురం మండలం నుండిమొదలవుతోంది. జగ్గారం, తుమ్మలచెరువు , అశ్వాపురం గ్రామ పంచాయతీలలో సీతారాం ప్రాజెక్ట్‌పైన ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి నీళ్లివ్వాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**డా.జి. చిన్నారెడ్డి:-** నేను ప్రస్తావించబోయే అంశం వ్యవసాయశాఖామాత్యులకు సంబంధించినది. ఉద్యానవన శాఖలో వెయ్యి హెచ్‌ఈఓ పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రతి పర్యాయం చెప్పడం జరుగుతోంది. చాలా మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, కాని భర్తీ మాత్రం చెయ్యడం లేదు. మన రాష్ట్రంలో పది లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలున్నాయి. హైదరాబాద్ చుట్టూ కూడా మనం చాలా పెద్దఎత్తున కూరగాయలు పండించాలని, వెజిటబుల్ హబ్‌గా రాష్ట్రాన్ని తయారుచెయ్యాలని చాలా కాలంగా మాట్లాడుతున్నాము.

**11.40 ఉ.** కానీ అలాంటి చర్యలు ఏమీ జరగడం లేదు. చదువుకున్న నిరుద్యోగ యువకులను మనం ఉద్యానశాఖలో నియమించగలిగితే వారికి మేలు చేసినట్లు అవుతుంది కాబట్టి వీలైనంత త్వరగా వారి నియామకాలు చేపట్టాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, ఇది అటవీ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. అటవీ శాఖలో, బేస్ క్యాంపుల్లో, చెక్ పోస్టులలో సుమారు 2వేల ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు చెందిన గిరిజన యువకులు పనిచేస్తున్నారు. వారికి కేవలం నెలకు రూ.6,400 మాత్రమే చెల్లిస్తున్నారు. వారు కొన్నిసార్లు క్రూర మృగాల బారిన పడి వారు చనిపోతున్నారు. వారికి నెలకు ఇచ్చే వేతనం చాలా తక్కువగా ఉన్నది. కాబట్టి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం కింద కనీసం రూ.15వేలు నెలకు చెల్లించడంతోబాటు వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆరూరి రమేష్:-** అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖా మంత్రి గారికి సంబంధించిన అంశం. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి పోవాల్సిన అంశం. వరంగల్ కార్పోరేషన్ గ్రేటర్ వరంగల్ కావడానికి 42 గ్రామాలను కలపడం జరిగింది. ఆ 42 గ్రామాలు 200 శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే గ్రామాలు. సాదా బైనామా కింద గతంలో భూములు కొనుగోలు చేస్తే ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక బ్రహ్మాండమైన కార్యక్రమం కింద రెవెన్యూ శుద్ధి కార్యక్రమం జరుగుతున్నది. ఆ విలీనమైన గ్రామాలు గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్‌లో కలపడం వల్ల వారికి సాదా బైనామా వర్తింపచేయకపోవడం వలన ఆ గ్రామాల రైతాంగం కలవరపడి చాలా ఇబ్బందికరమైన పరిస్థితిలో ఉన్నారు. తమరి ద్వారా రెవెన్యూ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్‌లో కలిసిన 42 గ్రామాలకు సాదా బైనామా వర్తింపజేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్:-** అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం గౌరవ నీటిపారుదల శాఖ మంత్రి గారికి సంబంధించినది. సమైఖ్య రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టు కట్టినప్పుడు బ్యాక్‌వాటర్ వల్ల మునిగిపోయిన గ్రామాల నిర్వాసితులందరికీ ఉద్యోగాలు ఇస్తామని జి.ఓ.నం. 98ను 1986లో తెచ్చారు. ఆ తరువాత అనేక రకాల విజ్ఞప్తులు, ఆందోళనలు, పోరాటాలు చేశాము. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీశైలం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నా ఆలంపూర్ నియోజకవర్గం, వనపర్తి నియోజకవర్గం, కొల్లాపూర్ నియోజకవర్గాలకు చెందిన గ్రామాల్లోని 2వేల కుటుంబాలతో చర్చించి వారి కష్టసుఖాలను అధిగమించడానికి గౌరవ మంత్రి హరీష్‌రావు 2014లో ఇంకొక జి.ఓ.నెం. 68ను తెచ్చారు. ఈ విషయం ఇక్కడ ఉండే సీనియర్

శాసనసభ్యులందరికీ తెలుసు. ఈ విషయం ఈ శాసనసభలో అనేకసార్లు ప్రస్తావనకు వచ్చినప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. గత ముప్ఫై సంవత్సరాలు ఉద్యోగం కోసం తిరిగి వారి వయోపరిమితి కూడా దాటిపోతున్నది. కాబట్టి వెంటనే చర్యలు చేపట్టి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, ఇది గౌరవ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారికి సంబంధించినది. రాష్ట్ర విభజనకంటే ముందు కొంత మంది తెలంగాణ విద్యార్థులు ఆంధ్ర ప్రాంతంలో ఇంజనీరింగ్, నూజివీడు, బాసర ట్రిపుల్ ఐటిల్లో చదువుకోవడం జరిగింది. వారు ఫైనల్ ఇయర్ పూర్తిచేసుకొని సర్టిఫికేట్ తీసుకునే టైంలో రాష్ట్ర విభజన కావడం వల్ల వారికి ఫీజు రీయింబర్స్‌మెంటు ప్రభుత్వం చెల్లించనందున ట్రిపుల్ ఐటిలో చదువుకున్న 60 మందికిపైగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు అందక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మా సత్తుపల్లి నియోజకవర్గం ఆంధ్ర బార్డర్‌లో ఉండటం వల్ల ఎక్కువ మంది ట్రిపుల్ ఐటి నూజివీడు, ఇడుపులపాయలో విద్యను అభ్యసించడం జరిగింది. అలాగే విజయవాడలోని ఇంజనీరింగ్ కాలేజీలలో కూడా కొంతమంది విద్యార్థులకు సీట్లు వచ్చాయి. ఫైనల్ ఇయర్ ఫీజు ప్రభుత్వం చెల్లించనందున, ఆ కళాశాలల యాజమాన్యాలు వారికి సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వలన చాలామంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్నా, ఉద్యోగం చేయాలన్నా చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ విషయంపై రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో చర్చించినట్లుగా పత్రికలలో చూశాం. కాబట్టి కడియం శ్రీహరి గారు ఈ సమస్యను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ ప్రాంత విద్యార్థుల చివరి సంవత్సరం ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు వెంటనే చెల్లించి వారికి సర్టిఫికెట్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** అధ్యక్షా, ఇది బి.సి వెల్ఫేర్ శాఖకు సంబంధించిన అంశం. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నది. ముఖ్యమంత్రి గారు ఇటీవల ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు, జైన్స్‌కు, బి.సిలో ఇ గ్రూపుకు, సి గ్రూపుకు అంటే కేవలం నాన్ హిందూస్‌కు మాత్రమే ఇచ్చి హిందువులకు మాత్రం ఇవ్వనటువంటి భావజాలం ఇక్కడ వచ్చింది. కాబట్టి బి.సిలలో ఉన్న అన్ని గ్రూపులకు టోటల్ ఫీజు చెల్లించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది విద్యార్థులకు టోటల్ ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత లేకపోవడం వలన ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు వచ్చినప్పటికీ వాటిని వదిలేసుకుంటున్నారు. సిబిఐటిలో 1 లక్షా 20వేల రూపాయలు ఉంటే వాసవి కళాశాలలో 1 లక్షా 60వేల రూపాయలు ఫీజు ఉన్నది. ప్రభుత్వం రూ.35వేలు ఇస్తే మిగతా ఫీజు చెల్లించలేక చాలామంది బిసి కులాలకు చెందిన విద్యార్థులు సీట్లు వదిలేసుకుంటున్నారు. బి.సిలలో కూడా అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన వడ్డెరలు, రజకులు, బెస్త, కమ్మరులు, కుమ్మరులు, నాయీ బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులు వంటి కులాలకు చెందిన విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మెరిట్‌లో సీట్లు వచ్చినా సీట్లు వదిలేసుకుంటున్నారు. కాబట్టి వీరందిరికీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించినప్పటికీ అదనంగా రూ.70 కోట్లకంటే ఎక్కువ ఖర్చు కాదు. గతంలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రిగారు తప్పనిసరిగా ఇస్తానని మాట ఇచ్చారు. కాబట్టి బి.సి మెరిట్ విద్యార్థులకు టోటల్ ఫీజు ప్రభుత్వం చెల్లించడానికి చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను. గతంలో ఈ స్కీం అమలులోకి తెచ్చినప్పుడు కూడా టోటల్ ఫీజు ప్రభుత్వమే చెల్లించేది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

## ప్రకటన

## ప్యానెల్ ఛైర్మన్ నియామకం గురించి

MR.SPEAKER:- I am to announce to the House that I have nominated the following Members to the panel of the Chairpersons for the VIII Session:

Sri Bajireddy Goverdhan

Sri D.S. Redya Naik

Smt. Konda Surekha

Dr. J. Geeta Reddy

MR. SPEAKER:- The House is adjourned for 15 minutes Tea-break.

(The House, then adjourned at 11-47 a.m.)

12.10 మ. (The House re-assembled at 12.15 P.M. with the Hon'ble Speaker in the Chair)

## లఘు చర్చ

## కె.సి.ఆర్. కిట్ల గురించి

MR.SPEAKER:- Now, we will take up Short Discussion on "KCR Kits".

**శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్):-** అధ్యక్షా, మంచి సబ్జెక్టు గురించి మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు మీకు మరియు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. ఎన్నికల సమయంలో సాధారణంగా ఏ పార్టీలైనా వాగ్దానాలతో కూడిన

మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వెళ్తాయి. ఆ మేనిఫెస్టోను చూసి ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. ఆవిధంగా ఎన్నుకోబడ్డ చాలా ప్రభుత్వాలు ఆ మేనిఫెస్టోను మరిచిపోయి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రక్కన పెట్టి మళ్లీ ఎన్నికలకు పోయే సమయానికి ప్రజలు దానిని గుర్తించి ఆ ప్రభుత్వాలను గద్దె దింపే కార్యక్రమం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అదే పద్ధతిలో కేసీఆర్ గారు ఒక పోరాట నాయకుడిగా, రాష్ట్రమంతటా పర్యటించిన సందర్భంలో ఎన్నో ప్రజా సమస్యలు, ఆలోచనలు వారి దృష్టికి రావడం మనందరికి తెలిసిన విషయమే. కేసీఆర్ గారు పోరాటం చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మేము ఈ కార్యక్రమాలు చేస్తాము. తెలంగాణ రాష్ట్రం వస్తే దీనిని సాధించుకోవచ్చని, తెలంగాణ రాష్ట్రం వస్తే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన పదే పదే చెప్పడం జరిగింది.

మన రాష్ట్రసంపదను ఆంధ్ర ప్రదేశ్‌వాళ్లు దోచుకు పోతున్నందున మన తెలంగాణ ఎప్పుడూ కూడా వెనకబడే ఉంటుందని పదే పదే చెప్పారు. నేను 1999వ సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నాను. 1999వ సంవత్సరంలో ఎంపిపిగా, రెండు సార్లు టిడిపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా, కాంగ్రెస్ పార్టీ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నాను. ఈసారి అధికార పార్టీ టిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్నాను. ఇన్ని ప్రభుత్వాలు ఎన్నికలకు వెళ్లినప్పుడు మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాల అమలు విషయానికి వచ్చినప్పుడు ఏ ప్రభుత్వం కూడా కనీసం 50 శాతం వాగ్దానాలను కూడా పూర్తి చేయలేదని చెప్పక తప్పదు. ఈరోజు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వాగ్దానాలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్న విషయాన్ని భారతదేశమే కాకుండా, ప్రపంచ దేశాలన్నీ తెలంగాణ వైపుకు చూస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని చెబుతున్నాను.

కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమే కాదు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని కూడా చెప్పవచ్చు. తెలంగాణలో ఏ కార్యక్రమం తీసుకున్నా ఆ వెనువెంటనే చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర ప్రదేశ్‌లో ఆ కార్యక్రమాన్ని అమలు చేయడాన్ని మనందరం చూస్తున్నాము. ఇక్కడ ఒక పథకం ప్రవేశ పెట్టగానే అక్కడ వారొక పథకాన్ని చేపట్టి, దానికో పేరు పెట్టి ప్రజల్లోకి తీసుకుపోతున్నారంటే కేవలం దానికి స్ఫూర్తి కేసీఆర్ గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. పూర్వ కాలంలో ఇంట్లో ఏదైనా కార్యక్రమం జరుగుతుందటే అమ్మమ్మ వాళ్లు, మేనమామలు వారికి లాంఛనంగా సహాయం చేయడం, పెట్టిపోతలు పెట్టి కుటుంబానికి అండగా ఉండేవారు. కానీ, వస్తున్నకొద్దీ విలువలు తగ్గిపోయి, ఒకరిపై ఒకరికి ప్రేమలు తగ్గిపోయి ఇలాంటి సంస్కృతులన్నీ మరిచిపోతున్న ఈ తరుణంలో కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఇటువంటి విలువలను ప్రజలకు చూపించే కార్యక్రమాలను పథకాల రూపంలో తీసుకువస్తున్నారని చెప్పడానికి నిజంగా గర్వ పడుతున్నాను. మేనమామ లాగా, తాత లాగా, తోడబుట్టిన అన్న లాగా, ఎన్నోరకాల కార్యక్రమాలు ముఖ్యమంత్రిగారు ఈ రోజు ప్రజల్లోకి తీసుకువెళ్తున్న విషయాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఉన్నది.

**12.20 మ.** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కే.సి.ఆర్. గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం, ముఖ్యంగా నిరుపేద మధ్య తరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా మన ముఖ్య మంత్రి గారు ఎన్నో ప్రభుత్వ పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రవేశపెట్టిన పథకాల్లో ముఖ్యంగా చెప్పుకోదగ్గది కే.సి.ఆర్. కిట్స్. ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ప్రతి పథకం కూడా తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచిపోయే పథకమే అని చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ పథకాలన్నీ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలబడేవే. ఇదే సభలో రైతుల గురించి చర్చ జరిగింది. రైతులు సుభిక్షంగా ఉండే విధంగా ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టి, ఆ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం మీకు అండగా ఉంది అనే ఒకమెసేజ్‌ను ప్రజలకు పంపే విధంగా పని చేయడం జరుగుతోంది. ఆయన స్వయంగా రైతు బిడ్డ కాబట్టి, కోట్లాది రైతుల బాధలు తెలిసిన వ్యక్తిగా, వేలాది కోట్ల రూపాయలతో రైతు సంక్షేమమే ధ్యేయంగా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేస్తూ, రైతు ప్రభుత్వంగా ముందంజలో ప్రజలకు అండగా ఉంటూ ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. పంటను పండించి, పండిన సరుకును అమ్మి వచ్చిన సొమ్ముతో తిని పడుకోవడంతో రైతు జీవితం అయిపోదు. రైతుకు కూడా పిల్లల చదువులు, పెళ్లిళ్లు సక్రమంగా సాగాలంటే రైతు పండించిన పంటతో మాత్రమే అన్ని పనులు సాధ్యమయ్యే పరిస్థితి లేదు. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన పిల్లలకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలంటే ఎన్నో రకాల ఆర్థిక అవసరాలు ఉంటాయి. అటువంటి ఆర్థిక అవసరాలన్నింటిని గుర్తించి, ఏ పరిస్థితుల్లో ఎటువంటి అవసరం ఉంటుంది అనే విషయాలను కూలంకషంగా తెలుసుకున్న తరువాత వాటికి నివారణ చర్యలు చేపడుతూ, ప్రభుత్వ పరంగా కొన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు అండ దండగా ముఖ్యమంత్రి గారు ఉంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే మనకు వచ్చే నిధులతో మన అభివృద్ధి, సంక్షేమం కోసం మనమే కార్యక్రమాలను చేసుకోవచ్చు అని పదే పదే చెప్పిన ముఖ్యమంత్రి గారు అదే పద్ధతిని అమలు చేసే దిశగా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతూ, ప్రజల మన్ననలను, ఆశీర్వాదములను పొందుతున్న విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని చెప్పి పారిపోయే పరిస్థితులు ఉండేవి. కానీ, ఈరోజు మన ముఖ్యమంత్రి గారు వైద్య, విద్య రంగాలను ప్రత్యేక దృష్టితో చూస్తూ, అన్ని సంస్థలనూ అభివృద్ధి

చేస్తూ, నిరుపేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు అన్ని రకాల అవసరాలనూ కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకుంటూ ఆ కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నటువంటి ఘనత మన ముఖ్యమంత్రి గారిది. వారు తీసుకున్న నిర్ణయాలు గాని, ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గాని ప్రజలను ప్రభుత్వ సంస్థల వైపు అడుగులు వేయిస్తున్నాయి. ఒక కుటుంబంలో పాప పుడితే పాఠశాల కన్నా ముందు అంగన్‌వాడి కేంద్రంలో చేర్చాల్సి ఉంటుంది. గతంలోని అంగన్‌వాడి సెంటర్లలో చాలా నిర్లక్ష్య వైఖరి ఉండేది. కానీ, అప్పటి అంగన్ వాడి సెంటర్లకు ఇప్పటి అంగన్‌వాడి సెంటర్లకు చాలా తేడా ఉంది. గుడ్లు, పాలు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే విషయంలోనూ అధిక నిధులు కేటాయించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్న విషయం మనందరికీ తెలుసు.

అధికార పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు ఉన్న ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసే ఆలోచనలు కొన్ని ప్రభుత్వాలు చేస్తాయి. కానీ, మన ముఖ్యమంత్రి గారు ఇక్కడ అక్కడ అనకుండా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నియోజక వర్గం అభివృద్ధి చెందాలని చెప్పి ఎస్సీ, ఎస్టీ, బీ.సి., మైనారిటీలందరికీ ఉపయోగపడే విధంగా రెసిడెన్షియల్ పాఠశాలలను, రెసిడెన్షియల్ కళాశాలలను మంజూరు చేసి, లక్షలాది రూపాయలను ఖర్చు పెడుతున్నారు. ఇంజనీరింగ్ అయిపోయిన చాలా మంది విద్యార్థులు, విదేశీ చదువులకు వెళ్లడానికి డబ్బులు లేక చదువుకోలేకపోతున్నారు. అటువంటి వారందరికీ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ద్వారా లక్ష రూపాయలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల బిడ్డలను ఇతర దేశాలకు పంపిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి గారిది. పల్లెటూర్లలోని అమ్మాయిలకు 11, 12 సంవత్సరాలు వస్తే ఆ అమ్మాయి తల్లిదండ్రులకు గుండెల మీద కుంపటిలాగా అనిపిస్తూ ఉంటుంది. ఎదురు పడ్డ ప్రతి ఒక్కరూ ఏమయ్యా నీ బిడ్డకు పెళ్లి ఎప్పుడు చేస్తావు అని అడిగే పరిస్థితులు ఉన్నాయి. ఆడపిల్లలు చిన్న పిల్లలైనప్పటికీ వారిని పాఠశాలకు పంపించే పరిస్థితి ఉండేది కాదు. నేను ఎమ్.పి.పి. గా ఉన్నప్పుడు స్వయంగా చూసేదాన్ని. వాళ్ల చెల్లెలిని గాని తమ్ముడిని గాని ఇంటి వద్ద ఆడిస్తూ కూర్చునేవారు. పిల్లల్ని ఎందుకు పాఠశాలకు పంపించడంలేదని నేను వాళ్ల తల్లిదండ్రులను అడిగినప్పుడు, అమ్మాయిలు చదువుకుంటే ఏమి వస్తుంది, అమ్మాయి చదువుకుంటే అంత కన్నా ఎక్కువ చదువుకునే వాడిని తీసుకుని వచ్చి పెళ్లి చేయాలి, కట్నం కూడా ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం వస్తుంది, రేపు ఏమైనా ఉద్యోగం చేసి నాకు సంపాదించి పెడుతుందా అనే మాటలు అప్పుడు మాట్లాడేవారు. కానీ, ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అవకాశాలు, సౌకర్యాలు కల్పిస్తోంది కాబట్టి, అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను కూడా కళాశాలలకు పంపించి చదివిస్తున్నారు. ఆడ పిల్లలు తల్లిదండ్రులకు గుండెల మీద కుంపటి కాకూడదనే లక్ష్యంతోనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి అనే కార్యక్రమాలను ప్రవేశ పెట్టి, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని ఆడ పిల్ల పెళ్లికి ప్రభుత్వం రూ.75వేలు ఇస్తోంది. ఏ ప్రభుత్వమైనా కార్యక్రమాలను అమలు చేయాలన్నప్పుడు తప్పనిసరిగా కొన్ని రూల్స్, రెగ్యులేషన్స్ ఉంటాయి. అంతకు ముందు మైనారిటీ తీరని అమ్మాయిలకు కూడా పెళ్లి చేసే చరిత్ర ఉండేది. కానీ, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి అనే కార్యక్రమాలను ప్రవేశ పెట్టిన తరువాత ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్లి చేసే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ప్రవేశ పెట్టిన కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాలు కూడా రూపుమాపబడ్డాయి.

అమ్మాయి అత్తగారి ఇంటికి పెళ్లి డెలివరి అయిన తరువాత వచ్చే పరిణామాలను కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచించి, వాటిని పరిష్కరిస్తూ, కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం అనేది ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని చెప్పాల్సిన అవసరం ఉంది. అత్తా ఒక ఇంటి కోడలే. కోడలుగా ఉన్నప్పుడు తన అత్తతో బాధలు పడుతుంది. కానీ, తన ఇంటికి కోడలు రాగానే కోడలిని ఇబ్బంది పెట్టే కార్యక్రమం ఈరోజు వరకూ జరగడం అనేది పేపర్లలో గాని, వార్తల్లో గాని చూస్తూనే ఉన్నాము. అదే తన కూతురు అత్తగారి ఇంటికి వెళ్లినప్పుడు బాధ పడకుండా సంతోషంగా ఉండాలని అనుకుంటుంది. తన కూతురు గర్భిణిగా ఉన్నప్పుడు ప్రసవించడానికి తన ఇంటికి వస్తే మంచి భోజనం పెట్టి, కోడలిని మాత్రం వేరే చూపు చూడడం జరుగుతోంది. ఇటువంటివి జరగడం వలన తల్లీ, పిల్లల ఆరోగ్యం దెబ్బ తినడం వలన పుట్టిన పిల్లలు బ్రతకవచ్చు, బ్రతకకపోవచ్చు. ఇంకా పెద్ద ఇబ్బంది ఏమైనా వస్తే తల్లి కూడా మరణించే అవకాశం ఉంటుంది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య లక్ష్మి అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. గర్భిణి స్త్రీ గాని, పాలు ఇచ్చే తల్లి గాని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు గాని మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని ఇచ్చి వాళ్లకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి గారు ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గతంలో రోజు గుడ్డును ఇచ్చే వారు కాదు. కానీ, ఈరోజు ప్రతి రోజు గుడ్డును ఇవ్వాలని చెప్పడం జరిగింది.

**12.30 మ.**

అంతేకాకుండా గర్భిణీ స్త్రీలు గుడ్డును ఇంటికి తీసుకువెళ్లి తింటారో, తినరో అనే ఉద్దేశంతో, అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న న్యూట్రిషన్ ఫుడ్‌ను కేంద్రంలోనే భోంచేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చినందున, ఆ పద్ధతిని అవలంభించడం జరుగుతున్నదని తెలియజేస్తున్నాను. గతంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కువ మంది ప్రసవించేవారు. ప్రైవేటు ఆసుపత్రుల వారు చాలా వరకు అవసరం వున్నా, లేకపోయినా సిజేరియన్‌కి పోయేటటువంటి అవకాశాలు ఎక్కువగా వున్నందున, ఆపరేషన్‌ను వ్యాపారంగా చేసుకుని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అమాయకులైన గర్భిణిల వద్ద నుంచి పెద్ద మొత్తంలో దాదాపు రూ. 40 నుంచి 50వేలు ఖర్చు చేయించే పరిస్థితి వుంది. ప్రసవించిన అమ్మాయి తల్లిదండ్రులు ఈ బిల్లును కట్టాలి, పాపో, బాబో పుడితే

వారిని సంరక్షించాలి, అదేవిధంగా పెళ్లి చేసినప్పటి అప్పులు, ఈ అప్పులన్నీ తీర్చుకోలేని బాధాకరమైన పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలు వుండేవారు. కానీ ముఖ్యమంత్రి గారు ఈ అవసరాలను గుర్తించి, ఈ బాధలు లేకుండా వుండాలంటే, ఏమి చేయాలనే ఒక ఆలోచనతో సుదీర్ఘమైన చర్చ చేసిన తరువాత ఒక మంచి నిర్ణయం తీసుకుని కె.సి.ఆర్ కిట్‌ను ప్రవేశ పెట్టారు.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ఎంకరేజ్ చేస్తే, ఇటువంటి బాధలు తీరే అవకాశం వుంటుందనే లక్ష్యంతో కె.సి.ఆర్ కిట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ముఖ్యంగా దీనిని ప్రవేశ పెట్టడం వల్ల చాలా లాభాలు వున్నాయి. ప్రసవించిన తల్లి కానీ, నవజాత శిశువుల మరణాల సంఖ్య తగ్గి తల్లి, బిడ్డ క్షేమంగా వుండే అవకాశం వుంటుంది. అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరియన్ ప్రసవాలను తగ్గించడం వల్ల, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. నిరుపేదలను అప్పుల ఊబిలోంచి కూడా బయటకు తీసుకువచ్చే అవకాశం వుంటుంది. అదేవిధంగా మగబిడ్డ పుడితే రూ.12000, ఆడబిడ్డ పుడితే రూ.13000 ఇచ్చే కార్యక్రమంతో, ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు జోడించి పెట్టడం వల్ల, ఒకేసారి డబ్బులు ఇస్తే, తీసుకుని పెళ్లే అవకాశం వుంటుంది, కనుక దానికి కొన్ని రూల్స్, గైడ్‌లైన్స్‌ను పెట్టి, నెలలో ఒకసారి టీకాలు తీసుకున్న తరువాత, ఈ డబ్బును చెల్లించాలనే ప్రాతిపదికన నాలుగుసార్లు డబ్బును చెల్లించడం జరుగుతుంది. నాలుగుసార్లంటే, బిడ్డకు తొమ్మిది నెలల వయసు వచ్చేంత వరకు మొత్తం డబ్బును చెల్లించడం జరుగుతోంది. కె.సి.ఆర్ కిట్‌ను ప్రసవించిన అమ్మాయికి ఇవ్వడం జరుగుతుంది. కె.సి.ఆర్ కిట్‌ను పంపిణీ చేసిన రోజు, ఆసుపత్రుల్లో అక్కడ వారి మొహంలో ఆనందాన్ని చూస్తే చాలా చాలా సంతోషం కలిగింది. ఒక అమ్మాయి ఎంతో ఆర్ద్రతతో, నేను రెండవసారి గర్భం దాల్చాను, ఈ కిట్‌ను నాకు అందిస్తారా అని అడిగింది. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు వుంటే ఇవ్వరు, కానీ ఇద్దరు పిల్లలు వున్న వాళ్లందరికీ ఈ కిట్‌ని ఇస్తారని తెలియజేశాను. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ మాసంలో ప్రారంభించడం జరిగింది. కానీ, ఏప్రిల్ ఒకటవతేదీ కంటే ముందే కొంతమంది ప్రసవించి ఆసుపత్రుల్లో వున్న వారికి ఈ కిట్‌ను ఇస్తారా అని అడిగారు. ఇప్పటి వరకు ప్రసవమై, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే వారందరికీ కిట్స్‌ను ఇవ్వాల్సిందిగా, డి.ఎమ్. అండ్ హెచ్.ఓలను కోరగా, వారు కూడా సానుకూలంగా స్పందించి, ఈ కిట్స్‌ను ఇవ్వడం జరిగింది.

ముఖ్యమంత్రి గారు చేపడుతున్న ఏ పథకాన్నైనా ప్రజలు తప్పు పట్టే పరిస్థితిలో లేరు. కానీ ప్రతిపక్షాల వారు మాత్రం ఏ పథకంలోనైనా లొసుగులు చూపి, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ వేదిక నుంచి ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. మన ఇంట్లో ఒక చిన్న ఫంక్షన్ జరిగినప్పుడు, ఏదో ఒక పొరపాటు జరిగితే, ఆ పొరపాటును కావాలని చేయము. మనకు తెలిసో, తెలియకో వేరే వారివల్ల పొరపాటు జరిగితే, ఆ పొరపాటు మనం చేసినట్లు అనుకోకూడదు. ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమంలోనైనా ఎక్కడైనా ఒక లొసుగు కానీ, పొరపాటు కానీ జరిగితే, ప్రజల మేలు కోరే వారైతే, ప్రభుత్వం తీసుకునే పథకాన్ని సమర్థించి, సపోర్ట్ చేసి అటువంటి తప్పిదాలను, ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి దయచేసి వాటిని సరిచేసే డైరెక్షన్స్ మీరు ఇస్తే ముఖ్యమంత్రి గారు, మంత్రులు వాటిని తీసుకునే అవకాశం వుంటుంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు చాలా ఓపికస్తులు, సబ్జెక్ట్‌పై నాలెడ్జ్ వున్న వ్యక్తి. మీరు సూచనలు చేస్తే వారు చేయగలిగే వాటిని వారు చేసి, వారి వల్ల కాని పనుల్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని సరిచేసేటటువంటి ప్రయత్నాలు చేస్తారు, కనుక దానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను. ఈ రోజు నేను మాట్లాడే ప్రతి అంశం కూడా మహిళలకు సంబంధించినదే, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి కార్యక్రమం కూడా మహిళలను సపోర్ట్ చేసే విధంగా, మహిళల్ని ఎంకరేజ్ చేసే విధంగా, మహిళల్లో కాన్ఫిడెన్స్ లెవెల్స్‌ను పెంచే విధంగా కార్యక్రమాలు తీసుకుంటున్నందున, ప్రతి ఒక మహిళ కూడా ఈ రోజు రాష్ట్రప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారని గర్వంగా చెబుతున్నాను. కె.సి.ఆర్ కిట్‌లో ఎ.ఎన్.ఎమ్‌లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీలు కీలక పాత్రధారులు అని తెలియజేస్తున్నాను. ఒక పనిని చేయమంటే, సగం ఆకలితో ఎవరు పని చేయరు, కనుక కడుపునిండా అన్నం పెట్టివారికి పని చెబితే వాళ్లు మనస్ఫూర్తిగా మనసు పెట్టి పని చేసేటటువంటి అవకాశం వుంటుంది. కనుక ఎవరెవరికైతే ఇబ్బందులు వున్నాయో, వాటిని గుర్తించి అంగన్‌వాడీల్లోని సిబ్బందికి, ఆశా వర్కర్లకు వేతనాలు పెంచి, వారి అవసరాలను గుర్తించిన, ప్రభుత్వం ఏదైనా వుందంటే, అది తెలంగాణ రాష్ట్రప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

గిరిజన ప్రాంతాల్లో పిల్లల్ని అమ్ముకోవడం కానీ, మగపిల్లల కోసం ఎక్కువ మంది పిల్లల్ని కని వేరే వారికి ఇవ్వడం వంటివి చేస్తున్నారు. వర్కర్లు ఇంటి వద్దకు పెళ్లి గర్భిణీస్త్రీల సమాచారం సేకరిస్తున్నందున, గర్భిణీస్త్రీలు ఎంత మంది వున్నారనే విషయాలు తప్పనిసరిగా రిజిష్టరై వుంటాయి. దాని వల్ల అబార్షన్లు చేయించుకోవడం కానీ, పుట్టిన బిడ్డను అమ్ముకునే అవకాశాలు చాలా వరకు తగ్గిపోయే అవకాశాలు వుంటాయని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను. ఆరు నెలల్లో దాదాపు 50వేల మందికి, కె.సి.ఆర్ కిట్‌లను పంపిణీ చేసిన విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. అంతేకాకుండా కె.సి.ఆర్.కిట్‌కి సంబంధించి, 2017సంవత్సరానికి గానూ రెండు Skoch order of merit awards రావడం గర్వకారణమని తెలియజేస్తున్నాను. ఆరోగ్య పరంగా దేశంలోనే రెండవ అద్భుత పథకంగా గుర్తింపు పొందడం కె.సి.ఆర్ కిట్ యొక్క గొప్పతనమని, అదేవిధంగా ముఖ్యమంత్రి గారి

నిర్ణయాల వల్ల ఈ గొప్పతనాన్ని సాధించగలిగామని ఈ సందర్భంగా మనందరం కూడా ఒప్పుకోవాల్సిన అవసరం వుంది. అదేవిధంగా ఈ పథకానికి సపోర్టింగ్ స్కీమ్ "అమ్మ ఒడి" స్కీమ్ అని తెలియజేస్తున్నాను.

12.40 మ. ఆటోలు లేకపోతే, ట్రావెల్స్ వాహనాల్లో, బస్సుల్లో వస్తూ దారిలోనే డెలివరీలు అయిన సంఘటనలు మనం విన్నాము, చూశాము. అమ్మఒడి కార్యక్రమాన్ని ముందు గిరిజన ప్రాంతాల వరకే పెట్టడం జరిగింది. కేసిఆర్ కిట్స్ మొదలైనప్పటి నుంచి మొత్తం రాష్ట్రమంతటా విస్తరింప చేయడం జరిగింది. దాన్ని ఈ రోజు ప్రతి ఒక్కొక్కరు వినియోగించుకుంటున్నారు. వాళ్లు రెగ్యులర్ చెకప్స్ చేయించుకుంటున్నారు. ఏమైనా ఎమర్జెన్సీలు వస్తే 102 వాహనాలు వెంటనే వచ్చి వాళ్లను తీసుకొని వెళ్లి చెకప్ చేసి, అవసరమైతే డెలివరీలు చేసి, సి సెక్షన్లు చేయించి మళ్లీ జాగ్రత్తగా ఇంటి వద్ద వదిలిపెడుతున్నారు. ఇవన్నీ చేస్తూ, ప్రభుత్వ పరంగా ఎన్ని నిర్ణయాలు తీసుకున్నా కూడా, ఎక్కడో ఒక చోట ఏదో ఒక చిన్న ఇబ్బంది ఉంటే శాసనసభ్యులుగా మనం కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడైన డాక్టర్ల కొరత, బెడ్ల కొరత ఉండవచ్చు, సరైన సదుపాయాలు లేకపోవచ్చు. ఇటువంటివి ఏమైనా ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం అన్నింటిని అప్‌గ్రేడ్ చేయడానికీ, అన్ని సౌకర్యాలను కల్పించడానికీ, ఎన్నో కోట్ల రూపాయలైన ఖర్చు పెట్టి అభివృద్ధి పథంలో వైద్య విధానాన్ని నడిపించడానికి ముందుకు వస్తున్న తరుణంలో మనం కూడా అందులో చేయూత నిచ్చి ముందుకు నడవాలి. ఇంత మంచి కార్యక్రమం కోసం ఎన్నో వేల కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్నారు కాబట్టి, ప్రతి యొక్క ఆసుపత్రి నుంచి రిపోర్టులు తెప్పించుకోమని గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మండల హెడ్-క్వాటర్స్‌లో, ఏరియా ఆసుపత్రిల్లో మ్యాగ్జిమమ్ అక్కడే సి సెక్షన్స్ అయ్యే విధంగా మీరు స్టాఫ్‌ను రిక్రూట్ చేయండి. అక్కడ కావాల్సిన మిషనరీని సప్లై చేయండి. ప్రతి ఒక్కరూ కూడా హెడ్ క్వాటర్ అంటే వరంగల్ వరకే వచ్చి వరంగల్‌లోనే డెలివరీ కావాలంటే, అక్కడ ఆసుపత్రి వారిపై బర్డెన్ పడే అవకాశం ఉంటుంది. దాన్ని వల్ల వారికి సరైన వైద్య సదుపాయాలను అందించడానికి కొంచెం ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది. ఇటువంటివి ఏమైనా మీ దృష్టికి వచ్చినప్పుడు వెంటనే స్పందించి మీరు, ముఖ్యమంత్రిగారు నిర్ణయాలు తీసుకొని పూర్తి స్థాయిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. దావఖానా అంటే కార్పొరేట్ ఆసుపత్రిలాగ ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రి ఉందనే ఒక భావన కల్పించి బిడ్డను, తల్లిని కూడా ఆరోగ్యంగా ఇంటికి పంపించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. ఇన్ని కార్యక్రమాలను ఒకదానికి ఒకటి లింకప్ చేసుకుంటూ ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు తీసుకునే ప్రతి కార్యక్రమం కూడా నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని మా జీవితాలను ఈ రోజు బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ముందుకు తీసుకెళ్లగల్గుతున్నాము. మీరు తీసుకునే నిర్ణయాలు ఇంకా బాగా ఉండాలనీ కోరుకుంటూ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఈ ప్రభుత్వంలో మనం అనుభవిస్తున్న ఈ పథకాలన్నీ కూడా మన ముఖ్యమంత్రిగారి దయ వల్ల మన తెలంగాణ రాష్ట్ర సాధన వల్లనే చేసుకోగల్గుతున్నామని గర్వంగా చెబుతూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

**శ్రీమతి జె.గీత (హుజూరాబాద్):–** కేసిఆర్ కిట్స్ పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. మా సోదరి 'కేసిఆర్ కిట్స్' గురించి మాట్లాడుతూ, అన్ని విషయాలను కవర్ చేశారు. ప్రభుత్వం ఎవరికి ఏమి చేస్తుంది మహిళలకు ఏమి చేస్తుందని చెప్పారు. హాస్టళ్ల గురించి కూడా చెప్పారు. అందులో మేము కట్టిన హాస్టళ్లు కూడా ఉన్నాయి. అప్పుడు హాస్టళ్లల్లో చదువుకున్నటువంటి డెప్యూటి సి.ఎం. గారు ఇక్కడ కూర్చున్నారు. మహిళలకు కూడా మేము చాలా కార్యక్రమాలను చేశాము. డ్వాక్రా గ్రూప్‌లను తెచ్చింది మేమే, వడ్డీ లేని రుణాలను మహిళలకు ఇచ్చాము. ఇందిరమ్మ అమృత హస్తం పేరుతో ఆ రోజుల్లో పిల్లలకు అంగన్‌వాడీల్లో పాలు గుడ్లు ఇవ్వడం జరిగింది. మీరు ఒక గుడ్డును ఎక్కువగా ఇస్తుండచ్చు. మేము అమృత హస్తం పథకం మొదలు పెట్టాము. మా సోదరీమణి అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వారు మంత్రిగా కూడా ఉన్నారు. వారికి అన్ని గుర్తు ఉండే ఉంటాయి. కానీ, ఇప్పుడు మరచిపోయినట్లు ఉన్నారు. మీరు మహిళల కోసం అనేక పథకాలను చేపడుతున్నారు. చాలా సంతోషం. నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేసేదేమంటే, మహిళా మంత్రులను తీసుకొని రండి. మేము కూడా చేదోడు వాదోడుగా సహకరిస్తామని చెప్పి, వాళ్లు మీతో ఉన్నారు కాబట్టి మహిళలకు కూడా మంత్రి పదవులు ఇవ్వండని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మా ప్రభుత్వం ఉన్నప్పుడు మేమంతా మంత్రులుగా ఉన్నాము. మా సోదరికి తమరి ద్వారా తెలియపరచేదేమంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రుల్లో ఆరుగురు మంత్రుల్లో 5గురు తెలంగాణకు చెందిన మంత్రులే. సబితా ఇంద్రారెడ్డి హోం మినిస్టర్, డి.కె.అరుణగారు మైనర్ ఇరిగేషన్, సునీతాలక్ష్మారెడ్డి, నేను, కొండా సురేఖగారు మంత్రులుగా ఉన్నాము.

**మిస్టర్ స్పీకర్:–** మేడమ్ మీరు సీనియర్ సభ్యులు, సబ్జెక్ట్ మాట్లాడండి.

**శ్రీమతి జె.గీత:–** వారు మాట్లాడినప్పుడు మీరు ఊరుకున్నారు. నాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వండి. నేను అప్పుడు ఏమి అనలేదు. I am not critisizing. I am just pointing out. ఒక మహిళగా ఇది నా హక్కు. ఏ పార్టీ అయితేనేమి, ఏ ప్రభుత్వం అయితేనేమి. I have to fight for women. అదే విధంగా మహిళా కమీషన్లు కూడా ఏర్పాటు చేయండి. ఇప్పుడున్న కమీషన్‌ను సమైఖ్యాంధ్రలో ఉన్నటువంటి వ్యక్తే నిర్వహిస్తున్నారు. మీరు

మన రాష్ట్రానికి సంబంధించిన వారికి మహిళా కమీషన్‌ను ఇవ్వండి. I am just making a suggestion. కేసిఆర్ కిట్స్ గురించి పెద్ద బుక్‌లెట్ తయారు చేసి పంపించారు. చాలా అకర్షణీయంగా ఉన్నది. కేసిఆర్ కిట్స్‌ను జూన్2న, 2017వ సంవత్సరంలో మొదలుపెట్టారు. గర్భిణీలకు ప్రసూతి సంరక్షణ ఉండాలనీ, శిశు జన్మలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరగాలనీ, పుట్టిన శిశువుకు మంచి కేర్ ఉండాలనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. కిట్ వెల రూ.2000లు, ఒక్క ప్రశ్నను మిమ్మల్ని అడుగుతున్నాను. నేనేమి తమాషాగా అడగడం లేదు. నాకు వచ్చిన సందేహాన్ని మీ ద్వారా వ్యక్తం చేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో అన్ని కూడా పింక్ కలర్‌వి ఇస్తున్నారు, గులాబీ దళం , గులాబీ దళపతి అంటున్నారు. ఈ కిట్‌కు గులాబి రంగు ఎందుకు లేదా అని నాకు చాలా డౌట్ వస్తున్నది. కిట్ గ్రీన్ కలర్‌లో ఉంటుంది. అది కూడా పింక్‌లో ఉండి ఉంటే చాలా బాగుండేది. ఎందుకంటే మిషన్ కాకతీయలో తట్టలు పింక్ కలర్‌లో ఉన్నాయి. పాగలు కూడా పింక్ కలర్ ఉన్నప్పుడు ఇక్కడ ఎలా మరచిపోయారు అని డౌట్ వచ్చింది. It is a genuine doubt in my mind.

ఇందులో విడతల వారీగా డబ్బును తల్లికి ఇవ్వడం జరుగుతోంది. ప్రసూతి సంరక్షణ తర్వాత, డెలివరీకి వచ్చి, డెలివరీ అయిన మూడు నెలలకు డబ్బును అందజేస్తున్నారు. మొదటిసారి వ్యాక్సినేషన్ సమయంలో, ఆ తర్వాత శిశువుకు 9నెలలు వయస్సు వచ్చినప్పుడు ఇస్తున్నారు. ఇక్కడకు వచ్చే ప్రతి పేషెంట్ కూలీ చేసుకొని బ్రతికే వారే ఎక్కువగా ఉంటారు. మీరు వారికి రూ.12,000, రూ.13,000 ఇస్తున్నారు. కానీ, వారు ఆరు మాసాల శిశువు ఉన్నా, మూడు మాసాల శిశువు ఉన్నా, పనికి వెళ్లిపోతారు. 18సంవత్సరాలకు ఇచ్చే బదులు కాస్త ముందు 16 నెలలకు వారికి డబ్బు అందజేస్తే బాగుంటుందని సలహా ఇస్తున్నాను. ఈ విషయంలో "first of its kind" అని చెప్పుకుంటున్నారు. "First of its kind" గురించి నేను మీకు కొన్ని విషయాలు చెబుతాను. ఇందులో కూడా సెంట్రల్ అసిస్టెన్స్ ఉన్నది. ' ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన' అనే సెంట్రల్ స్కీమ్ ఒకటి ఉంది. వాళ్లు పుట్టిన బిడ్డకు ఆరు వేల రుపాయలు ఒకేసారి ఒకే బిడ్డకే ఇస్తున్నారు. అన్ని రాష్ట్రాలకు ఇది వర్తిస్తుంది. అది మన రాష్ట్రానికి కూడా సంబంధించింది. కేసిఆర్ కిట్‌లో కూడా వర్తిస్తుంది.

**12.50 ప.** వాళ్లు, ఒక ఫైల్డ్‌కి ఇస్తున్నారు. There has to be a State share along with the Central share. Central share is 60% and State share is 40%. In that, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి మనకు రూ. 3600/- వస్తుంది. అది ఒక్కటి. ప్రధానమంత్రి గారు ఈ స్కీమ్‌ను జనవరిలో స్టార్ట్ చేశారని చెబుతున్నాను. అంత కంటే ముందుకెళ్తే యుపీఏ గవర్నమెంట్ 2005లో జనని సంరక్షణ యోజన అనే కార్యక్రమాన్ని స్టార్ట్ చేశారు. ఇప్పుడు కూడా అది కంటిన్యూ అవుతుందని అనుకుంటున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ ఆలోచన జరిగింది. 2010కి వచ్చేసరికి, కేంద్రప్రభుత్వం అప్పుడు ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. బీజేపి కూడా వందన యోజన అని ఆ కార్యక్రమాన్ని కంటిన్యూ చేస్తుంది. That does not really change. గవర్నమెంట్ ఛేంజ్ అవుతుంది, పేర్లు ఛేంజ్ అవుతాయి. తమిళనాడులో ముత్తులక్ష్మి రెడ్డి గారు, ప్రెగ్నెంట్ ఉమెన్‌కి, డెలివరీస్‌కి సంబంధించి రూ. 72,000/- ఇస్తున్నారు. ఇది మొదటిసారి కాదు. కొన్ని స్కీమ్స్‌ని సెంట్రల్ గవర్నమెంట్ తీసుకొచ్చింది, గత ప్రభుత్వంలో ఇటువంటి స్కీమ్ తీసుకొచ్చారు. తమిళనాడులో ముత్తులక్ష్మి రెడ్డి గారి ఇన్స్పిరేషన్‌తో మనం కూడా ఈ పథకాన్ని ప్రవేశపెట్టామని నేను ఫీల్ అవుతున్నాను. రాష్ట్రప్రభుత్వం దీనికి రూ. 605 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. రూ. 150/- కోట్ల చొప్పున రెండు సార్లు ఇచ్చారు. ఇదివరకు రూ. 84.87 కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందని అంటున్నారు. నాకిచ్చిన ఫిగర్స్‌లో 93,927 డెలివరీస్ చేశామని చెబుతున్నారు. 91,148 కిట్స్ ఇచ్చారని చెబుతున్నారు. చిన్న విషయమైనప్పటికీ ఎందుకు తేడా వచ్చిందని అడుగుతున్నాను? What is the reason that it has come low? Infant Mortality Rate (IMR) and Maternal Mortality Rate (MMR) లను తగ్గించాలి. ఇది చాలా అవసరం అధ్యక్షా. చాలా మంది మహిళలకు డెలివరీ టైమ్‌లో బ్లీడింగ్‌కి గురై చనిపోవడం జరుగుతోంది. మన స్టేట్‌లో నీలోఫర్, పేట్లబురుజు ఆసుపత్రులలో చాలా మంది చనిపోయారు. ఒకేసారి అయిదు మంది చనిపోయినప్పటికీ అందుకు గల కారణాలు ఏమిటో తెలియదు. సమ్ స్పూరియస్ సెలైన్ అన్నారు, సమ్‌థింగ్ అన్నారు. కాని దాని మీద పెద్దగా యాక్షన్ తీసుకోలేదు. అలాగే MMR కి సంబంధించి తెలంగాణ రాష్ట్రం యొక్క ఫిగర్ 92 అని ఇచ్చారు. భారతదేశంలో కంటే చాలా ఎక్కువ. Tamilnadu is 79 , ….. 1 lakh live births. Maternal Mortality Rate is 92 in Telangana, 79 in Tamilnadu and 61 in Kerala. సో, కేరళ, తమిళనాడు మనకంటే బాగా చేస్తున్నాయి. రీసెంట్‌గా మనకు అవార్డ్ కూడా వచ్చింది, we are second in rank in child care అని అంటున్నారు కాబట్టి ఈ మెటర్నల్ మోర్టాలిటీని తప్పనిసరిగా తగ్గించే ప్రయత్నం ప్రభుత్వం చెయ్యాలి. తరువాత Infant Mortality Rate ఒకటుంది. దాన్ని IMR అంటారు. అది మన రాష్ట్రంలో 28 శాతం ఉంది. బానే ఉంది. ఇండియా లెవల్‌లో నలభై శాతం ఉంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనం నంబర్ వన్‌లో లేము. Tamilnadu is twenty one per thousand live births…. దీన్ని thousand live births కింద లెక్క పెడతారు. So, Tamilnadu is 21 and again Kerala is only 12. కేరళ సాధించగలిగిన 12 శాతం కంటే తక్కువగా మనం తేగలిగితే definitely it will be a great achievement for

Telangana. ఇలాంటి విషయాలు చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. యు.పి.ఏ ప్రభుత్వం ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌లో ఒక క్లాజ్‌లో ఏముందంటే that no one should be deprived nutritious food especially new borns. అందుకని, దానికి అనుగుణంగా అప్పుడు జనని సంరక్షణ యోజన వచ్చింది, తరువాత ఇందిరాగాంధీ మాతృత్వ సహయోజన వచ్చింది. తమిళనాడులో ముందు నుండీ ముత్తులక్ష్మి రెడ్డి మెటర్నిటీ స్కీమ్ ఉంది. Government of India is also now taking it up. So, it is a continuing process. ఇన్స్‌పిరేషన్ అనేది ఒకరి నుండి ఒకరికి వస్తుంది, మనం తప్పకుండా వీటిపై స్పందించాలి. ప్రభుత్వ పరంగా మనం చేయవలసిన కార్యక్రమాలు చేస్తూనే ఉండాలి. ఇవన్నీ ఉన్నప్పటికీ ఎన్ని డెలివరీస్ పెరిగిపోయాయి? మీ లెక్కల ప్రకారం, జనవరిలో 31 శాతం ఇన్స్‌టిట్యూషనల్ డెలివరీస్ ఉంటే, అక్టోబర్‌కి వచ్చేసరికి యాభై శాతానికి దాటిపోయాయి. ఉన్న ఆసుపత్రులతో మనం ఎలా కోప్ చెయ్యగలుగుతాయని నా ప్రశ్న. How about the existing hospitals? అరకొర సదుపాయాలతో, అరకొర వసతులుండి, పరికరాలు లేక, సెంట్రలైజ్డ్ ఆక్సీజన్ లేక, డాక్టర్లు, నర్సులు , టెక్నీషియన్స్, ట్రాలీస్ లేకుండా లేబర్ డెలివరీ టేబుల్స్ లేకుండా ఏ విధంగా దీన్ని మనం సక్సెస్ చేయగలుగుతాము? ఇప్పుడు సంతోషంగా ఉన్నాము. పీక్‌లో ఉన్నాము. అవార్డ్స్ వచ్చాయి Can we sustain this? దీన్ని సస్టెయిన్ చేయాలంటే, వేకెన్సీలను పూర్తిగా ఫిలప్ చెయ్యాలి. వేకెన్సీలు ఫిలప్ చేస్తామంటున్నారు. కేబినెట్ డెసిషన్స్ తీసుకుంటున్నామంటున్నారు. నోటిఫికేషన్ అంటున్నారు, కాని అవేమి జరగడం లేదని నేను అంటున్నాను. మేము ఎవరినైనా చూడడానికి హాస్పటల్స్‌కి వెళ్తే డాక్టర్స్ మొత్తుకుంటున్నారు. Please save us, మాకు ఏమవుతుందో తెలియడం లేదు - we are not able to cope up. ఖమ్మంలో ఒక ఉదంతం జరిగింది. మొన్న సెప్టెంబర్‌లోనే జరిగింది. డెలివరీ నొప్పులు వస్తున్నాయని ఒక మహిళ ఆసుపత్రికి వెళ్తే, నీకు మేము డెలివరీ డేట్ నెక్స్ మంథ్ ఇచ్చాము కదా ఇప్పుడెందుకు వచ్చారని అన్నారంట. అక్కడ నర్సులు బిజీగా ఉన్నారు. ఆ ఒక్క రోజులోనే 16 డెలివరీస్ ఖమ్మం జనరల్ హాస్పిటల్‌లో జరిగాయి. కేవలం ఒక్క గైనకాలజిస్ట్ ఉన్నారు. 16 లో 11 సిజేరియన్ కేసులే ఉన్నాయి. ఒక డాక్టర్, కొద్ది మంది నర్సులతో ఎలా కోపప్ చేస్తారు? ఆ విధంగా ఈ మనిషిని టేబుల్ మీద కూర్చోపెడితే ఆమె టేబుల్ మీద ఎక్కలేక నిలబడి డెలివరీ అయి, ఆ శిశువు కిందపడి చనిపోవడం జరిగింది. ఇది, మనం చేస్తున్న దానికి బెడిసికొట్టినట్టే కదా సార్. ఇవన్నీ చూసుకోవలసిన అవసరం ఉంది. ఇవన్నీ ప్లాన్ చేసుకోవాలి. గవర్నమెంట్‌కి మంచి పేరు రావాలన్నా, మన లక్ష్యం చేరుకోవాలంటే మనం బాగా ప్లాన్ చేసుకోవాలి. అక్కడున్న డాక్టర్ ఉషశ్రీ ఒక్కరోజు లోనే 16 డెలివరీలు చేస్తే ఎట్లా తట్టుకోవాలి? అదే హాస్పిటల్‌లో సరైన టైమ్‌కి సిజేరియన్ చేయకుండా ఇంకొక రెండు శిశు మరణాలు జరిగాయని తెలియజేస్తున్నాను. అక్కడ ఇప్పటికీ రెండు గైనకాలజిస్టుల, 20 నర్సుల వేకెన్సీలున్నాయి. డెలివరీ టేబుల్స్ లేవు. ప్రభుత్వం ఏమో, పీహెచ్‌సీలను బాగా చేస్తాము, బాగా ఎక్విప్ చేస్తాము, కొత్త బిల్డింగ్స్ కడతాము, అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పుకుంటూ వెళ్తున్నారు. I may be wrong or correct. రూ. 245 కోట్ల బడ్జెట్‌ను శాంక్షన్ చేశారు. కాని ఖర్చు పెట్టింది మాత్రం రూ. 36 కోట్లు. You can correct me, if I am wrong. డాక్టర్లు, నర్సులు, ట్రాలీలు లేవు. ఎంఎల్‌ఏ రామలింగా రెడ్డి గారున్నారు. గాంధీ ఆసుపత్రిలో ట్రాలీస్ లేవంటే, వారి సతీమణి గాంధీ ఆసుపత్రికి వారి బంధువును ట్రాలీలో తీసుకెళ్లింది. ఎంఎల్‌ఏ భార్య అని తెలిసినప్పటికీ, they do not have Trallies. ఒక వీల్ ఛైర్‌లో స్వయంగా ఆమె తీసుకెళ్లింది. అది దేనికి రుజువు? What is it? That means the quality of services is not good. కిట్ చేసుకున్నాము, డెలివరీస్ పెరిగిపోతున్నాయి, చాలా సంతోషం. ఖమ్మం విషయాన్ని కూడా మళ్లీ చూపిస్తున్నాను. మరణించిన శిశువును గురించి రోధించిన తల్లి అధ్యక్షా. సౌకర్యాలు లేవు, వెంటిలేటర్స్, నెబ్యులైజర్స్, బెడ్స్, ఇంక్యుబేటర్స్ లేవు. కింద పడుకోబెట్టి వరండాలో గ్రౌండ్ డెలివరీస్ చేస్తున్నారు. ఇవన్నీ మనం చూసుకోవలసిన అవసరం ఉంది. దీనితోపాటు మనం అన్ని సవరించుకోవాలని మంచి సూచన చేస్తున్నాను, because I am a doctor.

**1.00 మ.** మరి అప్పుడు చాలా మంది మాతృమూర్తులు ప్రసవించిన తరువాత చనిపోయిన దానిని సీరియస్‌గా తీసుకోలేదని మరోసారి గుర్తుచేస్తున్నాను. నేను కొన్ని కేసుల గురించి చెప్పాలి. I have to tell the facts. ఒక మహిళ కాన్పు కోసం నల్గొండ జిల్లాలోని దేవరకొండ హాస్పటల్‌కి ఈ అక్టోబర్ మాసంలోనే వెళితే బెడ్ ఖాళీ లేదు, ఆ పేషెంటుకు పెద్ద పెద్ద కాంప్లికేషన్స్ ఉన్నాయి ఇక్కడ జాయిన్ చేసుకోలేమని చెబితే ఆమెను అక్కడి నుంచి హెడ్ క్వార్టర్స్ హాస్పటల్‌కి తీసుకెళ్లేసరికి ఆమె కడుపులో బిడ్డ మృతి చెందింది. నవ మాసాలు మోసిన తల్లి ఇంకాసేపట్లో తన బిడ్డను తన ఒడిలో పెట్టుకొని లాలించబోతుందని అనుకునే టైంకి ఆ బిడ్డ చనిపోయిందని తెలిస్తే ఆ తల్లి గోస మహిళలకే అర్థమవుతుంది. కాబట్టి అన్ని హాస్పటళ్లలో తప్పనిసరిగా అన్ని రకాల స్పెషలిస్టు డాక్టర్ పోస్టులు, నర్సులు, అనెస్తీషియన్‌ల వంటి పోస్టులను భర్తీ చేయాలి. కొన్ని హాస్పటళ్లలో అనెస్తీషియన్‌లు లేకపోవడం వలన చాలా ఘోరాలు జరుగుతున్నాయి. We have to definitely take it seriously. ఖాళీగా ఉన్న ఈ పోస్టులన్నీ భర్తీ చేయాల్సిన అవసరమున్నది.

అధ్యక్షా, మొత్తం వైద్య విద్య విభాగంలో ప్రస్తుతం ఉన్న ఖాళీల సంఖ్య 11,125. మొత్తం 9వేల పోస్టులుంటే అందులో ఖాళీల సంఖ్య 3,479. కుటుంబ సంక్షేమంలో మొత్తం పోస్టులు 17,148 ఉంటే ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య 10,882 అంటే ఖాళీల సంఖ్య

6,266. ఇలాగే వైద్య విధాన్ పరిషత్తులో కూడా ఖాళీలున్నాయి. ఆయుష్‌లో 991 ఖాళీలున్నాయి. సచివాలయంలో కూడా 3 ఖాళీలున్నాయని తెలిసింది. డ్రగ్ కంట్రోల్‌లో 54 ఖాళీలున్నాయి. ఐబిఎమ్‌లో కూడా 324 ఖాళీలున్నాయి. అన్నీ కలిపి చూస్తే 11,125 ఖాళీలు మన రాష్ట్రంలో ఉంటే మనం ఏ విధంగా మంచి వైద్యాన్ని అందించగలుగుతాము? గత సమావేశంలో అధికారపక్ష పార్టీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ గారు ఇదే విషయం గురించి అడిగారు. మన రాష్ట్రంలో ఎన్ని పిహెచ్‌సిలున్నాయి, వాటిల్లో ఉన్న ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారని అడిగారు. ఆ రోజు చెప్పిందేమిటంటే we have accorded permission for filling up 2,118 అని తేది.13.07.2017 రోజున శాసనసభ సాక్షిగా వచ్చింది. దాంట్లో ఎన్ని పోస్టులు భర్తీ చేశారని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఇవన్నీ చూసిన తరువాత నాకేమనిపిస్తున్నదంటే అన్నీ ఆలోచనలు చేసి, అన్ని ఫ్యాక్ట్స్ కూడా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరముంటుంది. మహిళల గురించి చాలా చేశామని ప్రభుత్వం చెబుతున్నది, ఇంకా చేయాలని మేం చెబుతున్నాము. మహిళలకు రేపు రేపు సమస్యలు రాకుండా గర్భంలో ఉన్న శిశువును ఆమె పోగొట్టుకోకుండా చూడాలి. ఎందుకంటే చాలామంది గర్భంతో ఉన్నప్పుడే అబార్షన్‌లు అవుతున్నాయి. ప్రభుత్వాసుపత్రులలో టేబుల్స్ లేవు, బెడ్స్ లేవు, ఎలాంటి పరికరాలు కూడా మన దగ్గర లేవని అంటున్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదు. కేవలం మహిళలే సంతోషంగా ఉంటే సరిపోదు కదా మిగతా వారు అంటే పురుషులు, ముసలివాళ్లు కూడా ఉన్నారు. కాబట్టి వీరందరికీ మంచి వైద్యాన్ని ఆరోగ్య శాఖ మంత్రిగారు కల్పిస్తారని ఆశిస్తున్నారు. కేసీఆర్ కిట్స్ గురించి గొప్పలు చెప్పుకున్నా యాక్చువల్ ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ చూస్తే పరిస్థితి మంత్రిగారు చెప్పినంత బాగా లేదని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

جناب محمد معظم خاں (Janab Mohd.Moazam Khan): شکریہ اسپیکر صاحب! آج کا Short Discussion جو کے سی آر کٹس کے اوپر ہے، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب اور ہیلتھ منسٹر صاحب کو مبارکباد دینا چاہتا ہوں۔ نہ صرف حیدرآباد بلکہ تلنگانہ کی جتنی بھی غریب عورتیں جو خانگی دواخانوں میں جا کر اپنے deliveries نہیں کرا سکتے تھے، ان تمام کا خیال رکھتے ہوئے حکومت تلنگانہ کی جانب سے یہ کے سی آر کٹس کو launch کیا گیا ہے۔ یہ غریبوں کے لئے ایک اچھی اسکیم ہے۔ میری پارٹی کی جانب سے میں چند چیزیں اس حکومت کے سامنے رکھنا چاہ رہا ہوں صاحب۔

Mr. Speaker, Sir, I take the opportunity to participate in the discussion on KCR Kits Scheme in our Telangana State. This Scheme has been launched in June, 2017.Translating the dream of achieving a Bangaru Telangana through a healthy State "KCR Kits Scheme" is a gift hamper to women who underwent delivery at the Government Hospitals. The Scheme aims at taking care of maternal nutrition, offer financial assistance to poor pregnant women, promote institutional deliveries and thereby enhancing their self-esteem. The Scheme is applicable for two institutional deliveries. The Government has started online registration through its Government Official Portal. However, the interested pregnant women can get themselves registered by visiting their nearest Public Health Centre. Auxiliary Nurse Midwife, Medical Officer or Deputy District Medical & Health Officer would be able to process the online registration of the pregnant women under the KCR Kits Scheme. The KCR Kits Scheme has been launched under which 16 essential items worth Rs. 15,000/- are provided for the new born up to three months. The pregnant women are given Rs. 12,000/- financial assistance in three phases. In case the pregnant woman gives birth to a baby girl Rs. 1,000/- is given additionally. The idea is to encourage more and more deliveries in the Government Hospitals, reduce the infant mortality rate and female feticide.

اسپیکر صاحب! میں خاص طور پر اس دوران ایک اہم بات آپ کے ذریعہ منسٹر صاحب کو کہنا ضروری سمجھ رہا ہوں کیونکہ اس کے سی آر کٹس اسکیم میں تھوڑی چیزوں میں کمی ہے جس کی وجہ سے اس اسکیم پر اثر پڑ رہا ہے۔ آج حیدرآباد اور سکندرآباد میں جتنے مٹرنٹی ہاسپٹلس ہیں، ان میں ڈاکٹرس، مشنری اور paramedical staff کی کمی ہے جس کی وجہ سے اس اسکیم کو نقصان ہو رہا ہے۔ میں خاص طور سے آپ کے ذریعہ منسٹر صاحب سے کہہ رہا ہوں کہ میں جن کمیوں کے بارے میں بول رہا ہوں، ان چیزوں کو آپ نوٹ کیجئے اور ان پر آپ فوری عمل آوری کیجئے۔ اس سے غریب خواتین کو ان دواخانوں سے کافی فائدہ ہو سکتا ہے۔

Sir, the KCR Kits Scheme is facing some teething troubles due to lack of trained paramedical staff in the Government Maternity Hospitals in the Twin Cities and other places in the State. There is also shortage of staff including Doctors, Nurses and other Para Medical Staff in the hospitals. We request to fill totally all the vacant posts in the Government Hospitals and PHCs. The KCR Kits have received a good response from the public and registrations have increased in public health centres and area hospitals. But, an increase in registrations also reminds that adequate and efficient service has to be provided to the patients to effectively meet the healthcare demand.

1.10 మ. The Scheme is good and very attractive for the people but the implementation has to be proper for it to succeed and to bring back people's confidence in Government Hospitals. There has to be proper patient care and they must be treated with patience and care during the sensitive hours of labour. There must be enough

staff to deal with emergencies and also the quality of medicines and medical equipment has to improve. Presently, the existing capacity of the Government Maternity Hospitals is underutilized as expectant mothers and their families are opting for private medical care and hospitals. The KCR Kits is a step towards encouraging mothers to be able to register themselves at the Government run hospitals. Currently of the 6.28 lakh deliveries in the State only 30% are taking place in the Government Hospitals. The effort is now to increase this to 50%.

Sir, there are 9 teaching hospitals, 6 district hospitals, 3 mother and child centres, 30 area hospitals, 114 community health centres, 314 private health centres and 365 public health centres which are supposed to be operational 24 x 7.

The Kits will be distributed at all these medical centres but there has to be strengthening from the base level so that the confidence of the people is retained. While the existing system design is good on paper its implementation at the ground level must, also, be properly carried out. We request the Government to expand this KCR Kits Scheme in the private teaching hospitals to provide better service and success for this Scheme.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్:–** అధ్యక్షా, ఈ లఘు చర్చలో కేసిఆర్ కిట్స్ పంపిణి గురించి మరియు ఆ పథకం ప్రాముఖ్యతతోబాటుగా అనేక అంశాలు ఇమిడి ఉన్నాయనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉంది. సిజేరియన్ ఆపరేషన్లలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉన్నట్లు, అనగా తెలంగాణలో అర్బన్‌లో 63 శాతం, రూరల్ లో 53 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో అర్బన్‌లో 48 శాతం రూరల్‌లో 37 శాతం, తమిళనాడు అర్బన్‌లో, 36 శాతం, రూరల్‌లో 32 శాతం, పశ్చిమ బెంగాల్‌లో అర్బన్ 37 శాతం, రూరల్‌లో 19 శాతం, కర్ణాటకలో 29 శాతంగా సిజేరియన్ ఆపరేషన్లు అవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించిన యునిసెఫ్ సర్వే ప్రకటించింది. కేంద్రం రాష్ట్రాలన్నింటిని అప్రమత్తం చేస్తూ, సిజేరియన్స్‌ని నివారించాలని, తప్పనిసరి పరిస్థితుల్లోనే సిజేరియన్స్ చేసే విషయమై నిర్ణయం తీసుకోవాలని లేఖ వ్రాసిన విషయాన్ని మీ అందరికి తెలియజేస్తున్నాను. కరీంనగర్‌లో 81 శాతం, వరంగల్‌లో 69 శాతం, నల్లగొండలో 69 శాతం, ఖమ్మంలో 65 శాతం, హైదరాబాదులో 62 శాతంగా సిజేరియన్స్ ఉన్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లోనే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకి కూడా వచ్చిన ప్రతి పేషంట్‌ను సిజేరియన్ వైపుగా తీసుకుపోతున్నట్లుగా సర్వే వాస్తవ విషయాలను తెలియజేసింది. కెసిఆర్ కిట్ అమలు వర్తించాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలనే నిబంధన ఉన్నట్లుగా మనం చూశాము.

ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగిందని, ఈ పథకం ప్రారంభించిన తరువాత ప్రసవాలకై ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు బాగా వస్తున్నారని తమ నివేదికలో పేర్కొనడం జరిగింది. పరికరాలు, డాక్టర్లు, సిబ్బంది, మౌలిక వసతుల గురించి ప్రభుత్వం చెబుతున్నప్పటికి ఏ మేరకు పనులు జరుగుతున్నాయని, ఎంత మేరకు ఆ నిధులను ఖర్చు పెడుతున్నారనే విషయంలో మచ్చుకు రెండు విషయాలు చెబుతాను. ఉస్మానియా ఆసుపత్రి మహానగరంలో ఉన్న అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి. ఈ ఆసుపత్రిలో 2015-16వ సంవత్సరంలో పరికరాల కొనుగోలుకై రూ.100 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.55 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. అదే విధంగా గాంధీ ఆసుపత్రికి 2015-16లో రూ.100 కోట్లు కేటాయిస్తే రూ.3 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2016-17లో మొత్తానికి రూ. 924.77 కోట్లు కేటాయిస్తే ఇప్పటివరకు రూ.18.22 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని నివేదికలు తెలియజేస్తున్నాయి. మంత్రి గారు ఇంకా కరెక్టు లెక్కలు చెప్పాలి. ఇంతకు ముందు గౌరవసభ్యురాలు చెప్పినట్లు ట్రాలీలు లేకపోవడం వల్ల ఆసుపత్రుల్లో ఏ రకమైన ఇబ్బందులు కల్గుతున్నాయనే విషయాన్ని మనం వార్తాపత్రికల్లో కూడా చూస్తున్నాము. బెడ్స్ లేకపోవడం ఎలాంటి దుస్థితి ఉన్నదనే విషయం మనకు కనబడుతోంది. ప్రసవ సమయంలో బాలింతలు పడుతున్న బాధలు, అగచాట్ల వల్ల ఏరకంగా నీలోఫర్ మరియు గాంధీ ఆసుపత్రిలో ఏక కాలంలో ఒక వారంలోనే అనేక మరణాలు సంభవించాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన మాట వాస్తవం. ఈ రోజు కేసిఆర్ కిట్ గురించి అందరం మాట్లాడుకుంటున్నాము.

అతి సామాన్యుడు, పేదవాడు, బీదవాడు, సామాజికంగా వెనకబడిన వర్గాలే ప్రభుత్వాసుపత్రికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లాలో ఈ 10 నెలల్లో అందించిన కేసిఆర్ కిట్స్ సంఖ్య 1243. అంటే అక్కడ ఉన్న పేద మహిళలకు కిట్స్ గురించి అవగాహన లేదా ప్రభుత్వాసుపత్రుల పట్ల వారికి నమ్మకం లేదా వారు ప్రభుత్వాసుపత్రులకు వెళ్లడం లేదా అనే విషయమై డౌట్ వస్తోంది. హైదరాబాదుకు ఆనుకొని మహానగరంలో అంతర్భాగంగా ఉన్న మేడ్చల్ జిల్లాలో కేవలం 810 కేసిఆర్ కిట్స్ మాత్రమే అందించారని లెక్కలు వివరించబడుతున్నాయి. కూలీలు, పేదలు, రెక్కాడితేగానీ డొక్కాడని అతి పేద మహిళలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు అర్బన్ ఏరియాల్లో చాలా మంది ఉన్నారు. మహానగరాల్లోని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు ఉంటాయని అందరు అనుకుంటారు. మేడ్చల్ జిల్లాలో కేవలం 810 కేసిఆర్ కిట్స్ ఇచ్చారంటే ఇక్కడ కూడా ఏవిధంగా జరుగుతోంది, ప్రజలు ఏరకంగా ఆసుపత్రులకు వచ్చి పాల్గొంటున్నారనే విషయం అర్థమౌతోంది. రాష్ట్రంలో 700 పైచిలుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా

వాటిలోని 50 ఆసుపత్రులు కనీసం ఒక్క ప్రసవానికి కూడా నోచుకోలేదు.

1.20 మ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవిస్తేనే అవకాశం ఇస్తామని అంటున్నాము. అయినప్పటికీ, ఒక్క ప్రసవాన్ని కూడా నోచుకోని 6 పడకల ఆసుపత్రులు, 30 పడకల ఆసుపత్రులు, సుమారు 40 నుంచి 50 ఆసుపత్రుల్లో పరిస్థితి ఘోరంగా వుందటే, దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాలి. నీలోఫర్, సుల్తాన్‌బజార్ ఆసుపత్రుల్లో కూడా ఇటువంటి పరిస్థితులు వున్నాయి. అదేవిధంగా ఆసుపత్రుల్లో పరికరాలు కూడా అందుబాటులో లేని పరిస్థితులు వున్నాయి. ఇప్పటికీ కూడా శిశు విక్రయాలు జరుగుతున్నాయి. కొన్ని తండాల్లో ఇళ్లవద్దే ప్రసవాలు జరుగుతున్నాయి. కనుక అక్కడవారిలో ఈ పథకం పట్ల ఎటువంటి నమ్మకాన్ని కలిగిస్తున్నారు. అదేవిధంగా కొన్నివేల తండాల్లో వున్న ఏజెన్సీ ప్రాంతాల్లో వున్న గిరిజన, దళిత మహిళలు, ఈ పథకం పట్ల కానీ, ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలపై ఏ విధమైన అవగాహన లేదనేటటువంటి విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, అన్నిటికీ గులాబీ రంగు వాడుతున్నారు, ఎందుకు కిట్‌కి గులాబీ రంగును వాడలేదని అడిగారు. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటగా తమిళనాడులో ప్రారంభించారు. ఆ కిట్‌లను సప్లై చేసిన సప్లైయర్ గ్రీన్ కలర్ కిట్‌లో దీనిని సప్లై చేశాడు, ఈ ప్రభుత్వం వీటిని అత్యవసరంగా ఆర్డర్ చెప్పిన నేపథ్యంలో గ్రీన్ కలర్‌నే కిట్‌కు పెట్టారు. రాబోయే కాలంలో గులాబీ కలర్ పెట్టుకునే అవకాశం వుందేమోనని నేను భావిస్తున్నాను.

ఈ పథకంతో అర్బన్, రూరల్ హెల్త్ మిషన్లు కూడా ముడిపడి వున్నాయి. అదేవిధంగా ఉచిత పల్స్‌పోలియో ఇస్తూ పోలియోని నివారించడంలో కానీ, అంధత్వ నివారణలో కానీ, శిశు సంరక్షణలో కానీ, బాలింతల్ని కాపాడుకునే విషయంలో, పెద్ద ఎత్తున నిధులు వున్నప్పటికీ, అర్బన్, రూరల్ హెల్త్ మిషన్లకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము వాటా విషయంలో, మ్యాచింగ్ గ్రాంట్లు అర్బన్, రూరల్ హెల్త్ మిషన్ ద్వారా అందించకపోవడం వల్ల, గత రెండు సంవత్సరాల నుంచి నిధుల్ని తిప్పి పంపవలసిన పరిస్థితి వాస్తవమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు అందరికీ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ పెట్టి, దృష్టిసారించిన విషయం అందరికీ కనపడుతున్నది. కేంద్ర ప్రభుత్వం జనవరి ఒకటినాడు గర్భిణీ స్త్రీలకు నేరుగా రూ.6000 అందిస్తుందని వారు చెప్పడం జరిగింది. ప్రధానమంత్రి గారి ప్రకటన తరువాత ప్రతి నెలా తొమ్మిదవ తేదీనాడు మొత్తం భారతదేశంలో గల ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా పరీక్షలు చేయడం కోసం, మార్గదర్శక సూత్రాలను సూచించిన విషయం వాస్తవం. ఆ ప్రకారంగా కేంద్రం కూడా అడుగులు ముందుకు వేస్తున్నది. ఏ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఆ రూ.6000ను గర్భిణీ స్త్రీలకు అందచేస్తున్నారో తెలుపవలసిన అవసరం వుంది.

ఒకవైపు ఫెడరల్ వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రం వున్న మాట వాస్తవం. కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్ష్యాలను ఎంచుకుని, వాటి అమలు కోసం రాష్ట్రాలకు మార్గదర్శక సూత్రాలను సూచించి, నిధులు ఇస్తుంటే, ఇదంతా రాష్ట్రప్రభుత్వ ప్రచారం, రాష్ట్రకార్యక్రమమని, రాష్ట్రఆట్టహాసం, ఆర్భాటం అనే రీతిలో ఆరోగ్య విషయంలో సొమ్ము కేంద్రానిది, సోకు రాష్ట్రానిది అనే రీతిలో ప్రభుత్వం నడుస్తున్న మాట అక్షర సత్యమని మనవి చేస్తున్నాను. బాలింత ప్రసవానికి ఆసుపత్రికి రావడానికి, ప్రసవం తరువాత ఇంటికి వెళ్లడానికి ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, దానితోపాటు శిశువు జన్మిస్తే శిశు పోషణ కోసం సంవత్సర కాలంపాటు ఆ శిశువుని కాపాడుకోవడం కోసం అన్ని రకాల టీకాలను ఇంద్ర ధనుస్సు కానీ, 5 వ్యాక్సిన్‌లతో కూడుకున్న పెంటావలెన్ టీకాలను కేంద్రం ప్రభుత్వం ఉచితంగా రాష్ట్రాలకు అందిస్తున్న విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను.

గర్భం ధరించిన స్త్రీ పౌష్టికాహారం తీసుకోవాలని, మాల్ న్యూట్రీషన్‌తో పిల్లలు పుట్టకూడదని, గర్భిణీ స్త్రీ పౌష్టికాహారం ద్వారా పరిపుష్టి సాధించి, ఆరోగ్యకరమైన వాతావరణంలో జన్మనివ్వాలనే అభిప్రాయంతో, ఉచితంగా పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీల ద్వారా కావచ్చు, ఇతర కేంద్రాల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే, ఈ కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా చెప్పుకుంటూ, నామమాత్రానికి National Health Mission అని పేరు పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాన్ని, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి చిత్రపటాన్ని ప్రచురించుకుని కార్యక్రమం చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను.

(బెల్)

మన రాష్ట్ర కార్యక్రమాలు కేవలం ప్రచార ఆర్భాటం కోసం వుండకూడదు. కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తున్నప్పుడు తప్పకుండా ప్రధానమంత్రి గారి చిత్రపటాన్ని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంగా చెప్పుకోవాల్సిన కనీస బాధ్యత ఈ ప్రభుత్వంపై వుందని నేను భావిస్తున్నాను.

శిశు మరణాలు కూడా మన వద్ద ఎక్కువగా జరుగుతున్నాయనేది ఒక అంశం. అదేవిధంగా ఆ రోజు పేట్ల బురుజులో కె.సి.ఆర్ కిట్లను పంపిణీ చేశారు. కిట్లను పంపిణీ చేసిన పది రోజుల తరువాత పత్రికలో రూ.1500 ఇస్తేనే కిట్ ఇస్తారని కథనం వచ్చింది. ఈ విషయాన్ని ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లారిఫై చేయాల్సి వచ్చింది. వారి సంభాషణలు కూడా పత్రికలో ప్రచురించడం జరిగింది. కనుక కార్యక్రమం తప్పుదోవ పట్టకుండా, కిట్‌లను ఉచితంగా ఇస్తున్న విషయాన్ని అందరికీ చెప్పవలసిన అవసరం వుంది.

(బెల్)

గర్భిణీస్త్రీల పేర్లు నమోదు, కిట్‌లను పంపిణీ చేసేందుకు ఎంపిక విషయంలో కానీ, అదేవిధంగా ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రిల్లో ప్రసవం జరిగిన తరువాత స్త్రీని చూసుకునే యంత్రాంగాన్ని ఏర్పాటు

చేసుకోవడం కూడా అవసరం అనే విషయం వాస్తవమని తెలియజేస్తున్నాను. కనుక దానికి సంబంధించిన విషయాల్లో ఏ రకంగా సిబ్బంది నియామకాలు చేసుకుంటున్నాము. ఏ రకంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నాము. ఏ రకంగా దీనిని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళితే పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని అన్ని రకాలుగా మాతృమూర్తుల్ని, శిశువుల్ని కాపాడుకుంటామనే విషయాలు తెలియజేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి "మాతృత్వ యోజన స్కీమ్", "మాతా శిశు సంరక్షణ స్కీమ్" "ఐ.సి.డి..ఎస్ స్కీమ్" లను ఏ రకంగా రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం చేస్తుందనే అంశాలను తెలియజేయాల్సిన అవసరం వుంది. ఆ ప్రకారంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందనే అంశాన్ని తెలియజేస్తూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.30 మ. **శ్రీ సండ్ర వెంకట వీరయ్య:-** అధ్యక్షా, ఈ రోజు పేదరికంలో వున్న ప్రజలకు ప్రసవం, మరియు ప్రసవ సమయం అనంతరం వైద్య ఖర్చులు పెరిగిపోయి భారంగా మారుతున్న క్రమంలో, రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ స్కీమ్ అమలులో జరుగుతున్న లోపాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని నేను భావిస్తున్నాను. ఈ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం జూలై మాసంలో ప్రవేశ పెట్టింది. మార్చి బడ్జెట్‌లో ఈ పథకం ప్రస్తావన లేదు. బడ్జెట్‌లో ప్రాధాన్యత అంశాలు వేరు. అంటే, మనం అనుకున్న ప్రాధాన్యత అంశాల్లో వేటికి నిధుల్ని తగ్గించి ఈ పథకానికి నిధులు పెడుతున్నారు, అదేవిధంగా ఈ పథకానికి ఏ రకంగా నిధుల్ని బడ్జెట్‌లో సమీకరిస్తున్నారనే విషయాలను స్పష్టం చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అనుకున్న రంగాలతోపాటు, ఈ పథకం ముందుకు పోవాలంటే, ఈ పథకంలో జిల్లా ఆసుపత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య విధానపరిషత్తు కేంద్రాల్లో ప్రసవాలు జరిగే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్ని పెంచాలని, అదేవిధంగా ఆ ఆసుపత్రుల్లో అనస్థీషియన్ వున్నాడా, పిల్లల డాక్టరు వున్నాడా, ఆపరేషన్ థియేటర్ వున్నదా, లేదా అన్న విషయాలను అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఖమ్మం జిల్లా, తల్లాడులో గర్భిణీ స్త్రీ ప్రసవం జరిగే సమయంలో డాక్టరు లేనందున, ఆ ప్రసవ సమయంలో, సమయానికి స్టాఫ్ నర్సు ప్రసవం చేయనందున పుట్టిన పాప 5నిమిషాలకు చనిపోతే, రెండు రోజులు ఆ శిశువుతో ఆసుపత్రి వద్ద ధర్నా చేసినప్పుడు, ఏదో ప్రైవేటు ఒప్పందం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రం ఆసుపత్రిలోని ఈ విషయం ప్రసార మాధ్యమాల్లో వచ్చింది. ఈ విషయంపై మంత్రి గారు స్పందించినట్లు వచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా వుంది. దానికి ప్రధానమైన ఆసుపత్రి ఖమ్మం, భద్రాచలంలో వున్నాయి. మనం అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే, నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిపించకపోతే, సరైన సౌకర్యాలు కల్పించకపోతే ఇబ్బందులు వస్తాయి.

ప్రసవ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది వివరాలు రాష్ట్రప్రభుత్వ గణాంకాల ప్రకారం గైనకాలజిస్టులు 720మంది వుండాల్సి వుండగా, 550 ఖాళీలు వున్నాయి. మత్తు ఇచ్చే డాక్టర్లు 240మంది వుండాల్సి వుండగా 147ఖాళీలు వున్నాయి, పిల్లల డాక్టర్లు 240మంది వుండాల్సి వుండగా 103 ఖాళీలు, స్టాఫ్ నర్సులు 1,572 వుండాల్సి వుండగా 562 ఖాళీ, ఎల్.టిలు 960మంది వుండాల్సి వుండగా, 448మంది వున్నారు. డి.ఇ.ఓలు 426 మంది వుండాల్సి వుండగా, 426 ఖాళీలు వున్నాయి. ఇతర సిబ్బంది 960 మంది వుండాల్సి వుండగా 960 ఖాళీగా వున్నాయి. మొత్తం ప్రసవ కేంద్రాల్లో 5,118మంది వుండాల్సి వుండగా, 3,176 పోస్టులు ఖాళీగా వుంటే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ రకంగా ప్రసవాల సంఖ్యను పెంచగలుగుతామనే విషయాన్ని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆపరేషన్ థియేటర్లు కూడా లేవు. అక్కడ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం ఏ విధంగా కృషిచేస్తున్నదనే విషయాలు చెప్పాల్సిన అవసరం వుంది.

ఈ కిట్స్ పంపిణీ సందర్భంగా సత్తుపల్లిలో చిన్న వివాదం జరిగింది. భార్యభర్తలు ఇద్దరు డాక్టర్లు పనిచేస్తున్న ఆసుపత్రి నుంచి వేరే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యుటేషన్‌పై వారిని పంపిస్తున్నారు. ఆ ఆసుపత్రి ఆంధ్ర ప్రాంతానికి సరిహద్దులో వుంది. మహిళా డాక్టరు లేనందున ప్రసవాల సంఖ్య తగ్గిపోయే పరిస్థితి వుంది. ప్రసవం ఏ సమయంలో జరిగినా కూడా చూసేందుకు కేవలం ఇద్దరు డాక్టర్లు మాత్రమే వున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో డాక్టర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. ప్రసవ సమయంలో మహిళా డాక్టరు లేనప్పుడు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి నుంచి డాక్టరు వద్దకు మహిళను తీసుకువెళ్లేందుకు అంబులెన్స్ కూడా సరిగా లేదు. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పటి ఆసుపత్రి అది. మొత్తం శిథిలావస్థకు చేరుకున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్ష్మారెడ్డి గారు దొమ్మపేటలో రివ్యూ మీటింగ్‌ను ఏర్పాటు చేస్తే ఆ ఆసుపత్రి స్థితిగతులను చెప్పాము. వారు ఆసుపత్రి మరమ్మత్తులకు కావాల్సిన నిధుల్ని తక్షణమే మంజూరు చేస్తానని చెప్పారు. ఈరోజు చాలా వార్డులు కూలిపోయే పరిస్థితి వుంది. సత్తుపల్లి ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టిని పెట్టి మహిళా డాక్టరును నియమించి, కొంతమంది సిబ్బందినైనా భర్తీ చేసి, జిల్లా కేంద్రం ఆసుపత్రిని 500పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది. అక్కడ సరైన డాక్టర్లు లేనందున టేబుల్‌నుంచి పడి ఒక పాప చనిపోతే పెద్ద ఎత్తున ఆందోళన జరిగిన పరిస్థితి వుంది. ఈ స్కీమ్ ముందుకు వెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే, కావాల్సిన పిల్లల డాక్టర్లను, గైనకాలజిస్టుల్ని, అనస్థీషియన్స్, అంబులెన్స్‌లు అదేవిధంగా సదుపాయాలు కలిగిన

భవనాలు మరియు అనవసరమైన ఆపరేషన్లను నివారించేందుకు మనం ప్రయత్నం చేయాల్సిన అవసరం వుంది.

నీలోఫర్ ఆసుపత్రిలో చిన్నపిల్లలకు ఏదైనా గుండె సంబంధమైన వ్యాధి వస్తే, ఆ వ్యాధిని పరీక్షించేందుకు అక్కడ పరికరాలు లేని పరిస్థితి వుంది. తెలంగాణకు ముఖ్యమైన నీలోఫర్ ఆసుపత్రిలో శిశుమరణాలు సంభవించకుండా వుండాలంటే, సౌకర్యాలను మెరుగుపరచాలని, అదేవిధంగా ప్రసవ కేంద్రాలుగా 340 ప్రాథమిక కేంద్రాలను గుర్తించిన పి.హెచ్.సిలు, బోధనా ఆసుపత్రులు, ప్రజారోగ్య ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేందుకు, వాటిలో 24గంటలు పని చేసే విధంగా, కేంద్రాల్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా భవిష్యత్తులో ఈ లోపాలు పునరావృత్తం కాకుండా వీటిని సవరించాలని కోరుతున్నాను. ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం, అశ్వారావుపేటల్లోని ఆసుపత్రుల్లో సౌకర్యాల కోసం దృష్టిపెట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా సత్తుపల్లి ఆసుపత్రి శిథిలావస్థలో వున్నది. డాక్టర్లు కూడా లేరు. కనుక ఆ సమస్యపై దృష్టి పెట్టాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, కె.సి.ఆర్ కిట్ గురించి మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు, ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు అభినందిస్తూ, ధన్యావాదాలు తెలియజేస్తున్నాను. కె.సి.ఆర్ కిట్ వల్ల చాలా ఉపయోగాలు వున్నాయి. కిట్ పంపిణీ మరియు ఇతర అంశాలను చూసినట్లైతే ప్రభుత్వం అందచేస్తున్న పారితోషకం మగబిడ్డ పుడితే రూ.12000, ఆడబిడ్డ పుడితే రూ.13000 చొప్పున అందిస్తున్న విషయంలో వ్యత్యాసం లేకుండా స్త్రీ, పురుషులు సమానం కనుక పారితోషికం సమానంగా ఇవ్వాల్సిన అవసరం వుంది. కిట్‌లను పంపిణీ చేస్తున్న వద్ద రద్దీ ఎక్కువ అవుతున్నందున ఇన్‌ఫెక్షన్ కూడా వస్తున్నది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే, డాక్టర్లు అదేవిధంగా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుండాల్సిన అవసరం వుంది. ఉదాహరణకి ఏరియా ఆసుపత్రుల్లో 400 ప్రసవాలు జరిగిన ఆసుపత్రి ఉమ్మడి జిల్లా భద్రాచలం అని తెలియజేస్తున్నాను. అక్కడ వున్న డాక్టర్లు సిబ్బంది కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నారు. మా జిల్లా మంత్రి గారు, ఆరోగ్యశాఖ మంత్రి గారు ఆసుపత్రి ప్రారంభానికి వచ్చినప్పుడు రద్దీ విషయాలు తెలిపాము. తెలంగాణ రాష్ట్రంలో నాలుగైదు మండలాలను కలిపి కిట్‌లను ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయి. ఎక్కడికక్కడ ఏరియా ఆసుపత్రుల్ని ఏర్పాటు చేసి, ప్రతి మండల కేంద్రంలో కిట్‌లను పంపిణీ చేయండి. 50 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేసి, ఆ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచాల్సిన అవసరం వుంది. ఇప్పుడు ఇస్తున్న డబ్బుల్ని ప్రసవించిన మహిళలకే వస్తు రూపంలో ఇవ్వండి. డబ్బును మగవారికి ఇస్తే మందుబాబులుగా తయారయ్యే అవకాశాలు వుంటాయి. జూలై మాసంలో కిట్‌లను పంపిణీ చేసినప్పుడు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను చూడలేదు. అందరికీ ఇచ్చినందుకు చాలా సంతోషం. అదేవిధంగా రాష్ట్రం మొత్తంలో ఇన్‌పేషంట్‌లో వున్న పిల్లలు ఇన్‌ఫెక్షన్ వచ్చి 10 నుంచి 15 మంది చనిపోయినట్టు, హైదరాబాద్‌లోనే ఇన్‌పేషంట్‌లో వున్న 32మంది పిల్లలు ఇన్‌ఫెక్షన్‌తో చనిపోయారని తెలుస్తున్నది. కనుక పర్యావరణం పరిశుభ్రంగా వుండే విధంగా చూడాల్సిన అవసరం వుంది. అదేవిధంగా ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక్క డాక్టరు పోస్టును కూడా భర్తీ చేయలేదని తెలియజేస్తున్నాను.

1.40 మ. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు, మంత్రిగా బాధ్యత తీసుకున్న తర్వాత ఒక్క పోస్టు కూడా నింపలేదు. గతంలో ఎమ్.ఎల్.ఎ.లు, అధికారులు, నియోజవర్గ స్థాయిలోనే నియామకాలు చేసే వారు. అది ఏ గైడ్‌లైన్ ప్రకారం వస్తుందో స్పష్టంగా లేదు. మూడున్నర సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ పోస్టులను, ఆయా పోస్టులను నింపలేదు. అలాగే వైద్య , సిబ్బంది పోస్టులను భర్తీ చేయలేదు. తల్లి, పిల్లలకు పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ముందే ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. అంగన్‌వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు లేక మారుమూల ప్రాంతాల్లో రకరకాల ఆటంకాలు ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే అక్కడ భవనాలు కట్టాలంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అనుమతి ఇవ్వడం లేదు. అక్కడ స్కూల్ బిల్డింగ్ కట్టడానికి వీలులేదని, అనేక తీవ్రమైన ఆటంకాలు వస్తున్నాయి. ఏ ఆటంకాలు లేకుండా ఉండాలంటే, ప్రభుత్వం మంజూరు చేసిన భవనాలను నిర్మాణం చేయాలి. డాక్టర్లను తక్షణం నియామకం చేయాలి. గైనకాలజిస్ట్ డాక్టర్లను నియామకం చేయాలి. భద్రాచలంలో ఇద్దరు, ముగ్గరు మంచి డాక్టర్లు ఉన్నారు. కలెక్టర్లు, మంత్రిగారికి ఆ విషయం తెలుసు. హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులను నేను నెలకు ఒకసారి పర్యవేక్షిస్తాను. అక్కడ చాలా దుర్గంధపూరితమైన వాసన వస్తున్నది. ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. ఎవరైతే కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారో వాళ్లందర్నీ పర్మినెంట్ చేయండి. ఎందుకంటే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీమ్ కోర్టు మనకు ఆదేశం ఇచ్చింది. ఇప్పటికి రాష్ట్రప్రభుత్వం ఆ విషయం ఆలోచించడం లేదు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చూడండి. జిల్లాలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బందిని, డాక్టర్లును నియమించాలని కోరుతున్నాను. కేసీఆర్ కిట్ బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచాలి. శానిటేషన్‌కు సంబంధించి ఏరియా ఆసపత్రులకు లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు ఇస్తున్నారు. మండల హెడ్‌క్వార్టర్ ఆసుపత్రిల్లో చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నది. వాచ్‌మెన్‌లు, కుక్‌లు, ఆపరేషన్ థియేటర్‌లో ఉండే వాళ్లందరిని పర్మినెంట్ చేసే విధంగా చూడాలని కోరుతున్నాను.

**శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్):-** అధ్యక్షా, కేసీఆర్ కిట్ గురించి మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇందాక

గీతారెడ్డి మేడమ్ మాట్లాడుతూ, అప్పట్లో మేము 6గురు మంత్రులము ఉన్నాము. కానీ మీ ప్రభుత్వంలో ఒక మహిళా మంత్రి కూడా లేదని చెప్పారు. ఆరుగురు మంత్రులు ఉన్నప్పుడు, సునీతాలక్ష్మారెడ్డిగారు అక్కడ మహిళా శిశు సంక్షేమ శాఖకు మంత్రిగా ఉండి, 600మంది మహిళలు అమ్ముడుపోయినా వారు ఏమి చేయలేకపోయారు. ఈ రోజు ఈ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకపోయినా, మా బిడ్డల్ని అమ్ముకోకుండా చాలా సంతోషంగా తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నాము. గతంలో డెలివరికి ఆసుపత్రికి వెళ్లడానికి చాలా మంది ఆడబిడ్డలు బాధపడేవారు. మేము వెళ్లము, ఎందుకంటే ఆ ఆసుపత్రిలో వెళ్లగానే మాకు డెలివరీ చేయరు. బయటనే కూర్చోపెట్టేవారు. ఈ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య చాలా పెరిగాయి. అమ్మఒడి అంబులెన్స్ పెట్టి ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలు ఆసుపత్రికి తీసుకొస్తున్నారు. తండాలల్లో నివసించే చాలా మంది డెలివరీలకు రావడం లేదని ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో తండాలు ఉన్నాయి. గతంతో పోలిస్తే ఇప్పుడుఆసుపత్రిలో డెలివరీ అయి సేఫ్‌గా ఇంటికి వస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నది. గతంలో ఆడబిడ్డ పుట్టగానే మా గిరిజన బిడ్డలు చెత్తలో పడేసేవారు. లేకపోతే అమ్ముకునే పరిస్థితి ఉండేది. ఈ రోజు అమ్మాయి పుడితే చాలా సంతోషపడుతున్నారు. ఈ ప్రభుత్వం అమ్మాయి పుడితే రూ.13వేలు ఇస్తున్నది. దానితోపాటు కళ్యాణలక్ష్మీ పథకాన్ని పెట్టారు. రెసిడెన్షియల్‌స్కూల్స్ ఏర్పాటు చేశారు. ఇలాంటి ఎన్నో పథకాలు గిరిజన బిడ్డల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఉట్నూరులో వంద పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని వాళ్లను గతంలో రిమ్స్‌కు పంపించే వారు. ఈ రోజు ఉట్నూరులోనే రోజుకు 50డెలివరీలు చేయగల్గుతున్నారు. గతంలో ఇంట్లో డెలివరీలు చేయించుకునేవారు. అలాంటిది ఈ రోజు ప్రతి ఒక్కరు ఆసుపత్రికి వచ్చి డెలివరీ చేయించుకుంటున్నారు. కలెక్టర్లు కూడా వచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకుంటున్నారు. గతంలో గిరిజన ప్రాంత ఆసుపత్రిలో ఎక్కడైనా ఏ.సి. రూమ్ చూశామా? ఈ రోజు మా దగ్గర దంతన్‌పల్లిలో ఉట్నూరు మండలంలో ఏ.సి. రూమ్‌లు ఉన్నాయి.

తెలంగాణ వచ్చినందున ఎవరికి ఏమి అవుతుందో నాకు తెలియదు కానీ గిరిజన బిడ్డలకు అయితే చాలా న్యాయం జరుగుతున్నది. గిరిజన బిడ్డల్ని గౌరవ ముఖ్యమంత్రిగారే కాపాడారు. ఎందుకంటే గతంలో గొర్రెలను, మేకలను అమ్ముకున్నట్లు గిరిజనులు బిడ్డల్ని అమ్ముకునే వారు. ఇలాంటి సంఘటనలు ఈ రోజు మనం ఎక్కడైనా పత్రికల్లో చూస్తున్నామా, ఈ మూడు సంవత్సరాల్లో ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగలేదు. గతంలో పదిరోజులకు, నాలుగురోజులకు, డైలీ పేపర్లల్లో ఆడబిడ్డల్ని అమ్ముకుంటున్నారని వచ్చేది. నవమాసాలు మోసిన కన్న పిల్లలను ఇంటికి తీసుకెళ్లాలనీ ఇందాక గీతారెడ్డి గారు చెప్పారు. ఆ రోజు మీరు ఏమి చేశారని నేను అడుగుతున్నాను. ప్రభుత్వం మంచి కార్యక్రమం చేసినప్పుడు మంచి కార్యక్రమం చేస్తుందని మనం ఒప్పుకోవాలి. గతంలో కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. అప్పుడు మీరు ఏమి చేశారు. ఈ రోజు మా ప్రభుత్వం అన్ని పథకాలను చేస్తున్నది. ఎవరన్నా కేసిఆర్ కిట్ గురించి ఆలోచించారా? గతంలో గిరిజన బిడ్డలు డెలివరీకి వెళ్లాలంటే ఒక నెల ముందు నుంచే డబ్బులు జమ చేసుకునేవారు. మా తల్లిదండ్రులు కూడా జాన్సన్ బేబి సబ్బు, జాన్సన్ బేబి క్రీమ్ మాకు వాడలేదు. అప్పట్లో జాన్సన్ బేబి పేరు కూడా తెలియదు. ఈ రోజు కేసిఆర్ కిట్‌లో జాన్సన్ బేబి సబ్బు, జాన్సన్ బేబి క్రీమ్, జాన్సన్ బేబి షాంపులు ఇస్తున్నారు. యావత్ తెలంగాణ గిరిజన బిడ్డల తరఫున నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు చెబుతున్నాను. గతంలో ఆడ బిడ్డను డెలివరీకి తీసుకొని రావాలంటే తల్లి దండ్రులు బాధపడేవారు. ఈ రోజు చాలా సంతోషంగా తీసుకొస్తున్నారు. ఎందుకంటే వాళ్ల డెలివరీ ఖర్చు రూ.13,000లు ప్రభుత్వం ఇస్తున్నది. గతంలో ఏ ప్రభుత్వం గిరిజనుల గురించి పట్టించుకోలేదు. మెదక్, నల్గొండ, దేవరకొండ, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో వచ్చి చూడండి. తండాల్లో ప్రజలు ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారిని వారు జన్మంతా మరచిపోరు. మంత్రి వర్యులను నేను ఒక్క మాట అడుగుతున్నాను. ఏజెన్సీ ప్రాంతంలో కేసిఆర్ కిట్ కోసం రూ.94వేలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారిని నేను కోరేదేమంటే మొదటి, రెండవ డెలివరీలకు మాత్రమే ఈ కేసిఆర్ కిట్‌ను ఇస్తున్నారు. మా గిరిజన బిడ్డలకు మూడవ డెలివరీకి కూడా ఇస్తే బాగుంటుంది. నేను కేసిఆర్ కిట్ ఇవ్వడానికి ఇంద్రవెల్లి మండలంకి వెళ్లాను, అక్కడ ఒక మహిళ గౌరవ ముఖ్యమంత్రిగారిని మేము జన్మంతా మరచిపోమని చెప్పింది. ఎందుకంటే మా గురించి, మా బిడ్డల గురించి ఆలోచించి కేసిఆర్ కిట్‌ను ఇచ్చారు, అలాగే కళ్యాణ లక్ష్మి పథకాన్ని పెట్టారని చెప్పింది.

1.50 మ. అధ్యక్షా, మేము కూడా మీరు ఎప్పుడూ మరచిపోవద్దని చెబితే, ఆమె భూమికి ఎట్లా పట్టా ఇస్తారో అ విధంగా ముఖ్యమంత్రి గారికి మా ఓట్లు అన్నీ పట్టా కింద చేసి ఇస్తామని చెప్పింది. మేము ప్రజలలో తిరుగుతున్నాము. ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్లు, అంబులెన్సులు లేక చాలా మంది మరణం చెందుతున్నారు. అటువంటి మరణాలను ఆపినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉట్నూరు, ఇంద్రవెల్లి గ్రామాలకు అంబులెన్సులిచ్చారు. పెబ్బి మండలం ఏజెన్సీ కాకపోయినా ట్రైబల్స్ ఎక్కువగా ఉంటారు కాబట్టి అక్కడ కూడా అంబులెన్స్ ఇవ్వాలి. ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఇవ్వాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

**డా.సి. లక్ష్మారెడ్డి :-** అధ్యక్షా, చాలా సంతోషంగా ఉంది. హెల్త్‌కి సంబంధించి అసెంబ్లీలో షార్ట్ డిస్కషన్ రావడం ఇదే మొదటిసారి అనుకుంటున్నాను. గత ప్రభుత్వాలు హెల్త్ గురించి

పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సబ్జెక్ట్ డిస్కషన్‌కి రాలేదు. ఇది మంచి కార్యక్రమం. సభలో షార్ట్ డిస్కషన్‌కి రావడం ఇదే మొదటిసారి. 'కేసీఆర్ కిట్స్' అనేది ఒక కార్యక్రమం. కిట్ అంటే దాన్ని ఒక బ్యాగ్ లాగ చూడడం కాదు. కేసీఆర్ గారి విజన్ ఏమిటో ఆలోచించాలి. అర్థవంతమైన సమాజ నిర్మాణం గురించి ముఖ్యమంత్రి గారి ఆలోచనకు రూపం ఈ 'కేసీఆర్ కిట్స్' పథకం అధ్యక్షా. మానవునికి అన్నింటికంటే ముఖ్యమైనది ఆరోగ్యం. ఆరోగ్యాన్ని అందించే బాధ్యత మన ప్రభుత్వానిది. గతంలో ఏమి జరిగిందో మనం చూశాము. సబ్జెక్ట్ పై కొండా సురేఖ గారు, గీతా రెడ్డి గారు, మొజంఖాన్ గారు, ప్రభాకర్ గారు, వెంకటవీరయ్య గారు మాట్లాడడం జరిగింది. నాకు బాధ కలిగింది అధ్యక్షా. ఇంత మంచి కార్యక్రమాన్ని, మంచి స్కీమ్‌ని గురించి ప్రతిపక్ష పార్టీలు పాజిటీవ్‌గా చెబుతారనుకున్నాను. ఈ విషయం గురించి ఒప్పుకొని, బాగా చేస్తున్నారని అంటారని, సలహాలిస్తారని అనుకున్నాము. ప్రతిపక్ష పార్టీలు పాత ధోరణిలో ఉన్న చిన్న లొసుగులను వెతకడానికి ప్రయత్నం చేశారు తప్ప పాజిటీవ్‌గా చెప్పలేదు. ఒకటి రెండు పేపర్లలో వచ్చిన వార్తల గురించి మాట్లాడారు. 'కేసీఆర్ కిట్స్' మీద మొట్టమొదటిసారిగా గతంలో ఎప్పుడూ లేని విధంగా 200 పైచిలుకు వార్తాపత్రికలలో పాజిటీవ్‌గా వార్తలు వచ్చాయి. హెల్త్ సబ్జెక్ట్‌పైన మీడియా పాజిటీవ్‌గా రాయడం చాలా తక్కువ. ఈ మధ్య హెల్త్ డిపార్ట్‌మెంట్ గురించి ఇంగ్లీష్, తెలుగు పేపర్లలో వచ్చాయి. సూపర్‌హిట్ అయ్యింది కాబట్టి ఆ దాటికి తట్టుకోలేక దాని మీద కామెంట్ చెయ్యడం జరిగింది. గీతారెడ్డి గారు చాలా మాట్లాడారు. గీతా రెడ్డి గారు చక్కటి సూచనలు, సలహాలు ఇస్తారని అనుకున్నాము. 'కేసీఆర్ కిట్స్' గురించి కాకుండా జనరల్ సబ్జెక్ట్‌కి వెళ్లారు. 'కేసీఆర్ కిట్స్' గురించి కాకుండా హెల్త్ డిపార్ట్‌మెంట్ గురించి ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల గురించి మాట్లాడారు. 'కేసీఆర్ కిట్స్' అనేది మహత్తరమైన కార్యక్రమం. దీనికి ఒక విజన్ ఉంది. మంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించడానికి, ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించడానికి ఇది దోహదపడుతుంది. ముఖ్యమంత్రి గారు ఏవైతే కార్యక్రమాలు చేపడుతున్నారో అవి కూడా డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా హెల్త్‌కి సంబంధించిన అంశాలతో ముడి పడి ఉన్నాయి. ఉదాహరణకి మిషన్ భగీరథ కార్యక్రమం ఉంది. మిషన్ భగీరథ చాలా గొప్ప కార్యక్రమం. రక్షిత మంచినీరు అందక చాలా మంది రోగాల బారిన పడిన పరిస్థితులను గమనిస్తున్నాము. ఫ్లోరోసిస్, కిడ్నీల సమస్యతో బాధపడుతున్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఆటోమేటిక్‌గా ముఖ్యమంత్రి గారు ఇన్‌డైరెక్ట్‌గా హెల్త్‌కి లాభం చేస్తున్నారు, ప్రజల ఆరోగ్యం బాగుపడుతుంది. మిషన్ భగీరథ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలకు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల వారు ఏమనుకునేవారంటే, అక్కడి వారు ఎవరైన హైదరాబాద్ వెళ్లి నెల రోజులుండి తిరిగి గ్రామాలకు వచ్చినప్పుడు, మిగిలిన గ్రామ ప్రజలు హైదరాబాద్ వెళ్లి వచ్చిన వారితో, నువ్వు తెల్లగా అయి వచ్చావని చెప్పుకునేవారు. గండిపేట, మంజీర నీళ్లు వాడితే నిజంగా తెల్లగా అవుతారు. ఆ వాటర్‌తో ఆటోమేటిక్‌గా ఆరోగ్యాలు బాగుపుతాయి. హైదరాబాద్ ప్రజలకే కాదు రాష్ట్ర ప్రజలకు కృష్ణా వాటర్‌ను అందించడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తున్నారు. అదే మిషన్ భగీరథ కార్యక్రమం అధ్యక్షా. మిషన్ కాకతీయ కార్యక్రమం అధ్యక్షా. ఇది సబ్జెక్ట్ సంబంధం లేదని మాట్లాడుతున్నారు. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా డైరెక్ట్‌గా పంటలకు నీళ్లు అందించడమే కాకుండా, పంటలకు సర్ఫేస్ వాటర్ అందిస్తున్నాము. ఆల్‌రెడీ సర్వే జరిగింది. క్లోరిన్ ఉన్న ప్రాంతాలలో మనుషులకు వ్యాధులు వచ్చిన సందర్భాలను చూస్తున్నాము. సర్ఫేస్ వాటర్ ద్వారా పెస్టిసైడ్స్ వాడకం తగ్గుతాయి. ప్రజల ఆరోగ్యం బాగుపుతుంది. హరిత హారం కార్యక్రమంతో పొల్యూషన్ తగ్గుతుంది. పొల్యూషన్ వల్ల ప్రజల ఆరోగ్యం ఎంత దయనీయంగా మారుతుందో మనకు తెలుస్తోంది. మన రాష్ట్రంలో 33 శాతం ఉండవలసిన అటవీ ప్రాంతం 23 శాతానికి తగ్గింది. దానితో ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నది. కల్యాణ లక్ష్మి పథకం అధ్యక్షా. ముఖ్యమంత్రి గారు చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ఇన్‌డైరెక్ట్‌గా ప్రజల ఆరోగ్యం బాగుపుతుంది. ఇవన్నీ మంచి కార్యక్రమాలని తెలియజేస్తున్నాను.

**2.00 మ.** ఇప్పుడు జబ్బులు వచ్చిన వెంటనే ట్రీట్‌మెంట్ అందించే ప్రయత్నాన్ని చూస్తున్నాము. గతంలో అది కూడా లేదు. ప్రభుత్వాసుపత్రులు అంటే కేవలం ట్రీట్‌మెంట్ వరకే ఆలోచన చేశారు. ఇప్పుడు ఆ విధంగా కాకుండా ముఖ్యమంత్రిగారి ఆలోచన ప్రకారం కడుపులో బిడ్డ పడినప్పటినుంచి చనిపోయేంతవరకు వారికి కావలసిన అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతున్నాము. దాంట్లో భాగమే ఈ 'కేసీఆర్ కిట్స్'. ఈ కిట్‌తోబాటు కేవలం ట్రీట్‌మెంటే కాకుండా ప్రివెంటివ్ మెజర్స్ మీద గానీ ఎర్లీ డిటెక్షన్ మీద గానీ ఫోకస్ పెట్టి ఎన్నో రకాల రోగాలను నయం చేస్తున్నాము. ప్రివెంటివ్ మెజర్స్ కొద్దిపాటి పాటిస్తే ఎన్నో రోగాలు తగ్గే అవకాశమున్నది. అట్లాగే ఎర్లీ డిటెక్షన్ ద్వారా రోగాలు వచ్చినప్పుడు వెంటనే వాటిని గుర్తించి ట్రీట్‌మెంట్ అందిస్తే ఫస్ట్ స్టేజ్‌లోనే క్యాన్సర్ వంటి రోగాలు క్యూర్ కావడానికి అవకాశముంటుంది. కేవలం ట్రీట్‌మెంట్ మాత్రమే కాకుండా ఇమ్యూనైజేషన్, ప్రివెన్షన్, ఎర్లీ డిటెక్షన్, ఫైనల్‌గా ట్రీట్‌మెంటు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ రకమైన స్టెప్స్‌ని పకడ్బందీగా అమలుచేస్తూ ప్రజల ఆరోగ్యాలు బాగుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

'కేసీఆర్ కిట్స్' అనేది ఒక గొప్ప కార్యక్రమం. దీంట్లో చాలా విజన్ దాగి ఉన్నది. మన రాష్ట్రంలో సంవత్సరానికి దాదాపు 6 లక్షల 50వేల ప్రసవాలు అవుతున్నాయి. గతంలో చూస్తే దీంట్లో 30 శాతం మాత్రమే ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలు కాగా మిగిలినవి ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రసవాలు జరిగిన పరిస్థితులు మనకు తెలుసు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సిజేరియన్ కేసులు మన రాష్ట్రంలో ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఈ సిజేరియన్లు కూడా 'కేసీఆర్ కిట్స్' పథకం అమలు చేస్తున్నందున ఎక్కువ సంఖ్యలో గర్భిణీలు

ప్రభుత్వాసుపత్రులలో ప్రసవం చేసుకుంటున్నందున సిజేరియన్ ఆపరేషన్‌ల సంఖ్య కూడా తగ్గుతున్నది. 'కేసీఆర్ కిట్స్' పథకం మొదలు పెట్టిన తరువాత ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాల సంఖ్య 55 శాతానికి చేరింది. 'కేసీఆర్ కిట్స్' ప్రవేశపెట్టిన తరమాత ఇప్పటివరకు ప్రభుత్వాసుపత్రులలో 94 వేల ప్రసవాలు జరుగగా 92వేల మందికి కేసీఆర్ కిట్స్‌ను అందజేశాము.

అజ్మీరా రేఖ గారు మాట్లాడుతూ కేసీఆర్ కిట్స్‌ను ఇద్దరు బిడ్డలకే పరిమితం చేయకుండా నలుగురి బిడ్డలకు వర్తింపజేయాలని అడిగారు. సదరు కిట్స్ గురించి ఇప్పటివరకు రూ.85 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. పేదరికం కారణంగా గర్భిణీలు ప్రసవం ముందురోజు వరకు కూడా కూలీ చేసుకోవాల్సి వస్తున్నది. కాబట్టి వారికి ఆర్థికంగా సహాయాన్ని అందించడంతోబాటు వారు ఆరోగ్యంగా ఉండటానికి మంచి పౌష్టికాహారం తీసుకోవాలనే ఉద్ధేశంతో ఆ మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు ఆరోగ్యంగా ఉంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుంది కాబట్టి దాని కోసమే కేసీఆర్ కిట్స్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మగబిడ్డపుడితే రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వేలు నాలుగు విడతలుగా మొత్తం 18 మాసాలలో వారి అకౌంట్లలో వేస్తున్నాము. దీంట్లో ఎక్కడా అవకతవకలు జరగడం లేదు. గర్భిణులకు సంబంధించి వారి పేరు నమోదైనప్పటి నుంచి ఆన్‌లైన్ సిస్టం అమలులో ఉన్నందున ఆటోమేటిక్‌గా వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి.

సభ్యులు సున్నం రాజయ్య గారు మాట్లాడుతూ కేసీఆర్ కిట్ పథకం కింద ఇచ్చే డబ్బులు మగవారికి ఇస్తారా, ఆడవారికి ఇస్తారా అన్నారు. ఈ పథకం నియమ నిబంధనల ప్రకారం ప్రసవం అయిన స్త్రీ అకౌంట్‌కి ఆటోమేటిక్‌గా నాలుగు విడతలలో డబ్బు జమ అవుతుంది. కేసీఆర్ కిట్స్ పథకం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను చూస్తే గర్భిణీలను త్వరగా గుర్తించడం, వారికి అవసరమైన పరీక్షలు చేయించడం, గర్భిణీలకు అవసరమైన అల్ట్రాసౌండ్ మిషనరీ వంటివి ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. గర్భిణీలకు అవసరమైన పౌష్టికాహారంతోబాటు అవసరమైన మందులు కూడా ఇస్తాము. ఇలాంటి చర్యల వల్ల రక్తహీనత, రక్తపోటు, పౌష్టికాహారం లోపం వంటివి ముందుగానే గుర్తించి తగు వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ప్రసవం సమయానికి సంపూర్ణ ఆరోగ్యవంతురాలుగా కష్టం లేని ప్రసవానికి ఏర్పాటు చేయడం జరిగింది. ANMలు, ఆశా వర్కర్లు ఎప్పటికప్పులు గర్భిణీలకు అవసరమైన పరీక్షలు చేయిస్తారు. ప్రసవం సమయంలో సంభవించే మరణాలు ఎక్కువ శాతం ఎనిమిక్ సమస్యతో మరణిస్తున్నారు. 'కేసీఆర్ కిట్స్' కార్యక్రమం ద్వారా మహిళ గర్భం దాల్చినప్పటినుంచే వారికి కావలసిన పౌష్టికావారం, మందులు, ఇన్‌టైంలో వారికి అవసరమైన పరీక్షలు చేస్తారు కాబట్టి రక్తహీనత సమస్య తగ్గింది.

అట్లాగే ప్రసవం తేదీని దృష్టిలో పెట్టుకొని అడ్వాన్స్‌గా ప్రభుత్వాస్పత్రిలో బుక్ చేస్తారు కాబట్టి వారిని తీసుకెళ్లడానికి వెహికిల్ కూడా అందుబాటులో ఉంటుంది. అలాగే హైరిస్క్ ప్రసవాలకు సంబంధించి హైరిస్క్ సెంటర్లకు పంపిస్తారు. ఎక్కడైతే వైద్య సౌకర్యాలు ఎక్కువ ఉన్నాయో అక్కడికి ఆ పేషెంట్లను పంపించడం జరుగుతుంది. పేద కుటుంబాలలోని మహిళలకు హైరిస్క్ అవసరమనుకుంటే ఈ స్కీం ద్వారానే సాధ్యామవుతుంది. హైరిస్క్ కేసులను ముందుగ గుర్తించకపోతే ఏదో ఒక ఆస్పత్రికి ప్రసవం కోసం వెళ్లి మరణించిన సందర్భాలు ఎన్నో చూశాము. భవిష్యత్తులో అలాంటి సమస్య ఉండకూడదని అడ్వాన్స్‌గా వారిని ఏ ఆస్పత్రికి పంపించాలనేది డిసైడ్ చేయడం జరుగుతుంది. అలాగే సహజ ప్రసవాలకు అవకాశం ఉండే విధంగా ఇప్పటికే 230 లేబర్ రూములు, లేబర్ వార్డ్స్ పూర్తిస్థాయిలో ఇంప్రూవ్ చేయడం జరిగింది. మొత్తం 600 ఇంప్రూవ్ చేయాలని ప్లాన్ చేశాము. వచ్చే జూన్ మాసానికి ఇవన్నీ పూర్తి చేయడం జరుగుతుంది. లేబర్ రూమ్స్ అనేవి W.H.O నార్మ్స్ ప్రకారం పూర్తి చేస్తున్నాము. అలాగే ప్రత్యేక హెల్త్‌కేర్ సెంటర్లు, మెటర్నల్ ఐసీయూలు, బ్లడ్ బ్యాంకుల వంటివి కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇంతకు ముందు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ చాలా ఆస్పత్రులలో వసతులు సరిగా లేవని చెప్పారు. గతంలో అలాంటి పరిస్థితులు ఉండేవి. గతంలో హైదరాబాదులోని నీలోఫర్‌లో గానీ సుల్తాన్ బజార్, పేట్లబురుజు వంటి మెటర్నిటీ ఆస్పత్రులలో ఐసియూలు లేవు.

2.10 మ.

20 ఐసియూలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రసూతి జరిగిన తరువాత తల్లీబిడ్డలను క్షేమంగా చేర్చడానికి ఎఎన్‌సి చెకప్‌లకు "102 " వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. సభ్యురాలు రేఖనాయక్ గారు చెప్పినట్లుగా ఏజెన్సీ ఏరియాలో ప్రారంభ దశలో 40 వాహనాలను పెట్టడం జరిగింది. అవి చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. ఆ ప్రాంత మహిళలకు అవి బాగా ఉపయోగపడుతున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రమతంటా మరో 200 వాహనాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ వెహికిల్స్ అన్ని రెడీ అయ్యాయి. ఈ వారం రోజుల్లోపల ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తాము. దానితో గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైన కాల్ చేసిన వెంటనే అనగా స్త్రీలు గర్భం దాల్చిన మొదటి రోజు నుంచే ఆసుపత్రికి తీసుకు వెళ్లి ఇంటికి తీసుకురావడం, ప్రసవ సమయంలో ఆసుపత్రికి తీసుకువెళ్లడం, ఆ తరువాత తల్లీబిడ్డలను ఇంటికి తీసుకు వెళ్లడం, తల్లీబిడ్డల ఇమ్యునైజేషన్ కోసం ఈ వాహనాలు వారికి ఉచితంగా అందుబాటులోకి వస్తాయి. దీనివల్ల వారికి చాలా మేలు జరుగుతుంది.

రాష్ట్ర, దేశ అభివృద్ధి సూచికలు, గ్లోబల్‌హెల్త్ ఇండికేటర్స్ ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్‌పై ఆధారపడి ఉంటాయి. ఈ స్టెప్స్ తీసుకోవడం వల్ల ప్రస్తుతం ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్ తగ్గు ముఖం

పట్టాయి. ప్రస్తుతం ఐఎమ్ఆర్ 28 ఉందని గీతారెడ్డి గారు చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన నాడు ఐఎమ్ఆర్ 39 ఉండగా ఈరకమైన స్టెప్స్ తీసుకొని దానిని 28కి తగ్గించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో తెలంగాణలో ఐఎమ్ఆర్ 39 ఉన్నది. గతంలో ఎమ్ఎమ్ఆర్ 90 ఉండగా ఇప్పుడు తగ్గుముఖం పట్టింది. మా లెక్కల ప్రకారం ఎమ్ఎమ్ఆర్ 70కి వచ్చింది. ఈ 'కేసీఆర్ కిట్స్' విజయవంతం అవడం వల్ల ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్ ఇంకా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. కేసీఆర్ కిట్స్ మంచి కార్యక్రమానికి మీరంతా బ్రహ్మాండంగా సహకరించండి. ఐఎమ్ఆర్, ఎమ్ఎమ్ఆర్లను పూర్తిగా తగ్గించి గ్లోబల్ లెవల్లో, దేశంలో మన రాష్ట్రాన్ని ముందంజలో ఉంచే అవకాశం ఈ కిట్స్ ద్వారా ఏర్పడుతుంది.

గౌరవసభ్యులందరూ కామన్గా స్టాఫ్ గురించి అడిగారు. వాస్తవంగా స్టాఫ్ కొరత ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా స్టాఫ్ రిక్రూట్మెంట్ జరగలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత రిక్రూట్మెంట్ ప్రాసెస్ స్టార్ట్ చేశాము. రకరకాల కారణాలతో ప్రాసెస్ కొంత డిలే అయిన మాట వాస్తవం. 2,778 ఖాళీలను భర్తీ చేస్తున్నాము. 10,718 కొత్త పోస్టులకు మంజూరు చేయడం జరిగింది. ఇవన్నీ ప్రాసెస్లో ఉన్నాయి. త్వరలోనే ఈ పోస్టులన్ని భర్తీ చేస్తాము. అన్ని ఆసుపత్రులకు స్టాఫ్ కొరత లేకుండా చేయడం జరుగుతుంది. ఈ మధ్యనే క్యాబినెట్లో వైద్య విధాన పరిషత్కు 4,000 పోస్టులను సాంక్షన్ చేయడం జరిగింది. త్వరలోనే వీటన్నింటిని కంప్లీట్ చేసి ఆసుపత్రుల్లో ఎటువంటి కొరత లేకుండా చూస్తాము.

ప్రభుత్వాసుపత్రుల్లో లోడ్ ఎక్కువ ఉన్నందున డాక్టర్లు, సిబ్బంది వాళ్లు చేసే దానికన్నా అధికంగా కష్టపడుతున్నారు. కావున, సభాముఖంగా వారందరిని మనం అభినందించాలి. వారు చేస్తున్న పనిని గుర్తించి, ఇటీవలే ముఖ్యమంత్రి గారు వారికి ఇన్సెంటివ్స్ను డిక్లేర్ చేయడం జరిగింది. ప్రతి డెలివరికి డాక్టర్కు రూ.500, స్టాఫ్ కు రూ.500, ఆసుపత్రి ఖర్చుల కోసం రూ.1000 ఇస్తామని అనౌన్స్ చేయడం జరిగింది. ఈ విషయం ప్రాసెస్ అవుతోంది, త్వరలోనే అమలులోకి వస్తుంది. ఈ రకంగా ప్రభుత్వ పరంగా, డిపార్టుమెంట్ పరంగా ఎప్పటికప్పుడు చర్చ చేస్తు ఏమి చేయాలని ఆలోచిస్తూ పకడ్బందీగా పథకాన్ని అమలు చేస్తున్నాము. దీనికి అవసరమైన అన్ని స్టెప్స్ తీసుకుంటున్నాము. ఇప్పటికే ఉన్న ఆసుపత్రుల్లో 24x7 సర్వీసులు అందించే విధంగా ఏర్పాటు చేశాము. కొత్తగా 10 ఎమ్సిఎమ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాము. బోధనాసుపత్రుల్లో బెడ్స్ సంఖ్యను పెంచాము.

స్టాఫ్కు దక్షత ద్వారా ప్రత్యేక శిక్షణను అందిస్తున్నాము. భారతదేశంలోనే మొదటిసారిగా మొన్న కరీంనగర్లో మిడ్వైఫ్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేశాము. 30 మందికి ఈ ట్రైనింగ్ ఇచ్చి తద్వారా నార్మల్ డెలివరీలు పెంచే విధంగా చూడటానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పరంగా తీసుకుంటున్న స్టెప్స్ అన్నింటిని మీరు గమనిస్తున్నారు. దేశంలో అక్కడక్కడా ఈ సేవలు ఉండవచ్చు. కానీ, అక్కడి కంటే మెరుగైన సేవలు కేసీఆర్ కిట్స్ ద్వారా అందిస్తున్నాము. మీరు చెప్పినట్లుగా తమిళనాడులో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. ఏ రాష్ట్రంలోనైనా మంచి ఉంటే దానిని చూసి నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. తమిళనాడు కన్నా మెరుగ్గా దీనిలో సేవలు అందిస్తాము. అక్కడ కిట్ మరియు డబ్బులు అందిస్తారు. కానీ, దానికన్నా మెరుగ్గా మనం చేస్తున్నాము. ఇటువంటి బ్రహ్మాండమైన కార్యక్రమానికి మీరందరూ సహకరించాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. మిగతా గౌరవసభ్యులడిగిన ప్రశ్నలన్నింటికి దీనిలో సమాధానాలు వచ్చాయని అనుకుంటున్నాను.

మేడ్చల్, ఆసిఫాబాద్ జిల్లాల్లో కేసీఆర్ కిట్స్ ఉపయోగం తక్కువగా ఉందని సభ్యులు ప్రభాకర్ గారు గణాంకాలు చెప్పారు. ఇవన్నీ కొత్తగా ఏర్పడిన జిల్లాలు. మేడ్చల్లో మరియు ఆసీఫాబాద్లో కూడా ప్రభుత్వాసుపత్రులు చాలా తక్కువగా ఉన్నాయి. వారందరూ వారికి దగ్గరగా ఉన్న ఆసుపత్రులకు వెళ్తున్నారు. కావున, ఆ జిల్లాల్లో ప్రసవాలు తక్కువగా ఉన్నాయి. ఆ ప్రాంత వాసులందరికీ ఆ సేవలు అందుతున్నాయి. మేడ్చల్, ఆసీఫాబాద్ జిల్లాల్లో కొత్త ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రపోజల్స్ పెట్టాము. వాటిని త్వరలోనే చేస్తాము. ఈ విధంగా ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి గారు మంచి విజన్, మంచి ఆశయంతో బంగారు తెలంగాణలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనే దిశగా కడుపులో బిడ్డ పడినప్పటి నుంచి కేర్ తీసుకొని అనునిత్యం వాళ్లకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తూ మంచి ప్రసవం జరిగి ఆరోగ్యకరమైన శిశువు జన్మించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. రాష్ట్రంలో ప్రజలందరూ చాలాసంతోషంగా ఉన్నారు. ఖమ్మం గురించి గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో ఎంక్వైరీ చేయించగా అది స్పాంటేనియస్ డెలివరి అనితెలిసింది. మేడమ్ గారికి దాని గురించి తెలుసు. బిడ్డ అంతకు ముందే కడుపులో చనిపోయినప్పుడు, టేబుల్ మీద పడుకోబెట్టినప్పుడు స్పాంటేనియస్ డెలివరి జరిగింది. వార్తాపత్రికల్లో అప్పుడప్పుడూ వచ్చిన విషయాలను మీరు చూస్తున్నారు. ఒకట్రెండు నెగెటివ్గా మినహా 98 శాతం పాజిటీవ్గా ఉన్నాయి. వాటిని మీరు అప్రిషియేట్ చేయండి. మీరు ఇచ్చిన సూచనలు కూడా తప్పకుండా పాటిస్తాము. ఎక్కడైన పొరబాట్లు జరిగితే వాటిని రెక్టిఫై చేస్తాం, సౌకర్యాలను ఇంకా మెరుగు పరుస్తామని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్:-** అధ్యక్షా, గర్భిణి స్త్రీలకు మనం కిట్స్ ఇస్తున్నాము. కానీ, కేంద్రం కూడా సహాయం చేస్తున్న విషయాన్ని గురించి వారు చెప్పలేదు. కేంద్రమే మొత్తం చేస్తుంది. ప్రిన్సిపల్ సెక్రటరి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ మన రాష్ట్రకార్యదర్శికి మరియు ప్రభుత్వానికి రాసిన సర్క్యులర్ కూడా ఉంది. కేంద్రం గురించి ఒక్క మాటైనా

చెప్పాలి. సొమ్ము కేంద్రానిది, సోకు రాష్ట్రానిది. ఆ విషయాన్ని ఒప్పుకోవాలి.

**డా. సి. లక్ష్మారెడ్డిః–** అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఒక్క డెలివరీకి అనగా, కేవలం ఒక్క బేబీకి మాత్రమే రూ.6000 ప్రకటించిన మాట వాస్తవమే. దానిలో గీతారెడ్డి గారు చెప్పినట్లుగా పాత పథకానికి సంబంధించినవి రూ.1000. కొత్తపథకానికి సంబంధించి ప్రకటించిన రూ.5000లలో స్టేట్ గవర్నమెంట్ స్టేక్ 40 శాతం అనగా కేంద్ర ప్రభుత్వం నుంచి కేవలం రూ.3600 ఒక్క బేబీ వరకు మాత్రమే వస్తాయి. కొంత డబ్బులు ఇప్పటికే జమ అయినప్పటికీ, మార్గదర్శకాలు రాలేదు. కావున వాటిని ఉపయోగించుకోలేదు. 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే కేసీఆర్ కిట్స్ నడుపబడుతోంది.

2.20 మ. **శ్రీమతి జె.గీత:–** బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు కే.సి.ఆర్. కిట్‌లకు సంబంధించిన అంశం రాలేదు. అమ్మఒడి కార్యక్రమానికి బడ్జెట్ వచ్చింది. వచ్చిన అమ్మఒడి బడ్జెట్‌నే కే.సి.ఆర్. కిట్ కార్యక్రమానికి వాడుతున్నారా, లేక వేరే బడ్జెట్ ఏమైనా పెట్టారా? రూ.300 కోట్లు శాంక్షన్ చేయించుకున్నారు. కానీ, రూ.85కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. How are you going to explain this? Amma Vodi is entirely different. రెండు కార్యక్రమాలు ఒక కోవకే చెందుతాయనుకోండి. గర్భవతుల గురించి, పిల్లలకు వాక్సినేషన్ గురించే వాడుతున్నారు. కరెక్టే కాని, గత సంవత్సర బడ్జెట్‌లో అమ్మఒడి కార్యక్రమానికి బడ్జెట్ పెట్టారు, కే.సి.ఆర్. కిట్‌లకు సంబంధించి బడ్జెట్ పెట్టలేదు. ఎందుకంటే KCR Kit came later. బడ్జెటరీ ఇష్యూలను ఏ విధంగా సార్టౌట్ చేస్తున్నారు?

**డా. సి.లక్ష్మా రెడ్డిః–** మేడమ్ అమ్మఒడి, కే.సి.ఆర్. కిట్ రెండు ప్రోగ్రాములు ఒక కోవకే చెందుతాయి. కే.సి.ఆర్. కిట్స్ గురించి అదనంగా రూ.600కోట్లు కేటాయించడం జరిగింది. ఆ బడ్జెట్ నుండే కే.సి.ఆర్. కిట్స్ ప్రోగ్రామ్‌కి డబ్బులు ఖర్చు పెట్టడం జరుగుతుంది.

MR.SPEAKER:- The House is adjourned to meet again at 10.00 A.M., on Monday, the 6th day of November, 2017.

(The House then adjourned at 2.22 P.M., to meet again at 10.00 A.M., on Monday, the 6th day of November, 2017)

* * * * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**